ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-11-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 280 పేజీలు: 10+4 వెల: 6.50

ట్రంప్ విజయోత్సవాల్లో ఎలాన్ మస్క్ ప్రత్యక్షం
జమ్ము కాశ్మీర్ అసెంబ్లీలో ఎమ్మెల్యేల బాహాబాహీ 5



ఫలితాల అనంతరం భార్య మెలనియా, కుమారుడు బారన్‌తో డొనాల్డ్ ట్రంప్

## అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం జనవరి 20న

**తొలి విదేశ పర్యటనగా భారత్‌కు రానున్న అమెరికా అధ్యక్షుడు**

**క్వాడ్ సదస్సుకు హాజరు**

**ట్రంప్‌కు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ**

**వాషింగ్టన్/న్యూఢిల్లీ, నవంబరు 7:** అమెరికా కొత్త అధ్యక్షుడిగా రెండోసారి డొనాల్డ్‌ట్రంప్ జనవరి 20వ తేదీ బాధ్యతలు స్వీకరిస్తారు. వాస్తవానికిప్రస్తుత అధ్యక్షుడు, ఉపాధ్యక్షుల పదవీకాలం జనవరి 20వ తేదీవరకూ ఉండటంతో కొత్త అధ్యక్షుల పదవీకాలం ఆరోజునుంచే ప్రారంభం అవుతుందని అంచనా. అమెరికా రాజ్యాంగంలోని 20వ సవరణ ప్రకారం కొత్త అధ్యక్ష ఉపాధ్యక్షుల పదవీకాలం అధికారికంగా జనవరి 20వ తేదీనుంచి ప్రారంభం అవుతుంది. ప్రస్తుత ఎన్నికల్లో డొనాల్డ్‌ట్రంప్ అధ్యక్షపదవికి ఎన్నికవడంతో ఆయన 2025 జనవరి 20వ తేదీ >>2

## దళిత సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు

**ఉపకులాలన్నిటికి దామాషా ప్రకారం సమాన అవకాశాలు**

**జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు**

**గెలిపించిన ప్రజల కోసం పనిచేయండి**

**దళిత ఎమ్మెల్యేలతో భేటీలో సిఎం చంద్రబాబు**



గురువారం సచివాలయంలో దళిత ఎమ్మెల్యేలతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 7, ప్రభాతవార్తప్రతినిధి:** దళిత ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై కూటమిపార్టీల దళితఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చర్చించారు. వర్గీకరణ అమలు ద్వారా దళితుల్లోని ఉప కులాలందరికీ దామాషా ప్రకారం సమాన అవకాశాలు కల్పించి వారికి ఊతం ఇచ్చేలా పనిచేయాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుతో పాటు...ఎన్నికల హామీ కూడా ఉన్నందున కార్యాచరణపై ఎమ్మెల్యేలతో సిఎం చర్చించారు. జనాభా దామాషా పద్ధతిలో జిల్లా ఒక యూనిట్‌గా వర్గీకరణ అమలు చేస్తామన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు వర్గీకరణ అమలు చేశామని...తరువాత న్యాయ సమస్య కారణంగా ఆ కార్యక్రమం నిలిచిపోయిందని సిఎం గుర్తు చేశారు.

ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో వివిధ రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేయడానికి సిద్ధమయ్యాయని...ఎవరికీ అన్యాయం జరగకుండా జిల్లా ఒక యూనిట్‌గా వర్గీకరణ అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సిఎం తెలిపారు. తెలుగుదేశం దళితులకు మొదటి నుంచీ అండగా ఉందని సిఎం అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ద్వారా అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపామని సిఎం గుర్తు చేశారు. 2014 తరువాత జీవో నెంబర్ 25 ద్వారా దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు >>2

## కాలుష్యంపై జరిమానాలు రెట్టింపు చేసిన కేంద్రం 5లో



సిడ్నీలోని 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు,మండలి చైర్మన్ మోషేన్‌రాజు

## శాసన వ్యవస్థకు పారదర్శకతే ప్రాణం

**రాష్ట్ర చట్టసభల ప్రత్యక్ష ప్రసారం అందుకే: సిడ్నీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** పారదర్శకతే శాసన వ్యవస్థను న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలకు భిన్నంగా నిలుపుతోందని ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. రాజ్యాంగం మరియు సభ నియమాలు శాసన వ్యవస్థ పనితీరులో దాపరికానికి తావు లేకుండా చేశాయి. ప్రజలు చట్టసభ కార్యకలాపాలను పరిశీలించి, తమ అభిప్రాయాలు వెల్లడించేందుకు అవకాశం కల్పించడం పారదర్శకతకు పునాదిగా నిలుస్తుంది. ఈ పారదర్శకతను పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ చట్టసభలు ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తున్నాయని స్పీకర్ తెలిపారు.సిడ్నీలోని 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభల్లో "ఉత్తమ విధానాల అమలు ద్వారా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రతిష్టత" అనే అంశంపై చర్చలో పాల్గొంటూ, శాసనసభ కమిటీ పనితీరుకు మరింత పారదర్శకత అవసరమని అయ్యన్నపాత్రుడు గారు అభిప్రాయపడ్డారు. కమిటీ సమావేశాల వివరాలను ప్రజలకు చేరవేసేందుకు అన్ని పక్షాల చర్చ ద్వారా ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.శాసనసభ ప్రధాన కర్తవ్యం చట్టాలను రూపొందించడం అని, >>2

**పంచాయతీల ఖాతాల ఫ్రీజ్‌కు స్వస్తి చెప్పాం**

**15వ ఆర్థిక సంఘ నిధులు త్వరలోనే జమచేస్తాం**

**పనుల్లో నాణ్యతా లోపం లేకుండా చూడండి**

**పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచ్‌ల నాయకులతో భేటీలో డి.సిఎం పవన్ కళ్యాణ్**

## పంచాయతిరాజ్ వ్యవస్థ మరింత పటిష్టం



గురువారం పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం నాయకుల సమావేశంలో డి.సిఎం పవన్


**విజయవాడ, నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీరాజ్ వ్యవస్థను అత్యంత పటిష్టంగా తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని ఇష్టానుసారం నిర్వీర్యం చేసిందన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం నాయకులతో సమావేశం అయ్యారు. సంఘం సభ్యులు పంచాయతీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పవన్ కల్యాణ్ ముందు ఉంచారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందు నుంచే పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం దిశగా ఆలోచనలు చేశాము. ఎన్నో సదస్సులు నిర్వహించాము. దేశంలో 70 శాతం ప్రజానీకం పల్లెల్లోనే ఉంటారు. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్ముడి ఆకాంక్షల మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాము. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికే ముందుకు తీసుకువెళ్తున్నాము. సర్పంచుల నుంచి వచ్చిన డిమాండ్లలో మొదట కీలకమైన వాటిని పరిష్కరించుకుంటూ వెళ్తున్నాము. ఒకటికి పదిసార్లు చెప్పించుకునే పరిస్థితి లేకుండా చూస్తున్నాము.

దేశంలోనే కేరళ పంచాయతీరాజ్ వ్యవస్థ బలమైనది. అక్కడ పని చేసిన ఐఎఎస్ అధికారి కృష్ణతేజ అనుభవాన్నివాడుకునేందుకు వీలుగా ఆయన్ని డిప్యుటేషన్ మీద తీసుకువచ్చాము. శాఖలో అధికారులు అంతా పంచాయతీ >>2

## అలాంటి వారిని వదిలిపెట్టాలా?

**సోషల్ మీడియా పోస్టులపై సిఎం చంద్రబాబు అసహనం**

**విజయవాడ నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆడబిడ్డలను కించపరిచేలా సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని సిఎం చంద్రబాబు హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. దీనికోసం అవరసమైన చట్టాలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాజధాని పరిధిలోని తాళ్లాయపాలెంలో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన అనంతరం సిఎం మాట్లాడారు. పాత ప్రభుత్వం దుర్మార్గంతో విద్యుత్ చార్జీలు కొంతవరకు పెంచాల్సి వచ్చిందన్నారు. అది తాను తీసుకొచ్చింది కాదని చెప్పారు. ఛార్జీలు పెంచకుండా ఉండే బాధ్యత తనదని స్పష్టం చేశారు చరిత్రలో గుర్తుండిపోయేలా అమరావతి ఉద్యమం చేశారని చంద్రబాబు కొనియాడారు. ప్రపంచంలోని మేటి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందన్నారు. అధికారం పోయాక వైకాపా నేతలు అభివృద్ధికి ఆటకం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని మానసికంగా దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో పాటు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి అనిత, ఎమ్మెల్యేలపై అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ బిడ్డలపైనా ఇష్టారీతిన పోస్టులు పెట్టారని అలాంటి వారిని వదిలిపెట్టాలా? అని ప్రశ్నించారు. బాంబులకు కూడా భయపడలేదని కానీ తన గురించి అసెంబ్లీలో దుర్మార్గంగా మాట్లాడినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్పారు.



కొవ్వు ఎక్కువై నేరస్థులుగా తయారవుతున్నారని తీవ్ర స్వరంతో సిఎం వ్యాఖ్యానించారు. ఆ కొవ్వును కరిగిస్తామన్నారు.

నేరస్థులు రాజకీయ ముసుగులో ఉన్నారు. ఘోరాలు చేస్తున్నారు. ఆస్తులు కొట్టేస్తున్నారు. అదే సమయంలో ప్రశ్నిస్తే ప్రజాస్వామ్యం అంటున్నారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని సాక్షిలో ప్రసారం చేశారు. నేనూ నమ్మాను. ఆ తర్వాత అది భయంకరమైన హత్య అని తేలింది. కరుడుగట్టిన నేరస్థుడు ఎలాంటి పనులు చేస్తాడో గుర్తుపెట్టుకోవాలి. దేశం, ప్రపంచంలో ఉండే చట్టాలన్నీ అధ్యయనం చేస్తా. ఆడబిడ్డలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే ఖబడ్దార్. హద్దులు దాటితే ఉపేక్షించేది లేదు. చేతగానితనం అనుకోవద్దు. మీరు మనుషులేనా? మీకూ మృగాలకు తేడాఏంటి? భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అంటే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని >>2

## డి.సిఎం, హోంమంత్రితో సిఎం భేటీ

**తాజా పరిణామాలపై చర్చలు**

**విజయవాడ నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఫేక్ పోస్టులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు హోం శాఖ తీసుకుంటున్న చర్యలను పవన్ కల్యాణ్‌కు అనిత వివరించారు. చిన్నారులు మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆడబిడ్డలకు అన్యాయం చేసినవారని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు అనిత తెలిపారు.

వాస్తవానికి లా అండ్ ఆర్డర్ పూర్తిగా హోంమంత్రి చేతుల్లో ఉండదనేది వాస్తవమని,ఈ విషయంలో తన పరిధిలో తాను అధికారులకు ఆదేశాలు ఇస్తున్నానని అనిత వివరించారు.అధికారులపై పూర్తి స్థాయిలో తాము ఆదేశాలు పాటించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జన సంక్షేమం శ్రేయస్సు కోసం ప్రతిక్షణం శ్రమించే ప్రజా ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని నేతలు చర్చించుకున్నారు. తానూ ఫేక్ పోస్టు బాధితురాలినంటూ అనిత పవన్ కల్యాణ్‌తో అన్నారు. తన కూతురు కన్నీరు చూసే తాను ఇటీవల కొన్ని వ్యాఖ్యలు చేశానని పవన్ వెల్లడించారు. ఇక వీరిద్దరిని సిఎం చంద్రబాబు ప్రత్యేకంగా పిలిపించి మాట్లాడారు.హోంమంత్రి అధికార పరిధిని డి.సిఎం పవన్‌కు చంద్రబాబు వివరించారు.మంత్రుల సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.అయితే తమ మధ్య ఎటువంటి అంశాల్లోను భిన్నాభిప్రాయాలు లేవన్నారు.తాము వ్యక్తిగతంగా సోషల్ మీడియా బాధితులమని వారు సిఎం చంద్రబాబుతో చెప్పినట్లు సమాచారం.

## నేరస్థులు ఎక్కడున్నా పట్టుకుంటాం

**హోంమంత్రి అనిత**

**విజయవాడ నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** నేరాలు చేసి తప్పించుకోవాలనుకుంటే కుదరదని హోంశాఖ మంత్రి అనిత స్పష్టంచేసారు.వారి నేరాలకు తగిన సాక్ష్యాలతోనే చర్యలుంటాయన్నారు. గత ఐదేళ్ల విధ్వంస పాలనలో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని హెచ్చరించారు. రాష్ట్రం పరువు తీసే విధంగా పాలన సాగించారని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో వైకాపా నేతలు అనేక దారుణాలు చేశారన్నారు. ఈ 5 నెలల కాలంలో ఏవోవే జరిగిపోయాయంటూ జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు.

శాంతిభద్రతలు ప్రజాస్వామ్యం గురించి జగన్ మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఏం చేశారనే దానిపై జగన్ మాట్లాడాలని అనిత డిమాండ్ చేశారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రిఅనిత గత వైకాపా పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. జగన్ తన పాలనతో రాష్ట్రం పరువు ఎప్పుడో తీసేశారు.

వైకాపా హయాంలో ఎన్ని నేరాలు జరిగాయో లెక్కలు తీయండి రాష్ట్రంలో ఎన్ని నేరాలు జరిగినా జగన్ ఐదేళ్లపాటు మాట్లాడలేదు. మహిళలపై అత్యాచారాలు హత్యలు జరిగినా ఆయన పట్టించుకోలేదు. అలాంటి వ్యక్తి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. వైకాపా పాలనలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగాయి.

ఐదు నెలల్లో ఏదో జరిగిపోయిందంటూ అభాండాలు వేస్తున్నారు. మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారని అనేకమందిపై కేసులు పెట్టారు. అమరావతి మహిళా రైతుల గురించి నీచంగా మాట్లాడారు.

దుర్గమ్మ గుడికివెళ్లకుండా ఎలా అడ్డుకున్నారో చూశాం. డీజీపీ ఆఫీసు పక్కనున్న టిడిపి కార్యాలయంపై దాడి చేశారు. జగన్ హయాంలో పరదాలు కట్టుకొని సమావేశాలు పెట్టుకున్నారు, పెన్నులు, నల్లబట్టలు వేసుకున్నా సభలకు రానీయలేదు.

రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయాలంటే చేయండి మేం ఎదుర్కొంటాం. బాధ్యతగా సమాధానం ఇస్తాం. అంతే కాని అసభ్యంగా పోస్టులు పెట్టేవారిని క్రిమినల్స్‌ను వెనకేసుకు రావడమేంటి? మేమేదో వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నామంటూ మాట్లాడుతున్నారు.

ఇలాంటి పిచ్చి పనులు చేసేవారికి బెయిల్ ఇప్పించేందుకు జగన్ వార్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంటే ఏమిటో జగన్‌కు తెలుసా? సోషల్ మీడియా ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న వైకాపా కార్యకర్తలను హెచ్చరిస్తున్నా. మీరు సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకుంటాం అని మంత్రి హెచ్చరించారు.

**నటి జత్వానీ కేసులో**

## ఐపిఎస్‌లకు ఊరట

**విజయవాడ నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబై నటి జత్వానీ కేసులో ఐపిఎస్ అధికారులకు మరోసారి ఎపి హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఐపిఎస్ అధికారుల ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఈ రోజు హైకోర్టులో విచారణ జరిగింది. అయితే ఈ నెల 26వ తేదీ వరకు కౌంటర్ ఫైల్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు ఇదే సమయంలో నవంబరు 26వ తేదీ వరకు ఇంటీరియమ్ ఆర్డర్స్ పొడిగించింది. కాగా సినీ నటి జత్వానీ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు ఐపిఎస్ అధికారులు కాంతిరానా టాటా, విశాల్ గున్ని, ఎసిపి >>2

## 1600 బస్తాల రేషన్ బియ్యం సీజ్

**సంతనూతలపాడు, నవంబరు 7, ప్రభాతవార్త :** సంతనూతలపాడులోని వడ్డెరపాలెం సమీపంలో నాగాజు ట్రేడర్స్ రైస్ మిల్‌పై ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఒంగోలు ఆర్డీఓ కే.లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో సంతనూతలపాడు, మద్దిపాడు తహశీల్దార్లు వేమూరి నాగలక్ష్మి, ఎం.సుజన్ కుమార్‌తో కూడిన బృందం బుధవారం అర్ధరాత్రి ప్రాంతంలో దాడి చేశారు. సదరు రైస్ మిల్లులో రేషన్ బియ్యం అధికంగా నిల్వలు ఉన్నట్లు ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు ఒంగోలు ఆర్డీఓ ప్రసన్న సదరు సంతనూతలపాడు రైస్ మిల్లుపై దాడి చేసి రేషన్ బియ్యం విడిగా నిల్వలు, స్టాక్ >>2



న్యూఢిల్లీలో జరిగిన 'కౌంటర్ టెర్రరిజం కాన్ఫరెన్స్'కు హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# పటిష్టం

>> రాజ్ వ్యవస్థను బలంగా ముందుకు తీసుకువెళ్లాలన్న ఆకాంక్ష కలిగిన వారే. పంచాయతీల ఖాతాలు ఫ్రీజ్ చేసే పద్ధతిని తీసివేశాం. గత ప్రభుత్వం 12, 900 పంచాయతీలకు సంబంధించిన రూ. 8,629 కోట్ల నిధులను వివిధ మార్గాల్లో మళ్లించింది. వాటిని తిరిగి పంచాయతీ ఖాతాలకు జమ చేయాలని సర్పంచులు అడిగారు. ఈ అంశాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ దృష్టికి తీసుకువెళ్తాం. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 750 కోట్లు త్వరలోనే పంచాయతీల ఖాతాలకు జమ అవుతాయి. కూటమి ప్రభుత్వం పంచాయతీలకు వచ్చే నిధులను వేరు వేరు మార్గాలకు మళ్లించడం లేదు. ఏ పంచాయతీ నిధులు అక్కడే వినియోగం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము. ఇప్పటికే పంచాయతీల ఖాతాలు ఫ్రీజ్ చేసే పద్ధతిని తీసివేశాము.గత ప్రభుత్వంలో కేంద్ర ఇచ్చిన నిధులు కూడా దారి మళ్లించేసుకున్నారు. పంచాయతీలకు రూపాయి కూడా ఇవ్వలేదు అని సర్పంచులు చెబుతున్నారు. గత పాలకులు తీసుకున్న నిర్ణయాలకు జవాబు దారీతనం లేదు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి కేబినెట్‌లో గత ప్రభుత్వ హయాంలో నరేగా పనుల్లో భారీగా అవకతవకలు ఉన్నట్టు మా దృష్టికి వచ్చింది. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉండేలా ఫీల్డు విజిట్లు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తున్నాము. గత ప్రభుత్వ హయాంలో అధికారులు క్షేత్ర స్థాయి పరపూర్తి స్థాయి పర్యవేక్షణతో ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలిస్తున్నాము. ఈ ప్రభుత్వం అందరికీ అందుబాటులో ఉంటుంది. పంచాయతీల్లో సమస్యలపై చర్చించేందుకు నెలకి ఒకసారి సమావేశం ఏర్పాటు చేసుకుందాం" అన్నారు. పంచాయతీల్లో స్వపరిపాలన, సుపరిపాలనకు చోటు లేకుండా చేసింది. ఆర్థిక విచ్చలవిడితనంతో పంచాయతీల పట్ల బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించారు. సర్పంచులకు విలువ లేకుండా చేశారన్నారు. గత ప్రభుత్వం చేసినతప్పులు కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చాయి. దీనిని సరిచేయడానికి సిఎం చంద్రబాబు నాయుడు అనుభవం అవసరం. ఆయన అనుభవంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.

# పారదర్శకతే ప్రాణం

>> అయితే చట్టాలపై సమగ్ర చర్చకు తగినంత సమయం దొరక్కపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజల రోజువారి సమస్యల పరిష్కారంలో శాసనసభ్యులు నిమగ్నమవడం వల్ల చట్టాలపై పరిశోధనకు తగిన సమయం దొరకడం లేదని స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే శాసనసభ్యులకు భారం తగ్గుతుందని చెప్పారు.ప్రశ్నల సమయం, శూన్యకాలం, ప్రత్యేక ప్రస్తావనలు వంటి సాధనాలు ఉన్నప్పటికీ, శాసనసభ పనిదినాలు తక్కువగా ఉండటం వల్ల ఆశించిన ఫలితాలు సాధించడం కష్టమవుతుందని అన్నారు. అందుకే, ఏడాదిలో కనీసం ఎన్ని రోజులు చట్టసభలు సమావేశం కావాలన్నది రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ధారించాలని ఆయన సూచించారు.
ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏడాదికి కనీసం 70 రోజులు సమావేశమవడం మంచిదని అయ్యన్న పాత్రుడు గారు అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా, సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థలో విస్తృతంగా ప్రవేశపెట్టబోతున్నామని, త్వరలోనే కాగితరహిత కార్యకలాపాల కోసం చర్యలు తీసుకుంటున్నామని స్పీకర్ తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ విధానాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఎప్పుడూ స్వీకరించేందుకు సిద్ధమై ఉందని ఆయన అన్నారు.

# ప్రత్యేక ప్రణాళికలు

>> పెట్టామని అన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో వర్గీకరణపై స్పష్టత వచ్చింది కాబట్టి దీనికి అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సిఎం తెలిపారు. వర్గీకరణ అమలుపై కమిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీనితో పాటు దళిత వర్గాన్ని పైకి తెచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాల్సి ఉందని సిఎం అన్నారు. విద్యా, ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధితో పాటు వ్యాపార అవకాశాలు కల్పించడం ద్వారా దళిత జాతి సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని సిఎం అన్నారు. 2014లో బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ తో పాటు అనేక కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తు చేశారు. చంద్రన్న బాట పేరుతో ప్రతి దళితవాడలో నాడు సిమెంట్ రోడ్లు వేశారని ఎమ్మెల్యేలు గుర్తుచేశారు. గత 5 ఏళ్లలో దళిత వాడల్లో ఒక్క రోడ్డు కూడా వెయ్యలేదని...ఒక్క టాయిలెట్ కట్టలేదని ఎమ్మెల్యేలు అభిప్రాయ పడ్డారు. దళిత కుటుంబాల్లో పెద్ద ఎత్తున మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన విషయాన్ని ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. గత 5 ఏళ్లలో దళిత జాతి తీవ్ర అణచివేతకు, వివక్షకు గురయ్యిందని...గత ప్రభుత్వ దళిత వ్యతిరేక విధానాలతో తమ వర్గ ప్రజల జీవన ప్రమాణాలు తీవ్రంగా పడిపోయాయని ఎమ్మెల్యేలు సిఎంకు వివరించారు. అవన్నీ దళిత జాతి ప్రజలు గుర్తు పెట్టుకున్నారని....అందుకే 2019లో జరిగిన తప్పును సరిదిద్దుకుని రెండు తప్ప అన్ని దళిత నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారని ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించారు. నేడు గ్రామాల్లో దళితులు కౌలు రైతులుగా సాగు చేస్తున్నారని..వారికి ప్రభుత్వ ప్రయోజనాలు, పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యేలు కోరారు. వచ్చే 5 ఏళ్లలో దళిత వర్గాన్ని నిలబెట్టేందుకు ఏం చేయాలి...వారి సమగ్ర అభివృద్ధికి ఎటువంటి విధానాలు అమలు చేయాలనే విషయంపై ప్రత్యేక ఆలోచనలు చేస్తున్నామని సిఎం అన్నారు. మీరంతా స్వశక్తితో ఎదిగి ఇక్కడి వరకు వచ్చారు....నేడు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఉన్నారు...మీకు వచ్చిన అవకాశాల ద్వారా దళిత ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఎం అన్నారు.
మొన్నటి ఎన్నికల్లో 29 ఎస్సీ సీట్లకు గాను 27 నియోజకవర్గాల్లో ప్రజలు గెలిపించారని...వారి నమ్మకాన్ని నిజం చేస్తామని సిఎం అన్నారు. మళ్లీ మీ అందరినీ 2029లో ఎమ్మెల్యేలుగా గెలిపించుకుంటానని సిఎం అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఉంటారా...కంటిన్యూగా ఎమ్మెల్యేగా ఉంటారా అనే విషయం మీ చేతిల్లో కూడా ఉంటుందంటూ సిఎం నవ్వుతూ వ్యాఖ్యానించారు. గెలిపించిన ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని ఎమ్మెల్యేలకు సిఎం సూచించారు.

# భూఆక్రమణదారులకు 14 యేళ్లు జైలుశిక్ష

**విజయవాడ నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇష్టానుసారం ప్రభుత్వ, పట్టా భూముల అక్రమణలకు పాల్పడినవారికి తగిన గుణపాఠం చెప్పేలా ఏపీ ప్రభుత్వ ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని తీసుకుని వచ్చింది.ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని వివరించారు.
అటువంటి వారికి కఠిన శిక్షలు విధించి భారీ జరిమానాలతో చెక్ పెట్టేలా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని ఆయన తన పోస్టులో వివరించారు.. ప్రస్తుతమున్న భూ అక్రమణల నిరోధక చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త బిల్లుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
దీని ప్రకారం ఇకపై భూ ఆక్రమణలకు పాల్పడేవారికి గరిష్ఠంగా 14 ఏళ్ల వరకు శిక్ష విధించవచ్చు . ఏపీ డ్రోన్ పాలసీ డేటా సెంటర్ల పాలసీ సెమీ కండక్టర్ల పాలసీల అమలుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది.
రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధి పెంపునకు ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో బుధవారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పౌర సంబంధాలశాక మంత్రి కొలుసు పార్థసారథి వాటిని విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ ప్రైవేటు భూములు అక్రమించుకోవడం ఎక్కడో దూరంగా ఉంటున్నవారి భూములను కబ్జా చేయడంపేదల భూములు లాక్కోవడం నకిలీపత్రాలతో రిజిస్ట్రేషన్లు వంటివి నియంత్రించేందుకు ఏపీ భూ ఆక్రమణల నిరోధక చట్టం - 1982 ను రద్దు చేసి.
దాని స్థానంలో ఏపీ భూ ఆక్రమణల నిరోధక చట్టం - 2024 అమలుకు సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టే ప్రతిపాదనకు ఆమోదం. పాత చట్టం పట్టణ ప్రాంతాల్లోని ఆస్తులకే పరిమితమైంది. దాని ద్వారా రూ.5వేల వరకు జరిమానా, ఆర్నెల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించేందుకే అవకాశంఉంది. కొత్త చట్టం ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని భూముల రక్షణకు వీలుంటుంది.
ఆక్రమణదారులకు 10 నుంచి 14 ఏళ్ల వరకు జైలు శిక్ష భూమి విలువతోపాటు నష్టపరిహారం కలిపి జరిమానా విధిస్తారు. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి నిర్ణీ కాలంలో కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారు.



గురువారం విశాఖలో బ్యాడ్మింటన్ అకాడెమీ శంకుస్థాపన కార్యక్రమంలో పివి సింధు

# విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి పివి సింధు శంకుస్థాపన

## భారతీయ బ్యాడ్మింటన్‌ను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యం

### ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు

**ఆరిలోవ, నవంబర్ 7, ప్రభాతవార్త:** ప్రముఖ బా ్యడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు తన బ్యాడి ్మంటన్ అకాడమీ నిర్మాణానికి గురువారం విశాఖలోని పెదగదిలి కూడలి వద్ద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మూడు ఎకరాలు స్థలంలో సింధుతో పాటు ఆమె తల్లిదండ్రులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సింధు మీడియాతో మాట్లాడుతూ అకాడమీ నిర్మాణం జరిగితే రానున్న రోజుల్లో ఈ ప్రాంతానికి కొత్త కళ వస్తుందని, అనేక మంది ఔత్సాహిక క్రీడాకారులకు ఇది వరంగా మారుతుందని, అకాడమీ సామర్థ్యం, శిక్షణ తదితర వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు ఆమె తెలిపారు. భారతీయ బ్యాడ్మింటన్ ... ఫలితాల పరంగా సవాళ్లను ఎదుర్కొంటున్నందున, తదుపరి తరానికి దారి చూపడం, మార్గనిర్దేశం చేయడం నా బాధ్యతగా భావించి, భారతీయ బ్యాడ్మింటన్‌ను మరింత అభివృద్ధి చేయడమే కాకుండా మొత్తంగా మన దేశంలో క్రీడల అభివృద్ధికి దోహదపడేలా ఒక వైవిధ్యాన్ని సృష్టించడమే తన ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. ఏడాదిలోగా బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణం పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని సింధు తెలిపారు

# 1600 బస్తాల రేషన్ బియ్యం సీజ్

>> ఉన్నట్లు గుర్తించి ఈ మేరకు జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, సివిల్ సప్లై అధికారులకు ఫోన్లో ఫిర్యాదు చేశారు. తదుపరి జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారిణి పద్మశ్రీ, ఒంగోలు, సింగరాయకొండ కేంద్రాల ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్లు, బి.రాజ్యలక్ష్మి, శివరామకృష్ణలు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గుణవంశీ తదితర బృందం సదరు నిల్వ ఉంచిన రైస్ మిల్‌కు విచ్చేశారు. కాగా రైస్ మిల్లులో 50 కేజీలు గల 500 బస్తాల పాలిష్ చేసి సిద్దంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.
మిగిలిన బియ్యం రాశులుగా నిల్వ ఉన్నాయి. సంతనూతలపాడు చుట్టు పక్కల రేషన్ డీలర్ల నుండి 88 బస్తాల రేషన్ బియ్యం ఒరిజనల్ గోతాలతో మినీలారీ ద్వారా రైస్ మిల్లులకు చేరుకొని లోపల ఆగి ఉన్నది. దీనిని అధికారులు గుర్తించి సీజ్ చేశారు. గురువారం ఉదయం ముఠా కూలీలతో రాశులలో నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని గోతాలతో నింపి కాటాలు వేయించగా 50 కేజీలు సంబంధించి 1600 బస్తాల రేషన్ బియ్యం అధికారులు లెక్కల్లో తేలింది. పెద్ద లారీల ద్వారా వీటిని గురువారం నాడు ఒంగోలు, సింగరాయకొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్లు రాజ్యలక్ష్మి, శివరామకృష్ణ, ఎఫ్‌ఐ గుణవంశీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్‌తేజ, ఆర్డీఓ కార్యాలయ ప్రతినిధులు వి.మనోహర్‌రెడ్డి, కే.సాయి పవన్, వీఆర్వో వెంకటస్వామి, సంతనూతలపాడు రెవెన్యూ సిబ్బంది చీమకుర్తిలోని రైస్ మిల్లుకు తరలించారు. 1600 బస్తాల రేషన్ బియ్యం సదరు సంతనూతలపాడులోని నాగరాజా ట్రేడర్స్ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉండటాన్ని ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్లు రాజ్యలక్ష్మి, శివరామకృష్ణ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గుణవంశీలు కేసు నమోదు చేశారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 07/11/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 745794
2nd Prize Rs.7000/- 68668
3rd Prize Rs.3500/-
08221 10496 30378 33164 37512
48336 59338 70689 92497 98157
4th Prize Rs.200/-
0813 1232 2356 4525 5065
5298 5414 5759 6325 7835
5th Prize Rs.100/-
0722 1493 2716 3816 4315
5500 6226 6546 8601 9223
6th Prize Rs.50/-
0084 1662 2780 5006 6895 8308
0203 1682 2886 5106 7014 8515
0318 1687 2956 5217 7040 8522
0352 1933 2960 5412 7117 8593
0422 2080 2984 5430 7175 8605
0471 2081 3001 5519 7253 8732
0530 2269 3653 5521 7347 8893
0592 2327 3674 5598 7413 8991
0630 2415 4158 5603 7594 9025
0736 2462 4209 6051 7755 9069
1090 2532 4319 6139 7813 9343
1194 2593 4330 6161 7883 9347
1284 2649 4486 6599 8088 9377
1346 2672 4547 6705 8109 9454
1425 2676 4605 6736 8135 9661
1453 2725 4628 6745 8238
1566 2777 4775 6779 8259

**SINGAM SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 903405
2nd Prize Rs.7000/- 95737
3rd Prize Rs.3500/-
01451 10404 34334 37125 57095
68527 78650 93641 98525 99125
4th Prize Rs.200/-
0664 1323 2050 2688 6423
6540 7029 7215 7515 9729
5th Prize Rs.100/-
1440 2169 2888 4177 4470
5454 5651 7937 8983 9665
6th Prize Rs.50/-
0098 2429 3909 5205 6843 8621
0109 2488 3992 5627 6962 8682
0197 2505 3996 5670 7019 8827
0362 2523 4027 5697 7084 8963
0430 2707 4063 5769 7109 8970
0579 2989 4128 5836 7140 8979
0648 3000 4149 5973 7194 9117
0685 3060 4349 6164 7208 9118
0741 3269 4353 6210 7671 9136
0747 3360 4407 6290 7735 9195
0971 3435 4553 6387 7736 9523
1087 3542 4619 6399 7744 9537
1405 3611 4747 6417 8011 9825
1628 3613 4793 6531 8205 9852
1925 3683 4903 6555 8216 9954
2047 3798 4988 6650 8305
2086 3903 5112 6815 8335

**KUIL SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 294823
2nd Prize Rs.7000/- 72825
3rd Prize Rs.3500/-
11874 12962 17878 24664 26091
37183 39057 42560 60361 82728
4th Prize Rs.200/-
1306 2448 4735 5265 6725
7194 7246 7399 8535 8860
5th Prize Rs.100/-
0394 1943 2173 3432 4091
6274 7508 8175 8738 9045
6th Prize Rs.50/-
0160 1519 3501 4953 7011 8942
0172 1637 3502 5028 7171 9157
0237 1815 3513 5126 7299 9289
0419 1862 3665 5193 7396 9309
0481 1937 3799 5202 7488 9336
0508 2022 3834 5510 7554 9367
0625 2259 3837 5555 7768 9380
0725 2672 3880 5676 7779 9485
0760 2779 4180 5813 7881 9529
0829 2801 4433 6110 8088 9580
0961 2805 4519 6351 8183 9583
1016 3150 4526 6554 8212 9632
1054 3167 4644 6706 8265 9690
1165 3263 4701 6758 8489 9746
1225 3328 4745 6954 8529 9871
1326 3436 4777 6961 8625
1350 3478 4931 6972 8753

**ROSA SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 331684
2nd Prize Rs.7000/- 80264
3rd Prize Rs.3500/-
08983 13735 16170 41077 52977
54252 58805 60157 61869 88999
4th Prize Rs.200/-
0908 2124 2482 2881 3632
3686 6395 6670 6747 8241
5th Prize Rs.100/-
1903 2219 2635 2806 5396
5842 6332 8745 9369 9370
6th Prize Rs.50/-
0046 1839 3335 5068 6976 8263
0095 1845 3405 5118 7003 8278
0103 1987 3611 5234 7013 8364
0170 2105 3746 5264 7079 8484
0266 2241 3818 5352 7127 8524
0343 2324 3869 5466 7166 8700
0475 2522 3947 5574 7352 8835
0570 2553 4004 5621 7422 8951
0640 2619 4017 5631 7668 9003
0697 2628 4191 5642 7689 9023
0810 2632 4223 5873 7694 9064
0824 2672 4295 5893 7750 9102
0870 2711 4535 6273 7798 9224
0918 2847 4626 6339 7836 9390
1772 2919 4651 6406 7925 9980
1796 3283 4777 6903 7937
1812 3326 5037 6950 8143

**DEAR SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 879146
2nd Prize Rs.7000/- 06773
3rd Prize Rs.3500/-
00058 08856 10083 13018 48973
52080 58977 62918 78893 90798
4th Prize Rs.200/-
0151 0893 2547 3670 5716
7446 7716 8726 8826 9556
5th Prize Rs.100/-
1846 2167 2563 3201 3767
3805 3828 5364 5868 6524
6th Prize Rs.50/-
0144 2111 3418 5319 6942 8227
0396 2126 3465 5681 6991 8233
0619 2152 3478 5697 7011 8608
0660 2275 3485 5779 7023 8763
0904 2492 3510 5850 7237 8816
1096 2504 3751 5893 7270 8849
1379 2515 3935 5985 7574 8988
1435 2554 4026 6053 7643 9016
1481 2581 4211 6067 7659 9022
1602 2667 4298 6131 7665 9106
1636 2689 4366 6189 7752 9304
1638 2996 4409 6266 7828 9371
1649 3142 4475 6342 7829 9497
2001 3191 4576 6489 7914 9513
2021 3308 4632 6526 8003 9664
2051 3330 4862 6614 8052
2097 3397 5253 6878 8114

**THANGAM SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 247763
2nd Prize Rs.7000/- 41183
3rd Prize Rs.3500/-
01881 12627 26750 53322 75663
78367 84619 84767 94266 98389
4th Prize Rs.200/-
0933 2866 3684 5341 5438
5574 6123 6318 8971 9306
5th Prize Rs.100/-
1227 1952 3211 3442 3818
4664 5032 7713 8476 9822
6th Prize Rs.50/-
0301 1608 3095 4989 6555 8243
0308 1695 3250 4991 6614 8561
0316 1742 3290 5008 6617 8627
0325 1772 3461 5183 6625 8695
0334 1812 3813 5262 7098 8716
0437 1823 3819 5324 7268 8721
0512 1918 3918 5671 7336 8822
0690 1947 3934 5754 7457 9081
0889 1967 4144 5823 7819 9290
0989 2001 4159 6024 7884 9386
1077 2002 4246 6075 7913 9506
1210 2088 4310 6158 7934 9599
1223 2137 4443 6229 7948 9650
1355 2552 4499 6364 7972 9680
1442 2616 4528 6366 8109 9960
1457 2764 4720 6375 8118
1495 2929 4846 6452 8162

## THE GOVERNMENT OF BODOLAND
Results of 07/11/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 633999
2nd Prize Rs.7000/- 82147
3rd Prize Rs.3500/-
05221 07267 09720 13901 37599
49652 57608 75974 86554 98761
4th Prize Rs.200/-
0309 1598 1766 4950 6764
7094 7620 9526 9571 9909
5th Prize Rs.100/-
0057 0784 1199 1557 3369
3462 7227 7233 8379 9682
6th Prize Rs.50/-
0119 1665 2866 4251 6011 7925
0129 1707 2871 4515 6020 7948
0205 1749 2896 4528 6208 8335
0359 1971 3032 4630 6294 8549
0366 1983 3097 4654 6412 8592
0608 2019 3368 4777 6659 8854
0662 2026 3644 5112 6668 9062
0711 2263 3682 5294 6697 9105
0759 2268 3684 5332 6824 9224
1004 2492 3831 5334 7141 9235
1158 2570 3883 5570 7151 9283
1197 2584 3908 5602 7173 9396
1232 2732 3957 5895 7563 9730
1378 2736 3991 5903 7584 9797
1396 2765 4077 5930 7728 9840
1444 2776 4079 5971 7786
1537 2811 4145 5989 7864

**NALLANERAM SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 442717
2nd Prize Rs.7000/- 81367
3rd Prize Rs.3500/-
07421 19549 30286 38257 40592
71976 75661 84578 97690 98764
4th Prize Rs.200/-
1413 1438 2439 3043 5034
6326 6650 7902 8691 8724
5th Prize Rs.100/-
0231 0839 3310 3452 4229
5339 6478 8264 8294 9534
6th Prize Rs.50/-
0037 1781 3711 5592 7184 9217
0168 1821 3810 5606 7193 9239
0203 1860 3811 5608 7398 9254
0206 2208 3928 5629 7524 9295
0298 2282 3960 5660 7671 9321
0409 2557 4027 5852 7778 9347
0675 2679 4101 6007 7898 9381
0728 2782 4193 6009 7992 9391
0944 2792 4662 6103 8108 9425
0948 2868 4663 6421 8133 9517
0979 2869 4708 6686 8172 9598
0999 2948 4752 6688 8514 9635
1020 3076 4925 6821 8670 9774
1021 3180 4960 6840 8683 9794
1121 3270 5135 6861 8774 9856
1399 3558 5244 6976 8819
1726 3587 5589 6987 9048

**KUMARAN SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 768155
2nd Prize Rs.7000/- 71147
3rd Prize Rs.3500/-
23843 31286 39430 49266 49405
60429 60780 69636 75197 98135
4th Prize Rs.200/-
0081 0092 2117 3968 5479
6458 6970 7974 9428 9715
5th Prize Rs.100/-
0857 4524 5200 5495 6719
8295 8439 9099 9732 9868
6th Prize Rs.50/-
0039 2092 4293 5737 6858 9178
0065 2143 4312 5783 7108 9194
0239 2166 4389 5799 7249 9215
0357 2265 4435 5805 7335 9325
0380 2335 4500 5818 7530 9358
0833 2485 4564 6133 7842 9367
0868 2562 4682 6282 7886 9413
0870 2695 4793 6301 7944 9429
0899 2966 4920 6343 8053 9448
1075 3364 4961 6384 8191 9530
1150 3373 5000 6467 8294 9544
1289 3584 5026 6539 8446 9560
1294 3610 5073 6567 8558 9686
1448 3706 5247 6573 8592 9737
1732 3715 5632 6616 8692 9821
1950 3933 5634 6642 8771
2081 4006 5680 6730 9030

**VISHNU SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 156566
2nd Prize Rs.7000/- 23424
3rd Prize Rs.3500/-
03616 11285 24407 24671 35275
39881 43522 45235 53015 58043
4th Prize Rs.200/-
0042 0156 2019 2656 3490
4932 6015 7263 7783 9069
5th Prize Rs.100/-
1048 2854 3116 4143 4311
6057 6865 7931 8112 8787
6th Prize Rs.50/-
0142 1918 3303 5187 7098 8612
0433 1933 3615 5267 7352 8702
0553 2006 3998 5314 7356 8802
0760 2169 4041 5554 7368 8849
0767 2206 4095 5691 7494 8957
1021 2223 4167 5819 7583 8981
1043 2389 4236 5906 7630 9063
1152 2513 4316 5963 7786 9087
1324 2524 4344 6014 8054 9150
1445 2630 4348 6104 8166 9190
1458 2669 4490 6141 8194 9457
1575 2931 4492 6443 8208 9788
1646 2957 4509 6481 8226 9851
1709 3147 4554 6534 8252 9948
1756 3155 4717 6541 8287 9976
1810 3156 4739 6568 8383
1882 3158 4884 6915 8528

**SWARNALAXMI SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 984520
2nd Prize Rs.7000/- 17596
3rd Prize Rs.3500/-
13648 22586 27973 34271 38705
46294 57984 63259 74547 98056
4th Prize Rs.200/-
0009 0611 2160 3597 3829
5144 8362 8681 9604 9666
5th Prize Rs.100/-
0250 1860 5464 6277 6546
6633 6634 8278 9256 9734
6th Prize Rs.50/-
0014 1540 2670 4723 6306 8344
0039 1668 3118 4777 6330 8520
0204 1670 3193 4781 6459 8682
0233 1761 3204 4915 6610 8771
0414 1813 3238 4991 6687 8950
0629 1902 3579 4994 6694 9118
0842 1931 3586 5010 6775 9142
0851 2028 3707 5055 6830 9155
0960 2097 3755 5447 7126 9178
0973 2178 3878 5548 7325 9361
0997 2431 4196 5706 7536 9443
1054 2464 4238 5736 7736 9618
1097 2490 4268 5850 7789 9639
1230 2567 4293 5871 7839 9747
1334 2571 4333 5973 7849 9973
1421 2642 4581 6088 8149
1439 2652 4634 6093 8317

**LION SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 583997
2nd Prize Rs.7000/- 56743
3rd Prize Rs.3500/-
18853 25658 31716 42376 56381
66779 75632 81202 93451 96842
4th Prize Rs.200/-
1089 2802 4036 4256 5781
6989 7266 7342 8534 9796
5th Prize Rs.100/-
4911 5484 6038 6365 6371
6633 7018 8138 9670 9810
6th Prize Rs.50/-
0061 1717 3162 4906 6435 8325
0107 1776 3212 4953 6438 8421
0355 1780 3219 5066 6698 8504
0387 1790 3366 5108 6880 8586
0536 1844 3374 5152 6881 8611
0735 1904 3522 5240 6939 8923
0926 1966 3571 5273 7051 8974
0930 2039 3630 5390 7241 8980
1008 2248 3729 5610 7313 8987
1023 2255 3805 5661 7332 9279
1102 2268 3859 5798 7432 9678
1131 2552 3958 6008 7603 9820
1300 2673 4463 6124 7715 9929
1302 2858 4624 6163 7919 9957
1396 2937 4627 6237 8033 9977
1486 3041 4739 6330 8081
1658 3139 4783 6382 8307

# ట్రంప్ ప్రమాణం జనవరి 20న

>> వరకూ బాధ్యతలు చేపట్టే వీలులేదు. వాషింగ్టన్‌లోని అమెరికా పార్లమెంటు భవనం మెట్లమీదనే ఈ ప్రారంభవేడుకలు జరుగుతుంటాయి. సెనెట్, ప్రతినిధుల సభ రెండూ కూడా ఇక్కడే సమావేశం అయి ప్రమాణస్వీకరాలు జరుగుతాయి. అనంతరం అధ్యక్షుడి ప్రారంభోపన్యాసం కూడా ఉంటుంది. ఈ ఏడాది ఎన్నికల సంఘం డిసెంబరు 17వ తేదీ కొత్తగా ఎన్నికయిన అధ్యక్ష ఉపాధ్యక్షుల వివరాలు అధికారికంగా ప్రకటిస్తుంది.
అమెరికా కొత్త అధ్యక్షుడుగా ఎన్నికయిన డొనాల్డ్‌ట్రంప్ 2025లో భారత పర్యటనకు వస్తున్నారు. నాలుగుదేశాల కూటమి క్వాడ్ సదస్సు వచ్చే ఏడాది భారత్‌లోనే జరుగనున్నది. జనవరి 20వ తేదీ శ్వేతసౌధంలోకి వెళ్లిప్రమాణ స్వీకారం చేయనున్న ట్రంప్ క్వాడ్‌సదస్సుకు రావడం అనేది తొలి విదేశీ పర్యటనగానే భావించవచ్చు. వాస్తవానికి ఈ సదస్సు ఢిల్లీలో ఈ ఏడాది సెప్టెంబరులో జరగాల్సి ఉండగా సదస్సుకు హాజరయ్యే నేతల్లో మార్పులు చేయాల్సి ఉండటంతో న్యూయార్క్‌కు మార్చారు.
క్వాడ్‌సదస్సును ప్రణాళికలువేసిన సందర్భంగా ఈ సదస్సును భారత్ అధ్యక్షత వహించాల్సి ఉంది. అయితేవచ్చే ఏడాది క్వాడ్ సదస్సు భారత్‌లోనే జరుగనున్నది. ప్రధానిమోడీ ఈమేరకు భారత్ ఆతిథ్యంలో నిర్వహించేందుకు సంతోషంగా అంగీకరించారని వచ్చే ఏడాది నాలుగుదేశాల క్వాడ్ నాయకులు కూడా ఢిల్లీలో భేటీ అవుతారని అమెరికా జాతీయభద్రతా మండలిలోని తూర్పు ఆసియా, ద్వీపకల్ప దేశాల ఇన్‌ఛార్జి మీరా రాప్ హూపర్ వెల్లడించారు.

**ప్రపంచం అభిమానించే వ్యక్తి ప్రధానిమోడీ: ట్రంప్**

అమెరికా కొత్త అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు ఫోన్‌చేసి భారతప్రధాని నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శాంతికోసం ఇరువురునేతలు సమిష్టిగా కృషిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ట్రంప్ తన విజయోత్సవ ప్రసంగంలో మాట్లాడుతూ తన మొదటి బాధ్యత ముందు యుద్ధాలను నిలిపివేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పాశ్చాత్య, రష్యా దేశాలమధ్య మధ్యవర్తిత్వం నెరపేందుకు నమ్మకమైన భాగస్వామి భారత్ అని ఆయన అన్నారు. మోడీతో ఫోన్‌లో సంభాషించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మాట్లాడుతూ ప్రపంచం అభిమానించే నాయకుడు ప్రధానిమోడీ అని ఆయనొక అద్భుత వ్యక్తి అని జనాకర్షక నేత అని ప్రశంసలు కురిపించారు.
అమెరికాకు భారత్ ఒక నమ్మకమైన స్నేహితుడని ఆయన మోడీకి వివరించారు. విజయం వరించిన తర్వాత మొట్టమొదటగా అభి నందించిన ప్రపంచ దేశాల అధినేతల్లో ప్రధాని మోడీ కూడా ఒకరని ట్రంప్ గుర్తుచేసుకున్నారు. తన మిత్రుడు ట్రంప్‌తో గొప్ప చర్చలుజరిగాయని ప్రధాని మోడీ అన్నారు. అనూహ్య విజయం ట్రంప్‌కే దక్కిందని ఆయన విజయాన్ని భారత్ హృదయపూర్వకంగా అభినందిస్తోందని అన్నారు. ట్రంప్ హయాంలో భారత్ అమెరికా సంబంధాలు మరింతపెరుగుతాయని, ట్రంప్ గతంలో 2016 నుంచి 2020వరకూ పనిచేసిన కాలంలో భారత్ పట్ల ఎంతో సానుకూల వైఖరితో కొనసాగారని, ఉగ్రవాదంపై ఉమ్మడి పోరుకు ఎంతో సహకరించి నట్లు మోడీ తన పోస్టులో వివరించారు.

# అలాంటి వారిని వదిలిపెట్టాలా?

>> హననం చేయడమా? అసభ్య, అశ్లీల పోస్టులు పెట్టడమా? ఏ చట్టం మీకు ఈ హక్కు ఇచ్చింది? దీనిపై పోలీసులను సమర్థవంగా తీర్చి దిద్దుతాం అని చంద్రబాబు అన్నారు. అంతకు ముందు విద్యుత్ అంశంపై సిఎం మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. 1998 లో తొలితరం విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. 2004 నాటికి అన్ని సబ్‌స్టేషన్‌లు ఆధునీకరించాం. ట్రాన్స్‌మిషన్ నష్టాలు తగ్గించి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. 2014లో నేను సిఎం అయ్యాక సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాం. రాష్ట్రంలో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాం. ఆధునిక సాంకేతికతతో గ్యాస్ ఆధారిత విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించుకోవడం గర్వకారణం.
ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపన చేసిన 12 సబ్‌స్టేషన్‌లు 10 ట్రాన్స్ మిషన్ లైన్ల పనులు ఏడాదిలోపు పూర్తవుతాయి.రాష్ట్రంలో 2019 తర్వాత విద్యుత్ విధ్వంసం జరిగింది. పీపీఏల రద్దుపై కోర్టులు మొట్టికాయలు వేసినా మారలేదు. వాడని విద్యుత్‌కు రూ.9వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. 9 సార్లు చార్జీలు పెంచి ప్రజలపై రూ.32166 కోట్ల భారం మోపారు. అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఐపిఎస్‌లకు ఊరట

>> హనుమంతురావు సిఐ సత్యనారాయణ, అడ్వకేట్ ఇంకొల్లు ఇదే కేసులో ఇంప్లిడ్ అయ్యారు సినీనటి జత్వానీ మొత్తంగా ఈ కేసులో విచారణ 26వ తేదీకి వాయిదా పడడంతో అప్పటి వరకు ఐపిఎస్ పోలీసు అధికారులకు ఊరట లభించినట్టు అయ్యింది. కాగా గత ప్రభుత్వంలో తనను వేధింపులకు గురిచేశారంటూ కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు నటి జత్వానీ కేసు నమోదు చేయడం ఈ వ్యవహారంలో కలగజేసుకున్నారన్న అభియోగాలతో ఐపీఎస్ అధికారులు సహా పలువురు పోలీసుల అధికారులపై ప్రభుత్వ చర్యలు తీసుకోవడం జరిగిపోయిన విషయం విదితమే.

## వారం - వర్జ్యం

తేది : 08-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
సప్తమి రా.11.57
ఉత్తరాషాఢ మ.12.02
వర్జ్యం : సా.4.00-5.35
దు.ఉ.8.34-9.20 2) మ.12.22-1.08
శుభసమయం: ఉ.6.00-7.00,సా.5.40-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృషభం :**వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. శుభవార్తలు వింటారు.

**మిథునం:** కోర్టు వ్యవహారాలు, వివాదస్పద అంశాలు అనుకూలిస్తాయి. ఉద్యోగులకు కొంత అనుకూలంగా యుండును.

**కర్కాటకం :** కళారంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును. సోదరుల నుండి కీలక సమాచారం.

**సింహం:** పనులు నిదానంగా సాగుతాయి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**కన్య :** శ్రమకు ఫలితం దక్కుతుంది. నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు.

**తుల :** ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**వృశ్చికం:** చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు. వస్తు లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మకరం:** ఇంతకాలం పడ్డ శ్రమ ఫలిస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కుంభం:** వివాహాది శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మిజోరామ్ ప్రజల జీవన విధానాన్ని ప్రపంచానికి చాటండి

## గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** మిజోరామ్ ప్రజల ఆదర్శవంతమైన జీవన విధానాన్ని ప్రపంచానికి చాటండిఆంధ్రప్రదేశ్ పర్యాటకులతో గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు గవర్నర్ ఆహ్వానం మేరకు అచార్య యార్లగడ్డ నాయకత్వంలో పర్యటన మిజోరామ్ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక ప్రసంగం చేయనున్న అచార్య యార్లగడ్డ మిజోరామ్ : మిజోరామ్ ప్రకృతి సౌందర్య విశేషాలను, పర్యాటక అంశాలను ఇక్కడి ప్రజల ఆదర్శవంతమయిన జీవన విధానాన్ని లోకానికి తెలియ చెప్పాలని మిజోరామ్ గవర్నర్ కంభంపాటి హరిబాబు పిలుపు నిచ్చారు. ఎంతో ప్రశాంత రాష్ట్రంగా నీతి, నిజాయితీతో వ్యవహరించే ప్రజలు కలిగిన ప్రాంతంగా మిజోరామ్ ఉందన్నారు. గవర్నర్ హరిబాబు ఆహ్వానం మేరకు విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, పద్మభూషణ్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ నుండి 16 మంది సభ్యులతో కూడిన పర్యాటక బృందం 5 రోజుల పర్యటనకు మిజోరామ్ వచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ పర్యాటక పరంగా మిజోరామ్ ఎంతో ఆకర్షణీయ రాష్ట్రమని, ఇక్కడి ప్రజలు వినయ సంపన్నులని వివరించారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల లో అమ్మకం దారుడు లేకుండా దుకాణాలు

### ఆచార్య యార్లగడ్డ నాయకత్వంలో 16 మంది సభ్యులతో పర్యటన

### మిజోరామ్ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక ప్రసంగం

వుంటాయని ఎవరికి వారు కావలసిన వస్తువులు తీసుకుని నగదు అక్కడ పెట్టి వెళ్లిపోతుంటారని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ లో పోలీసులు లేకుండా ప్రజలే స్వీయ నియంత్రణ పాటిస్తారని, ఎన్నికలలో బ్యానర్లు, లౌడ్ స్పీకర్లు, సభలు వుండవని, ఎవరంతట వారు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకుంటారని గవర్నర్ అన్నారు. ఘర్షణ వాతావరణం కనిపించదని, ప్రజలు ప్రశాంత జీవితాన్ని కోరుకుంటారని నిజానికి ఈ విషయాలు దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు తెలియవన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి మిజోరామ్ వెళ్లిన బృందానికి గవర్నర్ హరిబాబు రాజభవన్ అతిథి గృహం లో వసతి ఏర్పాటు చేయటమే కాక, వివిధ ప్రాంతాల పర్యటనకు అవసరమైన రవాణా సౌకర్యాలను సమకూర్చారు. ప్రత్యేకంగా వీరికి రాజభవన్ దర్బార్ హాలులో ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. బృందం సభ్యులు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహూకరించి. గవర్నర్ దంపతులను సత్కరించగా అతిధులందరికి గవర్నర్ దంపతులు మిజోరామ్ సాంప్రదాయ ఉత్పత్తులను బహుకరించారు. వీరికి అవసరమైన వసతి, భోజన ఏర్పాటులను గవర్నర్ సతీమణి జయశ్రీ వ్యక్తిగతంగా పర్యవేక్షించి, మహిళల తో ప్రత్యేకంగా సమావేశమై విభిన్న విషయాలను తెలసు కున్నారు. మిజోరామ్ విశ్వవిద్యా లయంలో వున్న తెలుగు విద్యార్థులు, అధ్యాపకులు, అక్కడి హిందీ విభాగంలోని ఆచార్యులతో అచార్య యార్లగడ్డ ప్రత్యేకంగా సమావేశమై ప్రసంగించేలా గవర్నర్ ప్రత్యేక ఏర్పాట్లు చేయ్యటం విశేషం.



## కుప్పంలో సిఎం చంద్రబాబు ఇంటి నిర్మాణపనులు పరిశీలించిన నారా బ్రాహ్మణి


**కుప్పం, నవంబర్ 7 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో సొంత ఇల్లు నిర్మిస్తున్న విషయం విదితమే. ఈ ఇంటి నిర్మాణ పనులను గురువారం సిఎం చంద్రబాబునాయుడు కోడలు, రాష్ట్ర విద్య,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి పరిశీలించారు. గురువారం బెంగళూరు ఎయిర్‌పోర్టు నుంచి ఉదయం 11.30గంటలకు శాంతిపుర ం మండలం కడపల్లి పంచాయతీ కదిరి ఓబనపల్లి రెవెన్యూ పరిధిలో శివపురం గ్రామం వద్ద సిఎం చంద్రబాబు నాయుడు నిర్మిస్తున్న ఇంటి వద్దకు చేరుకున్నారు. అక్కడ నారా బ్రాహ్మణికి ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్‌ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, సిఎం పిఎ మనోహర్, సలహాదారు నరేష్‌చారి, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంటి నిర్మాణ పనులు చూసి సంతృప్తి వ్యక్తం చేసిన నారా బ్రాహ్మణి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నిర్మాణాలు చేపడుతున్న ఎల్అండ్‌టి ప్రతినిధులను కోరారు. అనంతరం బెంగళూరుకు కారులో బయలే ్దరారు. కాగా సిఎం చంద్రబాబునాయుడు శివపురం వద్ద సర్వే నెం 7/6సి2, 7/6బి/2ఎ, 7/6బి/1బిలో సుమారు రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల కోరిక మేరకు సొంతంగా ఇంటిని నిర్మిస్తున్నారు. గత వైఎస్సార్సీ పాలనలో సిఎం చంద్రబాబు ఇంటి నిర్మాణాలకు అప్పటి పికెఎం ఉడా అధికారులు అనుమతులు ఇవ్వక తాత్సా రం చేసిన విషయం విదితమే. ప్రస్తుతం నిర్మాణ పనులను ఎల్అండ్‌టి సంస్థ ద్వారా వేగవంతంగా చేస్తున్నారు. మరో రెండు,మూడు నెలల్లోపే సిఎం చంద్రబాబునాయుడు సొంతింటి నిర్మాణ పనులు పూర్తయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# విట్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో సందడి చేసిన మంత్రి నారా లోకేష్

**- విద్యార్థుల ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించిన మంత్రి - అంతర్జాతీయ యూనివర్సిటీల స్టాల్స్ సందర్శన - వివిటి ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్ లాంఛనంగా ప్రారంభం**

**మంగళగిరి,నవంబర్ 7,ప్రభాతవార్త :** ప్రజా రాజధాని అమరావతి ఐనవోలులోని ప్రఖ్యాత విద్యాసంస్థ విఐటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఆద్యంతం సందడి చేశారు.ముందుగా వర్సిటీ చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు యూనివర్సిటీ నిర్వాహకులు, సిబ్బంది, విద్యార్థులు రెడ్ కార్పెట్ వేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను రిబ్బన్ కట్‌చేసి లాంఛనంగా ప్రారంభించారు. యూనివర్సిటీ ఆధ్వర్యంలో మొదటి అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర ్శనను పురస్కరించుకొని యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కను నాటారు.

**- విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించిన మంత్రి :**అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర ్శనలో వివిధ దేశాల ప్రతినిధులు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను మంత్రి ఆసక్తిగా తిలకించారు.తమ దేశాల్లో ఉన్నతవ్వి అభ్యసించేందుకు గల అవకాశాలు,కోరు ్సల వివరాలు, అడ్మిషన్లు, ఉపకార వేతనాలు,సౌకర్యాలు వివరిస్తూ అమెరికా,బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, అస్ట్రేలియా ,కెనడాకు సంబంధించిన డెలిగేట్స్ ఈ స్టాల ్స్‌ను ఏర్పాటు చేశారు.స్టాల్స్ మొత్తం కలియ తిరిగిన మంత్రి నారా లోకేష్ ఆయా దేశాల ప్రతినిధులతో సంభాషించారు. ఆయా దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు, సౌకర్యా లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగి విట్ యూనివర్సిటీ విద్యారు ్థలు వినూత్నంగా రూపొందించిన వివిధ ఆవిష్క రణలను మంత్రి లోకేష్ వీక్షించారు.వ్యవసాయ పనులకు తక్కువ ఖర్చులో లభ్యమయ్యే, వరదలను గుర్తించగల అత్యాధునిక డ్రోన్‌ను ప్రదర్శించగా మంత్రి ఆసక్తిగా తిలకించి, విద్యారు ్థలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు విద్యార్థులు రూపొందించిన డ్రైవర్ రహిత వాహనం,రోబోటిక్ హ్యాండ్‌రోవర్,స్మార్ట్ డాగ్ కోలర్,నెక ్ట్స జనరేషన్ పిహెచ్ సెన్సార్స్ కలిగిన శక్తి 2.0,మూడు సెకన్లలో 180కిమీ స్పీడ్ అందుకోగల హైస్పీడ్ డ్రోన్,హ్యూమనాయిడ్ రోబోట్‌ను మంత్రి పరిశీలించారు. ఆయా ఆవిష్కర ణల గురించి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.తమ సృజనతో అద్భుత ఆవిష్కరణలను రూపొందించిన విద్యారు ్థలను



## నాయి బ్రాహ్మణ ఆచార్యులను వైస్ ఛాన్సలర్లుగా నియమించాలి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** నాయి బ్రాహ్మణ ఆచార్యులను వైస్ ఛాన్సలర్లుగా నియమించాలిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సర్ నియామకం సందర్భంగా సమాజంలో అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఆచార్యులకు కూడా అవకాశం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ప్రజాస్వామ్య పద్ధతిలో వైస్ ఛాన్సర్ నియామకానికి ఉత్తర్వులు జారీ చేయటం అభినందనీయమన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిపోయిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారు ఒక్కరు కూడా చట్టసభలో ప్రవేశించలేదని , సామాజికంగా తీవ్ర వివక్షతకు గురవుతున్నారు . ఈ స్థితిలో కనీసం రాజ్యాంగ పదవి అయినా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ గా వారికి అవకాశం ఇవ్వాలని కోరారు . నిబంధనల ప్రకారం వైస్ ఛాన్సర్ పదవికి నాయి బ్రాహ్మణ సామాజిక వర్గంలో నలుగురు ఆచార్యులకు అర్హత ఉన్నది , ఆ నలుగురిలో ఒకరికిఅవకాశం ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం వైస్ ఛాన్సర్ నియామకంలో ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చిందని, బీసీల పక్షపాతి ఆయన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీలలో అత్యంత వెనకబడిన నాయి బ్రాహ్మణులకు కూడా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆంగ్లో ఇండియన్స్ సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**- మంత్రిని కలిసిన ఆంగ్లో ఇండియన్ ప్రతినిధుల బృందం**



రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌తో ఆంగ్లో ఇండియన్స్

**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్న ఆంగ్లో ఇండియన్స్ కుటుంబాల సంక్షేమానికి, వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని మైనార్టీ సంక్షేమ న్యాయ శాఖ పేషిలో ఆంగ్లోఇండియన్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి బృందం (ఏపీ తెలంగాణతో సహా 7 రాష్ట్రాలతో కూడినది) మంత్రి ఫరూక్ ను కలిశారు. ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా.ఎ. రాయ్ రోజారియో, ప్రధాన కార్యదర్శి ఎన్. పాట్రిక్ దూలాండ్, సభ్యులు బార్బరా ఆన్ బెర్చ్, అమలా వాలెస్,నిక్సన్ డిఖ్రిక్రూజ్, కొరెట్టా అలియాస్ కవిత, కోరిన్ న్యూబెగింగ్ లు మంత్రి ఫరూక్,మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కే హర్షవర్ధన్,ఏపీ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొ రేషన్ ఎండి డాక్టర్ ఏ.శేఖర్ ల దృష్టికి ఆంగ్లో ఇండియన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో దాదాపు లక్ష దాకా ఆంగ్లో ఇండియన్స్ జనాభా ఉందని, అయితే ఎటువంటి అభివృద్ధికి సంక్షేమానికి నోచుకోలేక పడుతున్న ఇబ్బందులను ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఆంగ్లో ఇండియన్స్ కు చట్టసభల్లో ప్రాతినిధ్యానికి కేటాయింపులు, ఉన్నత విద్య అభ్యాసనం, ఉపాధి కోసం రిజర్వేషన్ అమలు,బ్యాంకుల నుంచి రుణాలు అందేలా సరళీకృతమైన విధానాలు తో పాటు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో ఆంగ్లో ఇండియన్స్ కు దక్కాల్సిన సంక్షేమ ఫలాలు, నామినేటెడ్ పదవుల కేటాయింపులో భాగంగా వివిధ సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించే చర్యలను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించడం జరిగిందని అన్నారు. ఆంగ్లో ఇండియన్స్ కుటుంబాల సమస్యలను పరిష్కరించేందుకు, వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యలను సీఎం నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఫెడరేషన్ ప్రతినిధుల బృందానికి మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. అనంతరం సిక్కుల సంఘం ప్రతినిధులు కూడా మంత్రి ఫరూక్ ను కలిశారు. ఏపీలో సిక్కుల ఆర్థిక స్వావలంబన, సంక్షేమం కోసం ప్రత్యేకంగా సిక్కుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి అండగా నిలవాలని ప్రతినిధులు మంత్రిని కోరారు. సిక్కు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుపై సీఎం దృష్టికి తీసుకెళతామన్నారు.



## తడ వద్ద 20.8 కేజీల గంజాయి స్వాధీనం

**- తమిళనాడు, కర్ణాటకకు చెందిన నలుగురు స్మగ్లర్లు అరెస్ట్**

**తడ, నవంబర్ 7 ప్రభాతవార్త** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ వద్ద గురువారం ఉదయం పోలీసులు 20.8 కిలోల గంజాయిని, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోలీసు అధికారులు మీడియాకు వివరాలు అందజేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి సూచనలతో నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ, తడ ఎస్ఐ ఈ దాడుల్లో పాల్గొన్నారు.

# తిరుపతి తూర్పు మండలాల్లో తుఫాను ప్రభావంతో వర్షం

## పొలం పనులు ప్రారంభించిన రైతులు



**శ్రీకాళహస్తి నవంబర్ 7 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో గురువారం వేకువ జాము నుంచి వర్షం మొదలైంది. రెవెన్యూశాఖ అందించిన సమాచారం మేరకు శ్రీకాళహస్తిలో 16 మి.మీ,తొట్టంబేడులో 26 మి.మిలు వర్షం నమోదైంది. ఉదయం నుంచి తెరపలు తెరపలుగా వర్షం కురుస్తుంది. దాంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఈ ఏడాది అదనుకు ముందే పొలం పనులుప్రారంభమయ్యాయి. ఇటు తుఫాన్లు: అటు రుతుపవనాలతో వర్షాలు: తిరుపతిజిల్లా తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి,సత్యవేడుల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి.ఈ నేపథ్యంలో నవంబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 332 మి.మీలు నమోదౌతుంది.ఈ నేపథ్యంలో నవంబర్ చివరి వారంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి.అయితే ఇటీవల కాలంలో రుతుపవనాల వల్ల వర్షాలు కురవటం లేదు. కానీ బంగాళాఖాతంలో ఏర్పడే తుఫాన్లు ముంచెత్తుతున్నాయి. అక్టోబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా తుఫానుతో 305 మి.మీల వర్షపాతం నమోదైంది. దాంతో డిసెంబర్ మాసంలో ప్రారంభం కావాల్సిన పొలం పనులు మొదలయ్యాయి. అయితే అక్టోబర్‌లో మూడు రోజుల్లో వర్షపాతం నమోదైంది. కానీ చెరువులకు తగినంత నీరు చేరలేదు. బాగా ఎండిన నేల తడి చేరలేదు. భూగర్భ జలాల మట్టం పెరగలేదు.దాంతో కొందరు రైతులు నార్లు పోసుకొని వ్యవసాయ పనులకు సిద్ధమయ్యారు. వ్యవసాయానికి రైతులు రెడీ: విత్తనాల కోసం వెంపర్లాట: తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో రబీ సీజన్లో సుమారు 32వేల హెక్టార్లలో వరి పంటను పండించటం ఆనవాయితీ.ఈ నేపథ్యంలో ంరైతులు సన్నాహాలు చేస్తున్నారు.ఈ ఏడాది ముందుగానే వర్షాలు కురుస్తుండటంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిస్తుంది.అయితే 'విత్తం,విత్తనం' కోసం వెతుక్కుంటున్నారు.శ్రీకాళహస్తి పరిసరాల్లో రైతులు అత్యధికంగా ఎడిటి 37ని పండిస్తారు. ప్రస్తుతం ఈ ధాన్యానికి మార్కెట్‌లో మంచి రేటు పలుకుతుంది. అయితే మేలైన వంగడం కోసం వెతుక్కుంటున్నారు. అలాగే 1010 రకం వరి కూడా బాగా పండుతుంది ఇవి స్వల్పకాలిక వంగడాలు. 90రోజుల్లో పంట చేతికొస్తుంది.అయితే అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు మార్కెట్లో బుడొడ్లు బియ్యం ధర ఆకాశానికి ఎగుస్తుంది. నెల క్రితం వరకు కిలో రూ.32లు అమ్ముతున్న బొడోడ్లు నేడు రూ.44కి పెరిగింది.పంట చేతికొచ్చే వరకు ఈ ధర కిలో రూ.50కి చేరుతుందని వ్యాపారులు, మిల్లర్లు అంచనా వేస్తున్నారు.

# తిరుమల సమాచారం

## పుష్పయాగానికి నేడు అంకురార్పణ

- రేపు వెంకన్నకు విరులసేవ



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం మధ్యాహ్నం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవర్లకు పుష్పయాగ మహోత్సవం వేడుకగా నిర్వహించనున్నారు. ఇందుకు శుక్రవారం (నేడు)అంకురార్పణ చేపడతారు. సువాసనలు వెదజల్లే 17రకాల పుష్పాలు, 6రకాలపత్రాలతో ఉత్సవర్లకు పుష్పార్చన వేదమంత్రాలతో పుష్పార్చన చేస్తారు. ఏడుకొండలస్వామికి ఈ ఏడాది జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అర్చకుల వల్లగానీ, పరిచారకులు, భక్తుల వల్ల ఏదేని జరిగిన దోషాల నివారణకు పుష్పయాగం నిర్వహించడం సంప్రదాయం. 9వతేదీ ఉదయం సంపంగిప్రాకారంలోని కల్యాణమండపంలో ఉత్సవమూర్తులకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పట్టువస్త్రాభరణాలతో అలంకరించి పుష్పయాగం చేస్తారు. కల్యాణోత్సవం, ఊంజలసేవ, బ్రహ్మోత్సవం ఆర్జితసేవలు రద్దయ్యాయి.

## డంపింగ్‌యార్డు నిర్వహణతీరుపై ఛైర్మన్ బిఆర్‌నాయుడు వాకబు



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలక్షేత్రంలో రోజువారీగా సేకరిస్తున్న పలు రకాల తడి,పొడి చెత్త విభజన,వ్యర్థాల నిర్వహణ పక్కాగా ఉండాలని, దీనివల్ల ఎక్కడా అపరిశుభ్రత నెలకొనకూడదని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. కొండపై ప్రోగు చేస్తున్న చెత్తను తీసుకెళ్ళి కాకులకొండ వద్ద డంప్‌చేస్తున్న ప్రాంతాన్ని గురువారం ఉదయం జోరువానలోనూ ఆయన పరిశీలించారు. తనదైన శైలిలో ఛైర్మన్‌గా ఆయన పనితీరును మొదలుపెట్టారు. ఇక్కడ చెత్తసేకరించి చేర్చుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. దీనిద్వారా సేంద్రీయ ఎరువులు తయారీ గురించి సమాచారం సేకరించారు. ఇక్కడ పరిశుభ్రత, కార్మికుల ఆరోగ్యం గురించి వాకబు చేశారు.

## భక్తుల సేవకు పునరంకితం

- టిటిడి బోర్డు సభ్యులుగా సుచిత్ర ఎల్లా, భానుప్రకాష్‌రెడ్డి, కోటేశ్వరరావు ప్రమాణం



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవకులుగా సేవచేసే భాగ్యం కలగడం తమ అదృష్టంగా భావిస్తున్నామని టిటిడి బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, భానుప్రకాష్‌రెడ్డి, మునికోటేశ్వరరావుతెలిపారు. భక్తుల సేవకు పునరం కితం కావడం ఆనందంగా ఉందన్నారు. టిటిడి ధర్మకర్తలమండలి సభ్యులుగా నియమితులైన వీళ్ళు గురువారం ఉదయం ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనాంతరం బోర్డు సభ్యులకు ,కుటుంబసభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.

## శ్రీవారిసేవలో సుబుధేంద్రతీర్థస్వామి



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.తీర్థప్రసాదాలు అందజేశారు.

## 28నుండి పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**-27న అంకురార్పణ, డిసెంబర్ 2న గజవాహనం, 6న పంచమీతీర్థం**



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతిఅమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28వతేదీ నుండి డిసెంబర్ 6వరకు తొమ్మిదిరోజులు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 27వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ, 28వతేదీ గురువారం ధ్వజారోహణం, డిసెంబర్ 2న సోమవారం గజవాహనం, 3న మంగళవారం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా డిసెంబర్ 6వతేదీ శుక్రవారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం,డిప్యూటీ ఇఒ ప్రశాంతి ఏర్పాట్లు చేస్తున్నారు.

## అల్పపీడనం.. తిరుమలలో భారీ వర్షం

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి** : బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో గురువారం తిరుమలలో భారీ వర్షం కురిసింది. వాతావరణంలో మార్పుతో చల్లటి గాలులు వీస్తుండటంతో కురుస్తున్న వర్షం జోరుగా కురిసింది.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
"E" Procurement Notice No.28/VMC/CDB/2024-25,Dt.07-11-2024

BT, Toilets, Slab, Drain, BT, GI/ Water Supply , Bore well, Sewer network, repairs, Operation and Maintenance of greenary & works, While kerosene, Dog Kennels Dismantling of dilapidated buildings and clearing the debris (OPEN AUCTION). Invite Expression of interest for Recycle and Reuse of Treated Wastewater from Auto Nagar STP and other STPs to Auto Nagar industrial area/ Other industries/ Thermal Power Plants through public private Partnership (PPP) offline (Total 41 works)-Est.Amount 4554.90 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.
Offline tender can be seen @ http://www.ourvmc.org/engg/gentenders.asp

S/d-
For COMMISSIONER

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
"e" Procurement Tender Notice
No. 4/2024-25/CE/SE(P-II&WSM)/EE-(PD-I)/DB/GVMC. 07-11-2024
Number of works 02, Value of works Rs. 5.00 Crores
Tender Opening Dt. 08.11.2024, Closing Date. 22.11.2024
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE(PD-I), Cell No. 9848308824
For Commissioner

వార్త


మంచి పనులు చేసి అహంకారం పెంచుకున్న వాడికంటే పాపం చేసి పశ్చాత్తాపపడ్డ వాడు ముందుగా తరిస్తాడు.

-సిసిరో

# మరింత బలపడనున్న భారత్ బంధం!

అగ్రరాజ్యం అధ్యక్ష ఎన్నికల్లో అనూహ్య మెజార్టీతో గెలిచిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ భారత్‌పట్ల అనుసరించే వైఖరిపైనే ఇపుడు ఇరుదేశాల్లో విస్తృత చర్చనీయాంశం అయింది. మొత్తం 538 స్థానాల్లో 514 స్థానాలకు ప్రకటించిన ఫలితాల్లో ట్రంప్ 295స్థానాలు సాధించి మెజార్టీ మార్కును అధిగమించి దేశ అధ్యక్షుడిగా పాలన పగ్గాలుచేపట్టబోతున్నారు. మరో నాలుగు నెలల తర్వాత ఆయన శ్వేతసౌధంలోకి మళ్లీ అడుగుపెడుతున్న తరుణంలో ఇపుడు ప్రపంచదేశాలతో ఆయన దౌత్యసంబంధాలు ఎలా ఉంటాయన్న చర్చలు ఎక్కువ తెరపైకి వచ్చాయి. ప్రత్యేకించి భారత్‌తో ట్రంప్ అనుసరించే వైఖరిపైనే ఇపుడు ఎడతెగని చర్చలు జరుగుతున్నాయి. 2020లో భారత్‌పై సుంకాలపరంగా ట్రంప్ ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. ఈసారి ఎన్నికల్లో కూడా ట్రంప్ భారత్ విధించే సుంకాలపైనే గురిపెట్టి ప్రసంగించారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ 200శాతం సుంకాలు విధిస్తోందని, భారత్‌ను టాక్స్ కింగ్ అని అభివర్ణించారు. అలాగే అక్రమ వలసలపైనా ట్రంప్ ఉక్కుపాదం మోపుతానని ప్రతిజ్ఞచేసారు. ఎన్నికల ప్రచారంలో ట్రంప్ చేసిన ప్రసంగాలు, చేసిన ప్రకటనలను బట్టిచూస్తే ఆయన వైఖరి ఎలా మారుతుందన్నది అంతుబట్టకుండా ఉంది. అమెరికాలోకి ఇతర దేశాలనుంచి వస్తున్న వలసలకు ట్రంప్ ముందు నుంచీ వ్యతిరేకమే. ఇందుకోసం ప్రత్యేకించి అమెరికా మెక్సికో సరిహద్దుల్లో గోడను కూడా నిర్మించారు. ఈ గోడనిర్మాణానికి అయ్యే ఖర్చును కూడా మెక్సికో నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపైనే సుంకాలు విధించి భర్తీ చేస్తామని చెప్పారు. ప్రతిఏటా అమెరికా ఇచ్చే హెచ్‌వన్‌బి వీసాలపరంగా చూస్తే భారతీయులే ఎక్కువ వీసాలు పొందుతున్నారు. అంతేకాకుండా ట్రంప్ తాను అధికారంలోకి వస్తే ఈ అధిక సుంకాలు, హెచ్‌వన్‌బీ వీసాల హేతుబద్ధీకరణ అమలుచేస్తామని ప్రకటించారు. అదే జరిగితే ముందు ప్రభావం పడేది కేవలం భారతీయుల పైనే అని నిష్కర్షగా చెప్పవచ్చు. అయితే ప్రధాని మోడీ తనకు మంచి మిత్రుడని, భారత్‌తో అమెరికాకు విడదీయ లేని వ్యూహాత్మక బంధం ఉందంటూ చెప్పుకొచ్చారు. ట్రంప్ తన ఎన్నికల ప్రచారం చివరి రోజుల్లో భారతీయులపైనా, ప్రధాని మోడీపైనా విమర్శలతో ధ్వజమెత్తారు. ట్యారిఫ్‌లు, వ్యాపార విధానాలు వారు మార్చుకుంటే అది కేవలం భారత్ కోసం చేసేది కాదని అన్ని దేశాలపైనా ఉంటుందని కొందరు చెపుతు న్నారు. గతంలో ట్రంప్ కార్యవర్గమే భారత్‌కు జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్‌ప్రిఫరెన్సెస్‌ను రద్దుచేసిన సంగతి ఇప్పటికీ భారత్‌కు గుర్తుండే ఉంటుంది. ఇక ప్రధానంగా వలసలను కట్టడిచేస్తానన్న ట్రంప్ ప్రతిజ్ఞ కూడా ప్రవాసులపై ప్రభావం ఉంటుందని అంచనా. అమెరికా గడ్డపై జన్మిస్తే అమెరికా పౌరసత్వం ఇచ్చే విధానాన్ని ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ వ్యవస్థను మార్చాలని భావించినా అక్కడి రాజ్యాంగ సవరణ తప్పనిసరి అవుతుంది. అలాగే కొన్ని ఇస్లామిక్ దేశాలపై ట్రంప్ హయాంలో ఆంక్షలు కూడా ప్రకటించారు. ఈ దేశాల నుంచి వలసలకు ట్రంప్ పూర్తిగా వ్యతిరేకంగా వ్యవహరించారు. మొత్తంగా చూస్తే ట్రంప్ హయాంలో ఇకపై చట్టబద్ధంగా కూడా ఎక్కువ మందిని అమెరికాలోకి అనుమతించకపోవచ్చని విదేశాంగ నిపుణులు అంచనాలు ఉన్నాయి. వీటితోపాటుగానే గర్భస్రావాలపై మహిళలకు హక్కులపైనా ట్రంప్ వ్యతిరేకించారు. మహిళల పునరుత్పత్తి హక్కులను తీవ్రంగా వ్యతిరేకించారు. గర్భం తొలగించుకునేందుకు మహిళలకు ఉన్న హక్కును అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పు తమవల్లనే సాధ్యమయిందన్నారు. అయితే ఈసారి ట్రంప్ మహిళల గర్భస్రావ హక్కుల విషయంలో జోక్యంచేసుకోకపోవచ్చని అంటే మహిళలకు స్వేచ్ఛనిచ్చే అవకాశం ఎక్కువ ఉంటుందనే భావించవచ్చు. అయితే భారతీయులపట్ల ట్రంప్‌వ్యతిరేక ధృక్పథాన్ని తగ్గించుకోవచ్చనే ఆలోచనలు కూడా వస్తున్నాయి. ఎందుకంటే ప్రతినిధుల సభకు ఈసారి ఏకంగా ఆరుగురు సభ్యులు ఎన్నికయ్యారు. గత కాంగ్రెస్‌లో ఐదుగురుంటే ఈసారి మరొకరు పెరిగారు. భారత్‌లో జరిగే వాణిజ్య, దౌత్య సంబంధాలతోపాటు వీసాల జారీపైనే ఇపుడు ఎక్కువ మందిలో ఆసక్తినెలకొంది. ఇక వాణిజ్యపరంగా ఉభయ దేశాలు కూడా కీలకమే. భారత్‌దేశ మొదటి పది వాణిజ్య భాగస్వామ్య దేశాల్లో అమెరికా ముందువరుసలో ఉంది. దిగుమతులకంటే అమెరికాకు చేసే ఎగుమతులే ఎక్కువగా ఉంటాయి. అమెరికాతో భారత్‌కు వాణిజ్యపరంగా మిగులుతోనే ఉంది. ఇపుడు మోడీ తనకు అత్యంత ఆప్తుడని, మంచి మిత్రుడని ప్రశంసలు కురిపించిన ట్రంప్ ఇపుడు భారత్‌పట్ల అనుసరించే విధివిధానాలు ఎలా ఉంటాయన్నదే అంతుబట్టకుండా ఉంది. అయితే భారత్‌తో కయ్యం కంటే మిత్రబంధానికే ట్రంప్ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని మాత్రం నిష్కర్షగా చెప్పవచ్చు. మొదటిసారి అధ్యక్షుడుగా ఉన్న కాలంలో తలెత్తిన లోపాలు సవరించుకుంటూ ముందుకువెళితే ట్రంప్‌కు పాలనాపరంగా ఎదురే ఉండదన్న భావన అటు అమెరికన్లు, ఇటు ప్రవాసుల్లోను వ్యక్తం అవుతోంది. సుంకాలు, వాణిజ్యం వంటి వాటితో విభేదాలు మళ్లీ పొడసూపితే వివాదాలు మళ్లీ తప్పవన్న సంకేతాలు వస్తున్నాయి. రష్యా చైనాలపట్ల అనుసరించే వైఖరికంటే ఇపుడు ట్రంప్ భారత్‌పట్ల అనుసరించనున్న వైఖరిపై అందరికీ ఉత్కంఠగా ఉంది. శ్వేతసౌధంలోబాధ్యతలు స్వీకరించనున్న ట్రంప్ దౌత్యవిధానాలపై ఎక్కువ ఫోకస్ పెడతారన్నది మాత్రం నిర్వివాదాంశం.

పుస్తకం విలువ దాని ఖరీదుతో వెలకట్టకండి. ఆ పుస్తకం ఇచ్చే అపార విజ్ఞానంతో వెలకట్టండి.



ఆస్కార్‌వైల్డ్

ప్రపంచాన్ని జయించిన వాడికంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## ట్రంప్ విజయం మనకు మంచిదే

అమెరికా అధ్యక్ష పీఠానికి జరిగిన ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో భారతీయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి అత్యధిక మంది ప్రవాస భారతీయులు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ నకు మద్దతు పలికారు. ఆయనకు మద్దతుగా పెద్ద ఎత్తున విరాళాలు అందించడమే కాకఎన్నికల ప్రచారంలోనూ పాల్గొన్నారు. ట్రంప్ రాకతో భారత్, అమెరికాల మధ్య సంబంధాలు బలోపేతంఅవుతాయి. ట్రంప్ గెలుపును అక్కడే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు స్వాగతిస్తున్నారు. కఠినమైన వీసా నిబంధనలతీసుకువచ్చి, వలసదారులను కట్టడిచేసినా భారతీయులపై ఆప్రభావం ఉండకపోవచ్చు. నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఇదివరకు ట్రంప్, మోడీ స్నేహం సత్ఫలితాలను ఇచ్చింది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## నాయకుల్లో మార్పులు రావాలి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేరస్తులకు కులం, మతం ఏమిటి? నేరస్తులను కాపాడడానికి కులం మతంఎందుకు? నేరంచేసినట్టు ఎఫ్ఐఆర్ ఉంటే హోంశాఖ తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారే ఆ పనిచేయాలని, చట్టం తన పని తాను చేసుకోవాలని, నేరస్తుల్ని శిక్షించడానికి భయపడితే హోమ్ శాఖను తానే తీసుకుంటానని చెప్పడం చాలా ఆనందంగా అనిపించింది. నేటి తరం రాజకీయ నాయకులుఉద్యోగులచే తప్పుడుపనులు చేయించి తమ చేతికి మట్టి అంటకుండా చూసుకుంటూ ఉన్నారు. కొంతమంది ఆవేశంగల ఉద్యోగులు రాజకీయ నాయకులకు బాగా చేరువైతే, వారిని ఉపయోగించుకొని వారి ఉద్యోగాలు ఊడిపోయేలా రాజకీయ నాయకులు ప్రవర్తిస్తూ ఉన్నారు.

-వీరగంట భాస్కర్ రావు బొబ్బిలి

## మాటే మంత్రం

మనం ఏ రంగంలో ఉన్నా మన విలువ తెలుపేది మన మాట. మాట ఎదుటి వారిని వెంటనే గాయపర్చగలదు ఆకట్టుకోగలదు. మాటలతో యుద్ధాలుజరిగాయి. మాటల వల్ల యుద్ధం ఆపవచ్చు. గోడకు కొట్టిన మేకు బలంగా దిగినట్టే ఇతరులను మనం అనే పౌరుష పదాలు కూడా అంతే బలంగా తాకుతాయి. వారి మనసులను గాయపరుస్తాయి. మాటకు విలువ మౌనం పెంచుతుంది.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

## జగన్ మైండ్‌సెట్ మారాలి!

అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత, పోయిన తర్వాత కూడా పలువురు వైకాపా కార్యకర్తలు సోషల్ మీడియాలో అసభ్యకర, అభ్యంతరకర పోస్టులు పెడుతున్నారు. రాజకీయ, విధానపరమైన అంశాలపై విమర్శలు చేస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ ప్రత్యర్థి రాజకీయ పార్టీల నేతల పైనా, వారి కుటుంబసభ్యులపైనా సభ్యసమాజం తలదించుకునేలా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. చివరికి, జగన్ మోహన్ రెడ్డి తల్లి, చెల్లిని కూడా వీళ్లువదలడంలేదు. ఈ నేపథ్యంలో వస్తున్న ఫిర్యాదులపై, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటుంటే జగన్ మోహన్ రెడ్డి భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు భంగం కలుగుతుందని వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. అధికారంలో ఉండగా చట్టసభల్లో, బయట వైకాపా నేతలు వాడిన భాష, ఆ నేతలను జగన్ ప్రోత్సహించిన వైనాలు ప్రజలు మరిచిపోలేదు. ఇవే పోకడలు కొనసాగితే త్వరలో వైకాపా కనుమరుగైపోవడం ఖాయం!

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ఆశలు అడియాశలేనా?

అధిక పింఛన్లు పొందేందుకు పదవీవిరమణ చేసిన ఉద్యోగులు ప్రస్తుతం సర్వీసులో ఉన్నవారు తమ తమ యాజమాన్యంతో కలిసి ఉమ్మడి ఆప్షన్ ఇచ్చి ఇప్పటికే రెండు సంవత్సరాలు పూర్తి అయి నప్పటికీ ఇ.పి.ఎఫ్.వో వారి నుండి వారికి ఎంత అధిక పింఛను వస్తుంది అనే విషయం వెల్లడించటం లేదు. ఉద్యోగుల పింఛను (సవరణ) పథకం 2014 పై సుప్రీంకోర్టు, నవంబర్ 04, 2022 ఈ పథకంలోని పలు నిబంధనలు చట్టబద్ధమైనవేనని, అవిచెల్లుబాటు అవుతాయని కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం, కేంద్ర కార్మిక శాఖకు దిశానిర్దేశం చేసి తగు చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## బోనస్ ఇవ్వాలి

వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్‌సీజన్‌లో రైతులు పండించిన పంట వరి ఇప్పటికే కళ్లాల్లోపోసుకొని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎదురు చూస్తున్నారు. వ్యవసాయ అధికారులు ప్రభుత్వందృష్టికి తీసుకుపోవాలి. అక్కడక్కడా చిరు జల్లులు పడుతున్న తేమ శాతంతో రంగు మారిన ప్రతిగింజను గిట్టుబాటు ధరకుప్రభుత్వమే కొనుగోలు చేయాలి ఇచ్చిన హామీ ఐదు వందల బోనస్ ఇవ్వాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కఠిన శిక్షలుంటేనే కల్తీని అరికట్టగలం!

**మోమోస్ తిని మహిళ మృతి చెందిన తర్వాత మయోజీన్ తో ఫుడ్ పాయిజన్ అయినట్లు భావించి రాష్ట్ర ప్రభుత్వం మయోనీజ్ వినియోగంపై ఏడాదిపాటు నిషేధం విధించింది. అంతేకాకుండా మంత్రిదామోదర రాజనర్సింహ వరుస సమీక్షలు నిర్వహిస్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీల పనితీరుపై ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి కలెక్టరేట్లలోనే ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మరిన్ని మొబైల్ టెస్టింగ్ ల్యాబ్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నది. అంతేకాకుండా హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చే ఆలోచనలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తు న్నది. అయితే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా కఠిన చర్యలు లేకుంటే మాత్రం హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకుల్లో మార్పు రాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.**



ఫిరోజ్ ఖాన్

ఇటీవల నిర్మల్‌లోని ఓ హోటల్‌లో నాన్ వెజ్ తిన్న యువతి ఫుడ్ పాయిజన్ అయి మృతి చెందింది. హైదరాబాద్‌లో మోమోస్ తిని మరో మహిళ తనువు చాలించింది. కాగజ్ నగర్‌లోని మరో హోటల్‌లో చికెన్ మండీ తిన్న పలువురు తీవ్ర కడుపు, తల నొప్పి, వాంతులతో ఆస్పత్రిలో చేరారు. ఇలాంటి ఘటనలు ప్రతి రోజు రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. అయినా వీటిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలతో ఫుడ్ బిజినెస్ చేసి వారి ఇష్టారాజ్యం కొనసాగుతున్నది. వారం, రెండు వారాల పాటు ఆ హోటల్‌ను మూసివేసి ఆ తర్వాత మళ్లీ ప్రారంభించుకోవడం కామన్ అయిపోయింది. చేసిన తప్పునకు అనుగుణంగా కఠిన శిక్షలు ఉంటే తప్పా ఈ ఘటనలు ఆగవనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. హోటళ్లు, ఫుట్ పాత్‌లపై నోరూరించే, ఘుమఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉన్నాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీమళ్లీ నూనెలో వేయించి వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగుచూశాయి. నాసిరకం నూనెలు, అనుమతిలేని రంగులు మితిమీరి వాడుతున్నారు. కలుషిత ఆహారం కారణంగా ప్రతి రోజు ఎంతో మంది తీవ్ర అనారోగ్యం బారినపడుతున్నారు. పరిస్థితి చేయిదాటి ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు సైతం ఉన్నాయి. కలుషిత, కల్తీ ఆహారం వల్ల అతిసారం నుంచి క్యాన్సర్ల వరకుదాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10కోట్ల మంది వివిధ వ్యాధులతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. గత కొన్ని నెలలుగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వందలాది హోటళ్లపై అధికారులు వరుస దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన, బూజుపట్టిన మాంసం, నెలల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, నిషేధిత రంగుల వాడకాన్నిగుర్తించారు. వంటశాలల్లో అపరిశుభ్ర వాతావరణం, చచ్చిన బొద్దింకలు దర్శనమిచ్చాయి. పురుగులు పట్టిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కల్తీ మసాలాలు, మళ్లీ మళ్లీ కాచి వాడుతున్న



నూనెలు, అపరిశుభ్రమైన వంటశాలలు ఉన్నట్లు నిర్ధారించారు. పదుల సంఖ్యలో హోటళ్లపై కేసులు నమోదు చేశారు. కఠిన శిక్షలు అమలైతేనే ఫలితం వంట నూనెల నియంత్రణ చట్టం 1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం 1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం 1992, వంటివి క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థాలు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం 1954 కఠిన శిక్షలను నిర్దేశించింది. ఆహార, పానియాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలలు తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు నిత్యం తనిఖీలు చేస్తూ కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫుడ్‌సేఫ్టీ యాక్ట్ ప్రకారం నాసిరకం (సబ్ స్టాండర్డ్) ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ వద్ద నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయటపడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేళ్ల జైలుశిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేండ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. అయితే, కేసులు నిరూపితమై శిక్షలు పడ్డ ఘటనలు వేళ్లమీదే లెక్కపెట్టొచ్చు. అయితే పూర్తి స్థాయిలో కఠిన శిక్షలు అమలైతేనే హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్ సైడ్‌ఫుడ్ బిజినెస్‌లో కల్తీ కాకుండా అరికట్టగలమనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నది. కల్తీ ఆహారం తిని ఎవరైనా మరణిస్తే వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జీవితఖైదు విధించే అంశాన్నీ ప్రభుత్వాలు పరిశీలించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. కల్తీ ఆహారానికి సంపంధించి వరుస ఘటనలు వెలుగుచూస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చినట్లు కనిపిస్తున్నది. మోమోస్ తిని మహిళ మృతి చెందిన తర్వాత మయోజీన్‌తో ఫుడ్ పాయిజన్ అయినట్లు భావించి రాష్ట్ర ప్రభుత్వం మయోనీజ్ వినియోగంపై ఏడాదిపాటు నిషేధం విధించింది. అంతేకాకుండా మంత్రిదామోదర రాజనర్సింహ వరుస సమీక్షలు నిర్వహిస్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీల పనితీరుపై ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి కలెక్టరేట్లలోనే ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మరిన్ని మొబైల్ టెస్టింగ్ ల్యాబ్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నది. అంతేకాకుండా హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చే ఆలోచనలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా కఠిన చర్యలు లేకుంటే మాత్రం హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకుల్లో మార్పు రాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ●

# మౌలిక సదుపాయాల కల్పనే పట్టణ ప్రణాళిక లక్ష్యం

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా పట్టణ ప్రణాళిక ప్రాముఖ్యతను గుర్తించి, పట్టణాలను స్థిరంగా అభివృద్ధి చేసే దిశగా ప్రతి సంవత్సరం నవంబర్ 8న జరుపుకుంటారు. ఈ రోజు, పట్టణ ప్రణాళికలో పాల్గొనే ప్రణాళిక దారులు, ప్రభుత్వాలు, పౌరులు, పర్యావరణ కార్యకర్తలు వంటి వర్గాలు పట్టణాలను మరింత ఆరోగ్యకరమైన, సుస్థిరమైన, ఆర్థికంగా బలమైనప్రదేశాలుగా మార్చాలన్న లక్ష్యాన్ని ప్రోత్సహిస్తాయి. పట్టణ ప్రణాళిక ఒక సమగ్ర, సుస్థిర అభివృద్ధి విధానంగా గుర్తించబడుతుంది, ఇది పట్టణాలు, నగరాల భవిష్యత్తు అభివృద్ధికి మార్గదర్శకత ఇవ్వడమే కాకుండా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో భూమి వినియోగం, రవాణా, మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆర్థికాభివృద్ధి వంటి అంశాలు ప్రధానంగా ఉంటాయి. సరైన ప్రణాళిక ద్వారా అన్నివర్గాల ప్రజలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన, జీవన స్థలాలను అందించవచ్చు. పట్టణ ప్రణాళిక దారులు అనేక అంశాలను సమన్వయంగా పరిగణలోకి తీసుకుంటారు. జనాభా పెరుగుదల, వాతావరణ మార్పులు, సౌకర్యాల అభివృద్ధి, రవాణా సౌలభ్యం వంటి విషయాలు పట్టణ ప్రణాళికలో ప్రాధాన్యతను పొందుతాయి. ప్రపంచ వ్యాప్తంగా పట్టణీకరణ వేగంగా జరుగుతోంది. దీనికి అనుగుణంగా పట్టణాలను సుస్థిరంగా అభివృద్ధి చేయడం అత్యవసరం. నిర్దిష్ట ప్రణాళిక ద్వారా





నివాస అవసరాలు, రవాణా, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలు సమర్థవంతంగా నిర్వహించవచ్చు. దీనివల్ల పట్టణాలు నియంత్రిత మార్గంలో అభివృద్ధి చెందుతాయి. పట్టణ ప్రణాళిక అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడంలో సహాయపడుతుంది. సదుపాయాలు, విద్య, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సంరక్షణ వంటి సేవలు అందుబాటులో ఉండేలా చేస్తుంది. సరైన పట్టణ ప్రణాళికతో సామాజిక సమానత్వం పెంపొందించడం సాధ్యమవుతుంది. పట్టణ ప్రణాళిక పర్యావరణాన్ని రక్షించే విధానాలను ప్రోత్సహిస్తుంది. సరైన ప్రణాళిక ద్వారా ప్రకృతి వనరులను సంరక్షించడం, కాలుష్యాన్ని తగ్గించడం, గ్రీన్ స్పేస్‌ల అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు అమలు చేయవచ్చు. ఇది శాశ్వత వనరుల వినియోగాన్ని పరిమితం చేయడంలో కూడా సహాయ పడుతుంది. పట్టణ ప్రణాళిక ఆర్థికాభివృద్ధికి పునాది వేస్తుంది. పెట్టుబడులను ఆకర్షించడం, నూతన ఉద్యోగాలను సృష్టించడం, వ్యాపార అభివృద్ధి అవకాశాలను పెంచడం వంటి అంశాలను పట్టణ ప్రణాళికలో పరిగణలోకి తీసుకుంటారు. ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవం మన పట్టణాల భవిష్యత్తు గురించి ఆలోచించడానికి, వాటిని మరింత మెరుగైన ప్రదేశాలుగా తీర్చిదిద్దే దిశగా ప్రయత్నాలు చేయడానికి అన్ని వర్గాలకు విలువైన అవకాశాన్ని ఇస్తుంది. పట్టణ ప్రణాళిక దారులు, ప్రభుత్వాలు, పౌరులు, సంబంధిత వర్గాలు కలిసి పనిచేస్తే సురక్షితమైన, ఆరోగ్యకరమైన, జీవించడానికి అనువైన పట్టణాలను సాధించడం సాధ్యమవుతుంది. ●

# ఉచితాల మాటున హక్కులు కోల్పోతున్న ప్రజలు

కైలసాని శివప్రసాద్

ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఇస్తున్న ఉచిత హామీలకు అడ్డూ అదుపు లేకుండాపోతుంది. ప్రాంతీయ పార్టీలు, జాతీయ పార్టీలు పోటీలుపడి మరీ ఉచిత హామీలు ఇస్తూఉండడం గమనార్హం. ఈ ఉచిత హామీలకు ప్రామాణికం, ప్రణాళిక ఏమీ ఉండదు. తాము ఇచ్చే ఉచితహామీలు ప్రజలకు ఎంతవరకు అవసరం? ఆ హామీలు ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడతాయి? ఆ హామీలను తాము ఎంతవరకు నెరవేరుస్తాం? తాము ఈ ఎన్నికల్లో ఇచ్చే హామీల వలన అధికారంలోకి వచ్చిన ఒకవేళ ఆ హామీలు నెరవేర్చకుంటే రేపటి ఎన్నికల్లో తమ పార్టీ భవిష్యత్తు ఏంది? అనే విషయాలను రాజకీయ పార్టీలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఏమి హామీలు ఇస్తే ప్రజలు ఈ ఎన్నికల్లో ఓట్ల వర్షం కురిపించి తమ పార్టీకి అధికారాన్ని కట్టబెడతారు? అనే విషయాన్ని మాత్రమే రాజకీయ పార్టీలు విచిత్రమైన వైఖరి అవలంభిస్తున్నాయి. అమలుకు వీలుకాని తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, లక్షల కోట్లు అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీపిస్తుంది అని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఒక్కటి నెరవేర్చలేదని అధికార పార్టీపై ప్రతిపక్ష పార్టీలు విమర్శనాస్త్రాలు సంధిస్తాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అవే ప్రతిపక్ష పార్టీలు గతంలో వల్లమాలిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పార్టీని మించి రెట్టింపు స్థాయిలో రాష్ట్ర ఖజానా ప్రకారం ఏమాత్రం అమలు చేసే అవకాశం లేని హామీలు ఇస్తూ ఉంటాయి. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలు ఇచ్చే హామీల వలన ఒకవేళ అధికారంలోకి వస్తే యుద్ధ ప్రాతిపదికన రెండు సులభతరమైన హామీలు అమలు చేస్తాయి. తమ పార్టీ ఇచ్చిన హామీల అమలు పట్ల ఉన్న చిత్తశుద్ధికి చిహ్నంగా అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన హామీలు సమాజానికి చూపిస్తూ కాలయాపన చేసేందుకు ప్రయత్నిస్తుంటాయి. హామీల అమలులోని వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలపై ఎదురుదాడిచేసి గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన, అప్పుల కుప్పతో కూడిన ఖాళీ ఖజానా వలనే తాము ఇచ్చిన హామీల అమలులో ఆలస్యం అవుతుందని చెప్పడం అధికారంలో ఉన్న పార్టీలకు పరిపాటిగా మారింది. హామీల అమలులో జరుగుతున్న కాలయాపనపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్షపార్టీలతో పాటు ప్రజలు కూడా గొంతు కలిపే పరిస్థితి వస్తే ప్రజలకు సంబంధం లేని, అవసరం లేని విషయాలను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని ఆ విషయాలవైపు మరలించేందుకు అధికారంలోని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్నపార్టీలు గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని అప్పులమయం చేస్తున్నాయని అప్పట్లో అధికారంలో ఉన్న పార్టీలపై విరుచుకుపడుతూ ఎన్నికలు సమీపిస్తేనే ఆ పార్టీలే గతంలో తాము అధికార పార్టీలపై చేసిన విమర్శలను విస్మరించి, రాష్ట్ర ఖజానాను ఏమాత్రం పట్టించుకోకుండా తమ హామీలతో ప్రజలకు అనేక ఆశలు కల్పిస్తున్నాయి. ఈ పరిణామం నిశితంగా పరిశీలిస్తే ప్రజలను అమాయకులుగా భావించి ఉచిత హామీలతో సులభంగా మోసగించేందుకు ప్రయత్నిస్తుండటంతో పాటు, పేద, మధ్యతరగతి ప్రజల ఓట్లను గంపగుత్తుగా కొనాలని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తూ ఉంది. ఈ ఉచిత హామీల మాయలోపడి ప్రజలు తమ ప్రాథమిక హక్కులతో పాటు సర్వహక్కులు కోల్పోతున్నారు. తమ హక్కులు విస్మరించి అనవసరమైన ఉచితాలకు, ఓటుకు నోటుకు ఆకర్షితులు అవుతున్న ప్రజలకు, ప్రభుత్వాలు, పాలకులు చేసే తప్పులు ప్రశ్నించేహక్కు హరించిపోతూ ఉంది. పరవ్యసానంగా పాలకులు చేసేది, ఇచ్చేదే మహాప్రసాదంగా భావించాల్సి న పరిస్థితి ప్రజలకు ఏర్ప



డింది. పాలకులు, ప్రజాప్రతినిధులు చేసే అవినీతి పట్ల కూడా ప్రజలు చూసి చూడనట్లు వ్యవహరించే పరిస్థితి నేడు ఆవిర్భవించింది. ప్రభుత్వ విధులు ఏమిటి? ప్రభుత్వం నుంచి తమకు ఏమికావాలి? అనే ఆలోచనలను తమకు కలగనీయకుండా ఉచిత హామీలు పైచేయి సాధిస్తున్నాయనే విషయాన్ని ప్రజలు గ్రహించాలి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి దిక్కుతోచని పరిస్థితిలోకి వెళ్లిన ప్రజలు, అన్నదాతలకు, నేతన్నలకు, వృద్ధులకు, వికలాంగులకు కచ్చితంగా ప్రభుత్వాలు ఆసరాగా నిలబడవలసిందే. అదేవిధంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందించడంతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అదే సమయంలో వాటిని ప్రభుత్వాల నుంచి చేయించుకోవలసిన రెట్టింపు బాధ్యత ప్రజలపై ఉందనేదీ నిర్వివాదాంశం. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి కాలానికి తగిన నాణ్యమైన విద్య ప్రభుత్వాలు ఉచితంగా ఇచ్చి ఉంటే ప్రజలకు అమ్మఒడి, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి పథకాలు అవసరమా? స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశవ్యాప్తంగా ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను సకల సౌకర్యాలతో అభివృద్ధిపరిచి ఉంటే ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు అవసరం వచ్చేదా? ప్రతిసంవత్సరం వేలాది కోట్ల రూపాయల ప్రజల సొమ్ము ఆరోగ్యశ్రీ పథకం కొరకు కార్పొరేట్ వైద్యశాలలకు ఇవ్వవలసిన అవసరం ఉండేదా? గ్రామ, మండల స్థాయి వరకు కార్పొరేట్ పాఠశాలలు, మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు విస్తరించేవా? రెండుతెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ విద్యా వ్యవస్థలో అసమంజసమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా గత ప్రభుత్వాలు అమలు చేసిన విద్యా విధానాన్ని మార్చేందుకు ప్రస్తుత ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ పరిణామాల వలన నిర్దిష్టమైన, శాశ్వతమైన విద్యా విధానం లేక రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీవన మనుగడకు, అభివృద్ధికి, సమాజాభివృద్ధికి అత్యంత ప్రధానమైన విద్య పట్ల కూడా ప్రభుత్వాలు అనాలోచితంగా వ్యవహరించడం, దానిని ప్రజలు ప్రశ్నించకపోవడం శోచనీయం. పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు, ఆదాయ వనరులు ఏమాత్రం అభివృద్ధి చెందకుండానే ఇటీవల పెట్రోల్, గ్యాస్, నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఆర్‌టి.సి ఛార్జీలు అమాంతం ఆకాశాన్నంటుతున్నాయి. ప్రభుత్వ గణాంకాలు మాత్రం రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రజల ఆదాయం పెరిగి గణనీయంగా పేదరికం తగ్గినట్లు తెలియచేస్తుంటాయి. నిజంగా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితే ఉంటే తమ పిల్లలను చదివించుకునేందుకు అనారోగ్యం కలిగితే సరైన వైద్యం చేయించుకునేందుకు ప్రజలెందుకు అప్పుల పాలవుతున్నారు? ఉద్యోగ, ఉపాధి అవకాశాల కొరకు యువత, నిరుద్యోగులు అయిన వారందరినీ వదలి సుదూర ప్రాంతాలకు, ఇతర దేశాలకు ఎందుకు వలసపోతారు? దేశానికి స్వీయ పాలన ప్రారంభై ఎనిమిది దశాబ్దాలు పూర్తి కావస్తున్నా కోట్లాది మంది ప్రజలు ఇంకా కూడు, గూడు, విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి కొరకు అష్టకష్టాలు అనుభవిస్తున్నారంటే దానికి కారణం ఎవరు? ఏమిటి? పాలకుల వైఫల్యాలా? ప్రజలలో చైతన్యం కొరవడిన ఉదాసీనతా? ప్రజలకు ఉచితంగా ఇచ్చే ప్రతి రూపాయి ప్రభుత్వాలు పన్నులు పెంచడం, ఛార్జీలు పెంచడం వంటి అనేక రూపాయలలో తమ నుంచే లాగుతాయి అనే విషయాన్ని ప్రజలు గ్రహించాలి. ప్రభుత్వాలు ఉచితాల రూపంలో ఇచ్చేవి ప్రజలకు తాత్కాలిక ఉపశమనంమాత్రమే కలుగచేస్తాయి. ఉచితాల వలన పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రణామాలు ఏమాత్రం పెరగవు. ప్రజల జీవితాలలో నామమాత్ర అభివృద్ధి కూడా కనిపించదు. ప్రణాళికాబద్ధమైన దీర్ఘకాలిక, శాశ్వత పథకాలు ప్రయోజనాలు ప్రభుత్వాలు కల్పించినప్పుడే ప్రజల జీవనప్రమాణాలు పెరగడంతోపాటు వారి జీవితాలలో అభివృద్ధి కనిపిస్తుంది. అదే సమయంలో ఈవిషయాన్ని గ్రహించి తమ హక్కులు గుర్తెరిగి ప్రభుత్వం నుండి వీటిని సాధించుకుని తమ జీవితాలను బాగు చేసుకోవలసిన బాధ్యతప్రజలపైకూడా ఉందనేది నిర్వివాదాంశం. ●



# భారత్‌పై మరోసారి కెనడా అక్కసు

## జైశంకర్ ప్రసంగం ప్రసారం చేసిన టివిపై నిషేధం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** భారత్‌పై మరోసారి కెనడా తన కక్షపూరిత వైఖరిని ప్రదర్శించింది. ఆస్ట్రేలియాలో భారత విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ సమావేశం ప్రసారంచేసిన అక్కడి ఒక మీడియా సంస్థపై నిషేధం విధించింది. గంటల వ్యవధిలోనే ఈ నిర్ణయం తీసుకుంది. దీనిపై భారత్ ఘాటుగా స్పందించింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న జైశంకర్ ఆదేశ విదేశాంగమంత్రి పెన్నీ వాంగ్‌తో సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కెనడాలో ఆలయంపై దాడిఘటనపై జైశంకర్‌మాట్లాడుతూ ట్రూడో సర్కారుతీరుపై విరుచుకుపడ్డారు. ఈ సమావేశాన్ని ఆస్ట్రేలియా టుడే అనేటివి ప్రసారంచేసింది. దీనితో కెనడా నిషేధం విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆస్ట్రేలియా మీడియాపై కెనడా చర్యలు ఆశ్చర్యంగా ఉన్నాయని గంటల వ్యవధిలోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దారుణమని భావప్రకటనా స్వేచ్ఛపై ఆదేశానికి ఉన్న కపటనీతిని ఇది ఎత్తిచూపుతోందని, కెనడా గురించి ఎస్ జైశంకర్ మూడుప్రధాన విషయాలు మాట్లాడారని వాస్తవాలను జీర్ణించుకోలేని ఆదేశం ఇలాంటి చర్యలకు ఉపక్రమించిందని భారత విదేశాంగ ప్రతినిధి రణదీర్‌జైస్వాల్ పేర్కొన్నారు.

# కాలుష్యంపై జరిమానాలు రెట్టింపుచేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** ఢిల్లీలో వాయుకాలుష్యాన్ని కట్టడిచేయడానికి కేంద్రంమరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతులు తమ పంట వ్యర్థాలను దహనంచేస్తే అత్యధికంగా రూ.30వేల వరకూ జరిమానా విధించాలని నిర్ణయించింది. దేశరాజధాని ఢిల్లీలో వాయు నాణ్యతను పెంచేందుకే ఈనిర్ణయం తీసుకుంది. తక్షణం అమలుకు వచ్చిన ఈకొత్త నిబంధనలప్రకారం రెండెకరాల కంటే తక్కువభూమి ఉన్న రైతు వ్యర్థాలను దహనంచేస్తేరూ.5 వేలు జరిమానా చెల్లించాలి. అదే 2-5 ఎకరాలమధ్యలోని వారు అయితే రూ.10వేలు అంతకంటే ఎక్కువభూమి ఉంటే రూ.30వేలు జరిమానావేస్తారు. ఈ సరికొత్త నిబంధనలు ది కమిషన్ ఆఫ్ ఎయిర్‌క్వాలిటీ మేనేజ్‌మెంట్ చట్టం 2021లోభాగంగా అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. గతనెల చివరిలో ఢిల్లీలో కాలుష్యంపై సుప్రీంకోర్టు విచారణజరిపింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీరును తప్పుపట్టింది. పర్యావరణ పరిరక్షణకు కేంద్రం పదునులేని చట్టాలుచేస్తోందని వ్యాఖ్యానించింది. అసలు ఈ చట్టాలను అమలుచేయడానికి అధికారులను నియమించడంలేదని తప్పుపట్టింది. ఈ సందర్భంగా అదనపు సొలిసిటర్‌జనరల్ ఐశ్వర్యాభాటి స్పందిస్తూ పార్యవరణ చట్టాల్లో జరిమానాలను బలంగా అమలుచేస్తామని న్యాయస్థానానికి చెప్పారు. నిబంధనలను మరో పదిరోజుల్లో కఠినతరం చేస్తామని హామీ ఇచ్చారు. కొన్నాళ్లుగా ఢిల్లీచుట్టుపక్కల గాలి నాణ్యత ఘోరంగా మారింది. ఇక్కడ వాయునాణ్యతసూచీ 356కి చేరింది. దీనితోకేంద్రం అప్రమత్తం అయి జరిమానాలను కొన్నిరెట్లు పెంచుతూ ఆదేశాలు జారీచేసింది.

### కెనడాలో ఆలయంపై దాడి నేపథ్యం


# కాన్సులర్ క్యాంప్‌లను రద్దు చేసిన భారత్!

**న్యూఢిల్లీ, నవంబరు 7:** భారత్, కెనడాల మధ్య దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్న వేళ ఇటీవల అక్కడి ఆలయంపై దాడి జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో భారత్ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. భద్రతా కారణాల రీత్యా ఆ దేశంలో కాన్సులర్ క్యాంప్‌లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు టొరంటోని భారత కాన్సులేట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. కమ్యూనిటీ క్యాంప్ నిర్వహణకు కనీస భద్రత కల్పించలేమని భద్రతా ఏజెన్సీలు తెలిపాయి. అందువల్ల ముందుజాగ్రత్త చర్యలో భాగంగా మా షెడ్యూల్ కాన్సులర్ క్యాంప్‌లను రద్దు చేయాలని నిర్ణయించాం అని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. ఇటీవల బ్రాంప్టన్‌లోని హిందూ సభ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన కాన్సులర్ క్యాంప్‌పై కొందరు దాడి చేసిన సంగతి తెలిసిందే. సిక్కు వేర్పాటువాదులు ఖలిస్తానీ జెండాలతో వచ్చి వీరంగం సృష్టించారు. కొందరు భక్తులను కొట్టారు. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దీనిపై ఎక్స్ వేదికగా స్పందించారు. కెనడాలో హిందూ ఆలయంపై ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. మన దౌత్యవేత్తలను బెదిరించే పిరికిపంద ప్రయత్నాలు కూడా అంతే దారుణమైనవి. ఇలాంటి హింసాత్మక చర్యలు భారతదేశ దృఢనిశ్చయాన్ని బలహీనపరచలేవు. కెనడా ప్రభుత్వం న్యాయం చేస్తుందని, చట్టబద్ధ పాలనను నిలబెడుతుందని మేం ఆశిస్తున్నాం అని పోస్టు పెట్టారు.

# ట్రంప్ విజయోత్సవాల్లో ఎలాన్ మస్క్ ప్రత్యక్షం

## కుటుంబంతో కలసి హాజరైన ప్రపంచ కుబేరుడు

## వేడుకలలో కనిపించని ట్రంప్ సతీమణి మెలనియా



**వాషింగ్టన్,నవంబరు 7:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించిన తర్వాత ఆయనకు ముందునుంచి మద్దతు ఇస్తున్న ఎలాన్ మస్క్ తన కుటుంబంతోసహా ట్రంప్ కుటుంబంతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. మొత్తం రెండు కుటుంబాలు కలిసి గ్రూప్‌ఫోటోను షేర్‌చేసారు. అగ్రరాజ్యానికి 47వ అధ్యక్షుడిగా ఎన్నికయిన ట్రంప్ విజయంవెనుక ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ ఉన్న సంగతి అందరికీతెలిసిందే. యుఎస్ ఎన్నికల్లో తొలినుంచి ట్రంప్‌కు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తూ వచ్చారు. ట్రంప్ గెలుపులో కీలకంగా నిలిచారు. గతరాత్రి గ్రాండ్ విక్టరీ వేడుకలు ఫ్లోరిడాలోని మార్ ఎల ఆగోక్లబ్‌లో ఎన్నికల నైట్‌పార్టీలోట్రంప్ ఫ్యామిలీ, ఎలాన్ మస్క్ కుటుంబం ఒకేచోటచేరి సంబరాలు చేసుకున్నారు. తన నాలుగేళ్ల కుమారుడితో ట్రంప్ కుటుంబంతో ఫోటోలకు ఫోజులిచ్చారు. ఈ ఫోటోను ట్రంప్ మనవరాలు కైట్రంప్ సోషల్ మీడియాలో పోస్టుచేసారు. ది హోల్ స్క్వాడ్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

ఈ ఫోటోలో ట్రంప్ భార్య మెలానియా ట్రంప్ మిస్‌కావడం చర్చనీయాంశం అయింది. అదే సమయంలో మస్క్‌సైతం తన కుమారుడిని తన భుజాలపై ఎత్తుకుని ఉన్న ఫోటోను ఎక్స్‌లో పోస్టుచేసారు. కాగా ట్రంప్‌కు ఎన్నికల్లో ముందు నుంచీ మద్దతిస్తున్న మస్క్ ఆయన గెలుపుకోసం తీవ్ర కృషిచేసారు. ట్రంప్‌ను మస్క్ ప్రత్యేకించి ఇంటర్వ్యూ కూడాచేసారు. ట్రంప్‌ను గెలిపించేందుకు ఈ టెక్ దిగ్గజం చేసిన హంగామా ఈసారి ఎన్నికల హైలైట్‌గా నిలిచింది. ఇక ఎన్నికల ప్రచారంలోభాగంగా తాను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాన్‌మస్క్‌కు కీలకపదవి ఇస్తానని ట్రంప్ కూడాప్రకటించారు. తనకేబినెట్‌లో చోటిస్తానని ప్రకటించారు. లేనిపక్షంలో తన సలహాదారుడిగానైనా నియమించుకుంటానని వెల్లడించారు. డిపార్టు మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీకి నాయకత్వంవహించేందుకు తాను సిద్ధమేనని మస్క్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# మఠాలు,దేవాలయభూములు వక్ఫ్ ఆస్తులా?

## క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చిన జెపిసి ఛైర్మన్ జగదాంబికా పాల్



**వాషింగ్టన్, నవంబరు 7:** అమెరికా కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ దౌత్యరీతి భారత్‌కు అనుకూలిస్తుంది. మాజీ దౌత్యవేత్త, ఐరాసలో భారత మాజీ ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ పేర్కొన్నారు. ఆయన ఓ ఆంగ్ల మీడియా ఛానెల్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. 'మోడీని తాను ఎంత అభిమానిస్తున్నానో చెప్పేందుకు ట్రంప్ ఎప్పుడు కూడా తటపటాయించరు. తన మిత్రుడిగా, ఓ బలమైన నేతగా భావిస్తారు. ఇది ట్రంప్ వాడే వ్యక్తిగత దౌత్యం అయితే మాత్రం భారత్‌కు ప్రయోజకరంగా ఉంటుంది. అమెరికాలో వచ్చే మార్పులకు అనుగుణంగా ముందుకు వెళ్లిన చరిత్ర గత 20 యేళ్లలో భారత దౌత్య వేత్తలకు ఉంది.

అమెరికా అధ్యక్ష పదవి ఎవరు చేపట్టినా (ట్రంప్ లేదా కమల) భారత్‌కు ఇబ్బంది లేదు. కానీ, కొన్ని అంశాల్లో మాత్రం బైడెన్ కార్యవర్గం కంటే ట్రంప్ ప్రభుత్వమే భారత్‌కు ప్రయోజకరంగా ఉంటుంది. అమెరికా ప్రపంచ శక్తి.. అది అన్ని దేశాలతో సంబంధాలు నెరుపుతుంది. ఈ నేపథ్యంలో దాని నిర్ణయాల ప్రభావం కూడా ప్రపంచ వ్యాప్తంగా ఉండొచ్చు. టారిఫ్‌లు, వ్యాపార విధానాలు వారు మార్చుకొంటే అది కేవలం భారత్ కోసం చేసేది కాదు. ఆ నిర్ణయాల ప్రభావం మనపై ఉంటుంది.

గతంలో ట్రంప్ కార్యవర్గమే భారత్‌కు జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్ (జిఎస్‌పి)ని రద్దు చేశారన్న విషయం మర్చిపోకూడదు. రిపబ్లికన్ నేతలు సారూప్యతల కంటే ప్రయోజనాలను చూస్తారు. భారత్‌కు అదే ఎక్కువ మేలు చేస్తుంది' అని అక్బరుద్దీన్ విశ్లేషించారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపు సాధించిన వెంటనే ప్రధాని మోడీ ఆయనకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఆయనను ఓ అద్భుతమైన వ్యక్తిగా కొనియాడారు. అంతకుముందే ట్రంప్ విజయం ఖాయం అనుకొంటున్న వేళ మోడీ ఎక్స్‌లో కూడా శుభాకాంక్షలు చెప్పారు. మరోవైపు ప్రచారంలో కూడా ట్రంప్ భారత ప్రధానిని పలుమార్లు పొగడ్తలతో ముంచెత్తారు.

# వయనాడ్‌కు సేవచేసే అవకాశం కల్పించండి

## ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ



**వయనాడ్, నవంబరు 7:** కొండప్రాంత నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకు తాను నిరంతరం సిద్ధమేనని, ఒక తల్లి తన పిల్లలను చూసుకున్నంత జాగ్రత్తగా నియోజకవర్గాన్ని చూసుకుంటానని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి వయనాడ్ కాంగ్రెస్ అభ్యర్థిప్రియాంక గాంధీ అన్నారు. నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన నిర్వహిస్తున్న ప్రియాంక గురువారం తనకు అవకాశం ఇస్తే వయనాడ్ ప్రజలకోసం పోరాటమే చేస్తానని, పార్లమెంటులోనే కాకుండా ప్రతి ప్రజావేదికపైనా తనగళం వినిపిస్తానని అన్నారు. తన సోదరుడు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై చూపించిన అభిమానం మరువలేమని,తమ కుటుంబం పట్ల వాయనాడు ప్రజలుచూపించిన ఆదరాభిమానాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రంపై ఆమె తనదైనశైలిలో ధ్వజమెత్తారు. వారి రాజకీయాలు రైతులను, చిన్న వ్యాపారులను దగాచేసాయని ధ్వజమెత్తారు. ఆకంపాదం,పోతుకల్లు ప్రాంతాల్లో జరిగిన కూడలి సమావేశాల్లో ఆమెప్రసంగించారు. ఎరానాడు, నీలంబూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఆమె సుడిగాలి పర్యటన చేసారు. మాలాప్పురం జిల్లాలోని రైతులు చిన్నవ్యాపారులు రుణగ్రస్తులుగా మారిపోయారని, కొండప్రాంత నియోజకవర్గంలో ఎంతో పుష్కల వనరులున్నప్పటికీ ప్రభుత్వం నుంచి మద్దతు కరువయిందని అన్నారు. దీనికంతటికీ ప్రధాన కారణం భయంతోకూడిన రాజకీయాలేనని, బిజెపి అనుసరిస్తున్న విభజన రాజకీయాలే కీలకమని ఈతరహా రాజకీయాలు దేశానికి అవసరం లేదని ఆమె అన్నారు. ప్రచారానికి ఇక ఐదురోజులు మాత్రమే మగిలి ఉన్న తరుణంలో ప్రియాంక నియోజకవర్గం మొత్తం కవర్‌చేసేవిధంగా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. వయనాడ్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. మనంతవాడిఎస్టీ, సుల్తాన్ బథేరి ఎస్టీ, కాల్‌పెట్ట నియోజకవర్గాలు వయనాడ్‌లోను, కోజికోడ్ జిల్లాలో తిరువంబాడి, ఎర్నాడు, నీలంబూర్, వాందూర్ మాలాప్పురం జిల్లాలోను ఉన్నాయి.ఇండియా కూటమి నేతగా ఉన్న రాహుల్ గాంధీ అటు రాయ్‌బరేలి, ఇటు వయనాడ్ రెండుచోట్లనుంచి గెలవడంతో వయనాడ్‌ను వదులుకుని రాయ్‌బరేలిని కొనసాగించారు. దీనితో కాంగ్రెస్ కుటుంబానికి వయనాడ్‌తో ఉన్న అనుబంధం కారణంగా ఇపుడు వయనాడ్‌నుంచే ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పోటీకి దిగారు. ఈనెల 13వ తేదీ పోలింగ్ జరగనుంది.

# నవంబరు 4 రైల్వే చరిత్రలో రికార్డు

## ఒకే రోజున 3కోట్ల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన భారతీయ రైల్వే

**గుంతకల్లు రైల్వే,నవంబరు 7,ప్రభాతవార్త:** ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చడంలో భారతీయ రైల్వే మరో సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ నెల 4వ తేదీన సోమవారం భారతీయ రైల్వే కేవలం ఒకే ఒక్కరోజున 3కోట్లమంది ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు తీసుకువెళ్లి సరికొత్త రికార్డు నమోదు చేసింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల మొత్తం జనాభా కంటే ఇది అధికం. ఈ నెల 4న మొత్తం 120.72లక్షల (19.43లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులతో పాటు మరో 101.29లక్షల మంది అన్ రిజర్వ్డ్/నాన్-సబర్బన్) ప్రయాణికులను గమ్యస్థానాలకు తీసుకెళ్లింది. భారతీయ రైల్వే 180లక్షల సబర్బన్ ట్రాఫిక్‌ను సమర్థవంతంగా తీసుకెళ్లింది. ఈ ఏడాదిలో ఇది ఒకేరోజున అత్యధిక ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరి వేసినట్లు గణాంకాలు బహిర్గతంచేస్తున్నాయి. చాఠ్ పూజా/దీపావళి పండుగల రద్దీలో అదనపు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు అక్టోబరు నుండి ఈనెల ఆఖరువరకు మొత్తం 7,666 ప్రత్యేక రైలు సర్వీసులను నడుపగా, గత ఏడాది ఇదే సమయంలో 4,429రైలు సర్వీసులను నడిపింది. గత ఏడాదితో పోల్చితే ఇది 73శాతం అధికం,అక్టోబరు 1 నుంచి నవంబరు 5ల మధ్య ఇప్పటివరకు 4,521ప్రత్యేక రైళ్లు నడిపింది. ఈ వ్యవధిలో ప్రత్యేక రైళ్లలో 65లక్షల మంది అద నపు ప్రయాణికులకు రైల్వే సౌకర్యం కల్పించింది.

**ప్రత్యేక రైళ్ల సంఖ్య వివరాలు:** ఈ నెల 3న మొత్తం 207రైళ్లు,4న 203రైళ్లు,5న 171రైళ్లు,6న 164 ప్రత్యేక రైళ్లను నడుపగా,7న 164రైళ్లను నడపాలని ప్రణాళిక చేశారు. అలాగే ఈ నెల 8న శుక్రవారం సూర్యోదయం నుంచి ప్రారంభమయ్యే చత్ పూజ తిరుగు ప్రయాణ రద్దీని దృష్టిలో ఉంచుకుని నడపడానికి ప్రణాళిక చేసిన రైళ్ల వివరాలు ఇలా వున్నాయి. ఈ నెల 8న 164రైలు సర్వీసులు,9న 160రైళ్లు,10న 161రైళ్లు,11న 155రైళ్లు ప్రయాణికుల రద్దీ,డిమాండ్‌ల మేరకు సమస్తిపూర్,దానాపూర్ రైల్వే డివిజన్‌లు మరికొన్ని రైళ్లు నడిపేందుకు ప్రణాళికా రూపొందించినట్లు రైల్వే వర్గాల సమాచారం.



గురువారం న్యూఢిల్లీలోని ఐటిఒ వద్ద ఛాత్ పూజలో పాల్గొన్న మహిళలు

# జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో ఎమ్మెల్యేల బాహాబాహీ



**శ్రీనగర్, నవంబరు 7:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో 3760వ అధికరణం పునరుద్ధరణపై జరిగిన చర్చలో ఎమ్మెల్యేలు పరస్పరం దాడులుచేసుకున్నారు. కార్యక్రమాలు ప్రారంభం కాగానే ఇంజినీర్ రషీద్ సోదరుడు ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్‌షేక్ ఆర్టికల్ 370 పునరుద్ధరించాలనే బ్యానర్‌నుప్రదర్శించగా దీనిపై ప్రతిపక్ష బిజెపి నాయకుడు సునీల్‌శర్మ అభ్యంతరం తెలిపారు. దీనితో తీవ్ర గందరగోళం మొదలయింది. ఎమ్మెల్యేలు ఒకరిపై మరొకరు దూసుకుపోయి పిడిగుద్దులతో దాడులుచేసుకున్నారు. దీనితో రంగంలోకి దిగిన అసెంబ్లీ మార్షల్స్ దాడులకు దిగిన ఎమ్మెల్యేలను విడదీసారు. కొందరు బిజెపి ఎమ్మెల్యేలను బయటకు పంపించేసారు. ఎమ్మెల్యే ఖుర్షీద్ ఆలంకు అనుకూలంగా స్పీకర్ పక్షపాత వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపించారు. స్పీకర్ సభను కొద్దిసేపు వాయిదా వేసారు. 2019లో కేంద్రం తొలగించిన 370వ అధికరణం, 32ఎను పునరుద్ధరించాలనికోరుతూ పిడిపి అసెంబ్లీలో తీర్మానంప్రవేశపెట్టింది. ప్రత్యేక రాష్ట్ర హోదాను కూడా ఇవ్వాలనికోరింది. బుధవారం కూడా జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించాలంటూ శాసనసభ తీర్మానంచేసింది.

దీనికికూడా బిజెపిసభ్యులు వ్యతిరేకిస్తూ తీర్మానం కాపీలను చించివేసారు. కాగా గురువారం నాటి సంఘటనపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరైనా స్పందిస్తూ నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ పార్టీలు జాతి వ్యతిరేక శక్తులకు ఆశ్రయం ఇస్తున్నాయని ఆరోపించారు.

# దౌత్యంలో భారత్‌కు కలిసిరానున్న ట్రంప్ శైలి

## మాజీ దౌత్యవేత్త అక్బరుద్దీన్



**వాషింగ్టన్, నవంబరు 7:** అమెరికా కొత్త అధ్యక్షుడిగాఎన్నికైన డొనాల్డ్‌ట్రంప్ దౌత్యరీతి భారత్‌కు అనుకూలిస్తుంది. మాజీ దౌత్యవేత్త, ఐరాసలో భారత మాజీ ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ పేర్కొన్నారు. ఆయన ఓ ఆంగ్ల మీడియా ఛానెల్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. 'మోడీని తాను ఎంత అభిమానిస్తున్నానో చెప్పేందుకు ట్రంప్ ఎప్పుడు కూడా తటపటాయించరు. తన మిత్రుడిగా, ఓ బలమైన నేతగా భావిస్తారు. ఇది ట్రంప్ వాడే వ్యక్తిగత దౌత్యం అయితే మాత్రం భారత్‌కు ప్రయోజకరంగా ఉంటుంది. అమెరికాలో వచ్చే మార్పులకు అనుగుణంగా ముందుకు వెళ్లిన చరిత్ర గత 20 యేళ్లలో భారత దౌత్యవేత్తలకు ఉంది.

అమెరికా అధ్యక్ష పదవి ఎవరు చేపట్టినా (ట్రంప్ లేదా కమల) భారత్‌కు ఇబ్బంది లేదు. కానీ, కొన్ని అంశాల్లో మాత్రం బైడెన్ కార్యవర్గం కంటే ట్రంప్ ప్రభుత్వమే భారత్‌కు ప్రయోజకరంగా ఉంటుంది. అమెరికా ప్రపంచ శక్తి.. అది అన్ని దేశాలతో సంబంధాలు నెరుపుతుంది. ఈ నేపథ్యంలో దాని నిర్ణయాల ప్రభావం కూడా ప్రపంచ వ్యాప్తంగా ఉండొచ్చు. టారిఫ్‌లు, వ్యాపార విధానాలు వారు మార్చుకొంటే అది కేవలం భారత్ కోసం చేసేది కాదు. ఆ నిర్ణయాల ప్రభావం మనపై ఉంటుంది.

గతంలో ట్రంప్ కార్యవర్గమే భారత్‌కు జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్ (జిఎస్‌పి)ని రద్దు చేశారన్న విషయం మర్చిపోకూడదు. రిపబ్లికన్ నేతలు సారూప్యతల కంటే ప్రయోజనాలను చూస్తారు. భారత్‌కు అదే ఎక్కువ మేలు చేస్తుంది' అని అక్బరుద్దీన్ విశ్లేషించారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపు సాధించిన వెంటనే ప్రధాని మోడీ ఆయనకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఆయనను ఓ అద్భుతమైన వ్యక్తిగా కొనియా డారు. అంతకుముందే ట్రంప్ విజయం ఖాయం అనుకొంటున్న వేళ మోడీ ఎక్స్‌లో కూడా శుభాకాంక్షలు చెప్పారు. మరోవైపు ప్రచారంలో కూడా ట్రంప్ భారత ప్రధానిని పలుమార్లు పొగడ్తలతో ముంచెత్తారు.

# పాత తప్పుల సమీక్షకు యుఎస్‌కు ఇదో అవకాశం

## డొనాల్డ్ ట్రంప్ విజయంపై ఇరాన్ కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్, నవంబరు 7:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం విదితమే. ఈ క్రమంలో ట్రంప్ గెలవడంపై ఇరాన్ కీలక వ్యాఖ్యలుచేసింది. మునుపటి తప్పులను సమీక్షించు కునేందుకు అమెరికాకు ఇదో అవకాశంగా పేర్కొంది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి పేర్కొన్నారు.

గతంలో అమెరికా ప్రభుత్వ విధానాలతో తమకు చాలా చేదు అనుభవాలు ఉన్నాయని ఎస్మాయిల్ వెల్లడించారు. ఈ సందర్భంగా మునుపటి తప్పుడు విధానాలను సమీక్షించడానికి ఇది మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ఫలితాలకు ముందు ఆ ఎన్నికలు అసంబద్ధమైనవిగా ఇరాన్ పేర్కొంది. 'అమెరికా అధ్యక్ష ఎన్నికలతో మాకు ప్రత్యేకంగా ఒరిగేదేమీ ఉండదు. అధ్యక్షుడు మారినంత మాత్రాన విధానాలు పెద్దగా మారవు. మేం ఇప్పటికే ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నాం' అని అధ్యక్షుడు పెజెష్కియాన్ అధికార ప్రతినిధి ఫతేమే మొహాజెరానీ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించడంతో ఇరాన్ కరెన్సీ విలువ భారీగా క్షీణించింది.

# వ్యాపార వ్యతిరేకిని కాను, గుత్తాధిపత్యాన్ని వ్యతిరేకిస్తా

## కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు 7:** తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నా. బిజెపిలోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు. ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తా. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం. కేవలం వేల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి విరుద్ధం. మేనేజింగ్ కన్సల్టెంట్‌గా నా కెరీర్‌ను ప్రారంభించా. వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలను అని పేర్కొంటూ సోషల్ మీడియాలో రాహుల్‌గాంధీ ఓ వీడియో పోస్టు చేశారు. దేశంలో కొందరు వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఇటీవల ఒక పత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ పేర్కొన్నారు. మార్కెట్‌ను నియంత్రిస్తున్న అటువంటి శక్తుల వల్ల అనేక వ్యాపారాలు క్షీణించాయని, ఉద్యోగాల సృష్టి కూడా కష్టమయిందని అభిప్రాయపడ్డారు. అనేక మంది యువ వ్యాపారవేత్తలు ఇటువంటి గుత్తాధిపత్యాన్ని చూసి భయపడుతున్నారంటూ వ్యాఖ్యానిం చారు. దీనిపై బిజెపి నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో రాహుల్ క్లారిటీ ఇచ్చారు.

# పోలవరం ప్రాజెక్టుపై కొనసాగుతున్న నిపుణుల మేధోమథనం

విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి: ప్రాజెక్టుపై నిపుణుల మేధోమథనం కొనసాగుతుంది. ఎగువ కాఫర్ డ్యాం సీపేజీని తగ్గించి నిర్మాణ పనులు చేసుకోవడంపై ఏమేం చర్యలు చేపట్టాలన్న దానిపై నిపుణులు ప్రధానంగా చర్చించారు. 10 లక్షల క్యూసెక్కులలోపు ప్రవాహాలు ఉంటే సీపేజీఅంతగా ఉండటం లేదన్న అంశమూ చర్చకు వచ్చింది. సాయంత్రం విదేశీ నిపుణులు ,కేంద్ర జలసంఘం అధికారులు ప్రత్యేకంగా చర్చించుకున్నారు. సీపేజీపై ఆఫ్రి సంస్థ చేపట్టిన 3డీ నమూనా అధ్యయన వివరాలను గురువారం సమర్పించనున్నారు. పోలవరంలో సీపేజీ నివారణపై మిగిలిఉన్న కొద్దిపాటి చర్చ గురువారం ముగించి, కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం దృష్టి పెట్టనున్నారు. నిర్మాణ షెడ్యూలుతో పాటు డిజైన్లు ఇతర అంశాలూ చర్చకు రానున్నాయి. శుక్రవారం వర్క మొత్తం ప్రధాన డ్యాం నిర్మాణంపై ఉండనుంది. ఫలితాలపై విదేశీ నిపుణులు కేంద్ర జలసంఘం అధికారులు , కేంద్ర జలసంఘం ఛైర్మన్ విడివిడిగా అంతర్గతంగా చర్చించుకుంటారు. ఆ తర్వాత అన్ని అంశాలపై తుది నిర్ణయాలపై వెలువరిస్తారు.

ఈ చర్చల్లో కేంద్ర జలసంఘం డైరెక్టర్ రాకేష్, డిప్యూటీ డైరెక్టర్లు అశ్వనీ కుమార్ వర్మ, గౌరవ్ తివారీ, కేంద్ర ఇసుక మట్టి పరిశోధన సంస్థ డైరెక్టర్ చిత్ర, శాస్త్రవేత్త మనీష్ గుప్తా, పోలవరం అథారిటీ చీఫ్ ఇంజినీరు రాజేష్‌కుమార్ ఆర్యకుల సంస్థ చీఫ్ ఇంజినీరు రత్నకుమార్ , ఎస్.పుల్లారావు, వ్యాప్కోస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితాబ్ త్రిపాఠి ఆఫ్రి ఎండీ సాయి శిలాకృష్ణ బావర్ డైరెక్టర్ హసన్, మేఘా సీనియర్ మేనేజర్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. పోలవరం క్యాంపు కార్యాలయంలో కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజినీరు విజయ్ శరణ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. తొలుత ఈ బృందం ప్రాజెక్టులో కొంత ప్రాంతాన్ని సందర్శించింది. మధ్యాహ్నం నుంచి చర్చలు ప్రారంభమయ్యాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు చేస్తున్న మేఘా కంపెనీ తరఫున పనిచేస్తోన్న ఆఫ్రి డిజైన్ సంస్థ ఎగువ కాఫర్ డ్యాం సీపేజీపై తమ పరీక్షల వివరాలను, సమస్య పరిష్కారానికి పలు ప్రతిపాదనలను సమావేశం ముందుంచింది.

గోదావరిలో ఏస్థాయి నీటి ప్రవాహాల వద్ద ఎంత సీపేజీ ఉంటుందన్న దానిపై ప్రజంటేషన్ ఇచ్చింది. ఎగువ కాఫర్ డ్యాం కోసం దిగువన జెట్ గ్రౌటింగ్ పనుల్లో కొంత సమస్య ఉందని గుర్తించారు. దీనికి కాఫర్ డ్యాంలో కొంత గ్రౌటింగ్ చేసే అంశాన్ని నిపుణుల బృందం చర్చించింది.

ప్రస్తుతం ప్రధాన డ్యాం వద్ద 40 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారు. ప్రస్తుతం 80 క్యూసెక్కుల సీపేజీ మాత్రమే ఉన్న నేపథ్యంలో పనులకు అంతరాయం ఉండకపోవచ్చని అభిప్రాయపడ్డారు.

# సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్‌పై పోస్టర్లు, బ్రోచర్ల ఆవిష్కరణ



సచివాలయం పబ్లిసిటీ సెల్లో క్యాన్సర్ పై అవగాహన బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి

## - వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్

సచివాలయం,నవంబర్ 7,ప్రభాతవార్త : 18ఏళ్ళు పైబడిన వయస్సుగల మహిళలకు(లక్షం 2కోట్లమంది) రొమ్ము క్యాన్సర్ పరీక్షల్ని, 30ఏళ్ళు దాటిన మహిళలకు(లక్షం 1.63కోట్ల మంది) గర్భాశయముఖద్వార క్యాన్సర్ పరీక్షల్ని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.18ఏళ్ళు దాటిన మహిళలు,పురుషులు దాదాపు 3.94మందికి నోటి క్యాన్సర్ పరీక్షలు చేయాలని నిర్ణయించారు.డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా క్యాన్సర్ సంరక్షణపై వార్షిక వ్యయం 2019–20ల్లో రూ.217కోట్ల నుంచి ఇప్పుడు సుమారు రూ.600-700కోట్లకు పెరిగింది. గ్లోబోకాన్ 2022 నివేదిక ప్రకారం దేశంలో ఏడాది 14లక్షల కేసులు నమోదవగా,ఇందులో క్యాన్సర్ కు సంబంధించిన 9లక్షల మేర మరణాలున్నాయి.మన రాష్ట్రంలో సంవత్సరానికి 73,536కొత్తకేసులు నమోదవుతుండగా క్యాన్సర్ సంబంధిత మరణాలు 40,307గా నమోదయ్యాయి.17ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు చెందిన ప్రివెంటివ్ అంకాలజీ విభాగాల నుంచి 123మంది స్పెషలిస్టులు,రెఫరల్ సేవలను అందించడంలో భాగస్వామ్య వహిస్తున్నారు. పిహెచ్‌సిల 3002మంది మెడికల్ ఆఫీసర్లు ,సెకండరీ హెల్త్‌కు చెందిన డెంటిస్టులు ప్రిలిమినరీ స్క్రీనింగ్ చేశాక అనుమానిత కేసుల్ని ప్రభుత్వ సర్జన ఆస్పత్రులు,నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తారు.పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో సగటున ఒక్కో బృందం దాదాపు 40నుంచి 45మందిని పరీక్షిస్తారు.కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు,ఎఎన్ఎంలు,ఆశా వర్కర్ ఇంటింటికి వెళ్ళి 30ఏళ్ళు పైబడిన మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తారు.విలేజ్‌హెల్త్ క్లినిక్‌కు వారు వచ్చేలా చైతన్యపరుస్తారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లో మెడికల్ ఆఫీసర్ పరీక్షలు నిర్వహిస్తారు.

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం దాదాపు 6 నుంచి 9నెలల వ్యవధిలో పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించింది.క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో మీడియా కూడా భాగస్వామ్యం కావలన్నారు.

# సమాజసేవ కార్యక్రమాలను బలోపేతం చేయాలి

## - స్కౌట్స్, గైడ్స్ వజ్రోత్సవ వేడుకల్లో రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్



రైల్వేలో జరిగిన స్కౌట్,గైడ్స్ వజ్రోత్సవ లోగోను ఆవిష్కరిస్తున్న జీఎం జైన్

గుంతకల్లు రైల్వే,నవంబరు 7,ప్రభాతవార్త భారత స్కౌటింగ్,గైడింగ్ విధానాలకు అనుగుణంగా సామాజిక బాధ్యతతో సేవ కార్యక్రమాలను బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఉద్ఘాటించారు. భారత స్కౌట్స్,గైడ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన అదనపు జీఎం నీరజ్ అగర్వాల్‌తో కలిసి వజ్రోత్సవ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75వ భారత్ స్కౌట్స్,గైడ్స్ వ్యవస్థాపక ఫ్లాగ్ డే వేడుకలను సికింద్రాబాద్‌లోని సౌత్ లాలా గూడ రైల్వే మిక్స్‌డ్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్ అధికారులు,స్కౌట్స్,గైడ్స్ రైల్వే కాలనీలో జరిగిన ఎా క ద: ా న్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ం ా ( ష కమీషనర్(అడల్ట్ రిసోర్సెస్), రైల్వే చీఫ్ పర్సనల్ ఆఫీసర్ జి.ఆర్.ఎస్ రావు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో స్కౌట్స్,గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి ఏ.కె రావత్,స్కౌట్స్,గైడ్స్ అధికారులు పాల్గొన్నారు. స్కౌట్స్,గైడ్స్ సభ్యులు,జీఎం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చీఫ్ పాట్రన్ అరుణ్‌కుమార్ జైన్‌ని కలిసి ఫ్లాగ్ డే స్టిక్కర్‌ను అందచేసి 'డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ లోగోను ఆవిష్కరించారు. రైల్వే భారత్ స్కౌట్స్,గైడ్స్ అధ్యక్షులు నీరజ్ అగర్వాల్,భారత్ స్కౌట్స్,గైడ్స్ రాష్ట్ర కమీషనర్ పి సి సి ఎమ్ కె పద్మజ,రైల్వే భారత్ స్కౌట్స్ ,గైడ్స్ హైదరాబాద్ డివిజన్ డిఆర్ఎం లోకేష్ విష్ణోయలకు ఫ్లాగ్ డే స్టిక్కర్‌ను అందచేశారు. స్కౌట్స్,గైడ్స్ ఆవిర్భావం-విశిష్టత : నవంబరు 3 నుండి 9వ తేదీ వరకు జరిగే స్కౌట్స్,గైడ్స్ వీక్-2024లో ప్రధానమైన 5వరోజున 'ఫౌండేషన్ డే' జరుపుకుంటారు. భారత్ స్కౌట్స్,గైడ్స్ అనేక సంస్థల కలయికతో 1950 నవంబరు 7న స్థాపించబడింది. దీంతో ప్రతి ఏటా నవంబరు 7న వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటారు. స్కౌటింగ్,గైడింగ్ సూత్రాలకు అనుగుణంగా నాయకత్వం, స్వావలంబన, సామాజిక సేవ,పర్యావరణ పరిరక్షణ,అవగాహన వంటి విలువలను ప్రోత్సహించడం ద్వారా యువత అభివృద్ధికి దోహదపడటం భారత్ స్కౌట్స్,గైడ్స్ ముఖ్య లక్ష్యం. దేశవ్యాప్తంగా స్కౌట్స్,గైడ్స్ యూనిట్లు నిర్వహించే పలు కార్యక్రమాలు,కార్యకలాపాలు వేడుకలతో ఫౌండేషన్ డే రోజున జరుపు కుంటారు. ఈ కార్యకలాపాలలో భాగంగా పతాకా విష్కరణ గావించడంతో పాటు ర్యాలీలు,సమాజ సేవా ప్రాజెక్టులు,స్కౌట్స్,గైడ్స్ ఉద్యమం ఆదర్శాలను బలోపేతం చేసే కార్యక్రమాలు, అభాగ్యులకు మానవతా దృక్పథంతో సహాయ పడటం, సమాజానికి గొప్ప శ్రేయస్సు కోసం పనిచేయడం వంటివి ఉన్నాయి. భారతదేశంలో భాధ్యతా యుతమైన పౌరులను రూపొం దించడంలో ఈ సంస్థ యొక్క ప్రభావం, ప్రాముఖ్యతను ప్రతిభింబించే అవకాశాన్ని కూడా నేడు అందిస్తుంది. ఈ సందర్భంగా గుంతకల్లు రైల్వే ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధుసూధనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,స్కౌట్స్,గైడ్స్ ఉన్నారు.

# రాష్ట్రంలో సోషల్ మీడియా అరెస్టులు

## - నాడు వైఎస్సార్సీ చేస్తున్నదే నేడు టిడిపి చేస్తోంది..

ఒంగోలు, ప్రభాతవార్త ఏపీలో కూటమి సర్కారు ఏర్పడిన తరువాత నాలుగు నెలల పాటు ఎలాంటి కక్ష సాధింపు రాజకీయాలకు చోటు చేసుకోలేదు. వారు చేసినట్లే మేమెందుకు చేయాలని టీడీపీ నేతలు అనుకున్నారు. కూటమి నేతలు కూడా అదే అనుకున్నారు. అది చేతగాని తనంగా భావించారేమో కాని సోషల్ మీడియాలో కూటమి నేతలు, వారి కుటుంబాల్లోని మహిళలపై అత్యంత దారుణంగా పోస్టులు పెట్టడం ప్రారంభమైంది. ప్రశ్నించడం అంటే ఇంట్లో ఆడవాళ్ళను బూతులు తిట్టడం అన్నట్లుగా మారిపోయింది. అది ఏ పార్టీలో వారైనా అసభ్యంగా పోస్టులు పెడితే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. హోంమంత్రిత్వ శాఖపై డిప్యూటీ సీఎం ఫైర్ అయ్యేంతవరకు వెళ్లింది. ఆయన అలా అనగానే ఇక అరెస్టుల పర్వం ప్రారంభమైంది. సోషల్ మీడియాలో అభిప్రాయాలపై పెడితే ఎవరు ఏమి అనరు. కాని అభిప్రాయం పేరుతో ఫేక్ న్యూస్ స్ప్రెడ్ చేయడం, ప్రభుత్వ పెద్దల కుటుంబాలను లాగి తీవ్ర పదజాలంతో దూషించడం వంటివి చేస్తే మాత్రం ఎవరు సహించే అవకాశం ఉండదు. ఇప్పటికి మూడు నాలుగు సార్లు పలువురు నోటీసులు ఇచ్చినా పోలీసు వారి దాడి తగ్గక పోవడంతో అరెస్టులు ప్రారంభించారు. వీరిలో ఓ నిందితుడిని ఎంపీ అవినాష్ రెడ్డి చొరువతో వదిలేసినట్లు ఆరోపణలు రావడంతో ఏకంగా ఎస్పీనే బదిలీ చేశారు. అంటే ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ఉందో అర్థం చేసుకోవచ్చు. భావప్రకటన స్వేచ్ఛ అంటే బూతులు తిట్టడం కాదని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయితే వైసీపీ వలన కూడా పోస్టింగ్‌లు వైసీపీ ప్రముఖుల ఆడవారిపై కూడా పోస్టింగ్‌లు కూటమి వారు విచ్చలవిడిగా పెడుతున్నట్లు సమాచారం. వారిపై కూడా ఇలాగే చర్యలు తీసుకుంటే మంచిదన్న అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో జరుగుతున్న ప్రతి అంశంపై విస్తృతంగా ఫేక్ న్యూస్ స్ప్రెడ్ అవుతూ ఉంటుంది. విజయవాడ వరదలపై జరిగిన తప్పుడు ప్రచారంపై మంత్రులంతా కలిసి ప్రెస్‌మీట్ పెట్టి వివరణ ఇచ్చారు. అయినా ఆపకపోగా మీడియాలో రావడంతో ఓ పత్రిక ఎడిటర్‌పై కేసు పెట్టేశారు. అనేక మంది సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెట్టారు. ఫేక్ పోస్టులపై అనేక సార్లు ఫ్యాక్ట్ చెక్ డిపార్టుమెంట్ హెచ్చరికలు జారీ చేసింది. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. ఇప్పుడు అలాగే కేసులు పెడుతున్నారు. వైసీపీ హయాంలో టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అర్థరాత్రి తలుపులు బద్దలు కొట్టి అరెస్టులు చేసి తీసుకుపోయే వారు. ఇలా మొత్తం 3 వేల కేసులు నమోదు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు టీడీపీ కూడా అదే చేస్తుందని వైసీపీ ఆరోపిస్తుంది. అయితే తాము నాలుగు నెలల పాటు సమన్వయం పాటించామని, అదే అలుసుగా తీసుకున్నారని, ఇక సహించేది లేదని కూటమి నేతలు అంటున్నారు. సోషల్ రాజకీయంలో అసలు బాధితులుగా కార్యకర్తలే మిగిలిపోతున్నారు.

# టెన్నిస్ పోటీల్లో రాష్ట్రంలోనే ప్రథమస్థానం

## - సచివాలయ సర్వేయర్ ప్రతిభ

## - ఢిల్లీలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో విజయం సాధించిన శ్రీరాఘవ (ఫోటోలో ఎడమవైపు బ్లూకలర్ టీషర్టు ధరించిన వ్యక్తి)

శ్రీకాళహస్తి, నవంబర్ 7 ప్రభాతవార్త ఏపి సివిల్ సర్వీసెల్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు గత నెల 29న శాఫ్ ఆధ్వర్యంలో ఎస్వీయూనివర్సిటీలోని శ్రీనివాస ఆడిటోరియంలో జరిగిన డిపార్ట్‌మెంట్ పోటీల్లో జిల్లా స్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్టలో నివాసం ఉంటున్న సిద్ధిరాజుశ్రీరాఘవ గత కొన్ని సంవత్సరాలుగా టెన్నిస్ పోటీల్లో ప్రతిభ చూపుతున్నాడు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో కెప్టెన్‌గా ఎన్నికై పలువురి ప్రశంసలు అందుకున్నాడు. ఈనెల 6వ తేదీన విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహించారు. ఇందులో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన సిద్ధిరాజుశ్రీరాఘవ, విజయనగరంకు చెందిన ప్రశాంత్‌పై విజయం సాధించి రాష్ట్ర స్థాయిలోనే ప్రథమస్థానం సాధించడం విశేషం. శ్రీకాళహస్తి పట్టణం క్రీడాకారులకు నిలయం. ఆది నుంచి శ్రీరాఘవ టెన్నిస్ పోటీల్లో తన ప్రతిభ చూపుతూ సత్తా చాటుతున్నాడు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో 80మంది క్రీడాకారులు పాల్గొనగా ఇందులో ఐదుమందిని కెప్టెన్‌లుగా ఎంచుకుంటారు. వీరిలో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన శ్రీరాఘవ ప్రథమస్థాయిలో నిలచి తన సత్తా చాటి శ్రీకాళహస్తి కీర్తిని ఇనుమడింపచేశాడు. మరికొన్ని రోజుల్లో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు హాజరై విజయవంతంగా తిరిగిరావాలని పలువురు పేర్కొంటున్నారు. సిద్ధిరాజు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల తహశీల్దార్ కార్యాలయంలో తొట్టంబేడు సచివాలయ సర్వేయర్‌గా విధులు సమర్థవంతంగానే నిర్వహిస్తూ టెన్నిస్ పోటీల్లో పాల్గొంటున్నాడు. ఈసందర్భంగా రాఘవను తొట్టంబేడు తహశీల్దార్ యు.మధుసూధనరావు, సర్వేయర్ హరనాథ్, సచివాలయ సర్వేయర్లు లోకేష్‌లతో పాటు పలువరు సర్వేయర్లు, విఆర్ఓలు అభినందించారు.

# అల్లు అర్జున్‌పై కేసు కొట్టివేసిన హైకోర్టు

విజయవాడ నవంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ ప్రముఖ సినీనటుడు అల్లు అర్జున్ వైకాపా మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిశోర్‌రెడ్డిపై నంద్యాల రెండో పట్టణ పోలీసులు నమోదు చేసిన కేసును హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే.కృపాసాగర్ బుధవారం కొట్టివేశారు. ఎన్నికల సమయంలో నంద్యాలలోని రవిచంద్ర కిశోర్‌రెడ్డిని ఇంటికి సినీనటుడు అల్లు అర్జున్ రావడంతో అక్కడ అధిక సంఖ్యలో ప్రజలు చేరారని ఇది ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించమేనని నంద్యాల గ్రామీణం డిప్యూటీ తహసీల్దార్ ఈ ఏడాది మే 11 న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును ఆధారంగా వారిద్దరు ప్రభుత్వ ఉద్యోగి ఇచ్చిన ఉత్తర్వులపై అవిధేయత చూపారు అంటూ కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని వారిరువురూ హైకోర్టులో పిటిషన్ వేయగా దీనిపై ఇటీవలే వాదనలు ముగించిన న్యాయమూర్తి బుధవారం తీర్పు వెల్లడించారు. స్నేహితుడైన కిశోర్‌రెడ్డి ఇంటికి అల్లు అర్జున్ వెళ్లారు. అభిమానులను ఆహ్వానించినట్లు ఆధారాలేవు. ఒకటోచ చేరిన అభిమానులను చెదారగొట్టాల్సిన బాద్యత అధికార యంత్రాగానిదే. ఆ పనిచేయకుండా డిప్యూటీ తహసీల్దారు తప్పుడు మార్గంలో క్రిమినల్ చర్యలకు ఉపక్రమించారు.

# శ్రీకాళహస్తిలో 'అఘోరి' హల్ చల్

## సిఐతో వాగ్వావాదం, దర్శనానికి అనుమతించని అధికారులు



ఆత్మహత్యకు పాల్పడుతున్న అఘోరితో మాట్లాడుతున్న సిఐ గోపి

శ్రీకాళహస్తి నవంబర్ 7 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలో గురువారం ఉదయం 'అఘోరి' హల్ చల్ చేసింది. శరీరంపై పెట్రోల్ పోసుకొని ఆత్మార్పణకు పూనుకున్నారు.తమ కారును తగుల బెట్టుకోవటానికి సిద్ధం అయ్యారు. అయితే ఆలయ మహిళా సెక్యూరిటి ఆమెకు వస్త్రాలను ధరింపజేయటానికి ప్రయత్నించగా మా సిద్ధాంతాలకు వ్యతిరేకమంటూ ఆమె వాదించింది. ఇక చాలాసేపు అర్బన్ సిఐ డి.గోపితో వాగ్వివాదం జరిపింది. గురువారం ఉదయం అఘోరి తన కారులో శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చింది. ఆలయానికి రెండో గేటు వద్ద కార్‌పార్కింగ్‌లో పార్కింగ్ చేసి చేతిలో శూలం పట్టుకొని చక చకా ఆలయంలోని 16 కాళ్ళ మండపం నుంచి రూ.750 రాహుకేతుదోష పూజలు నిర్వహించే మండపం వరకు చక చకా నడుచుకుంటూ ఆలయం లోపలకు వెళ్ళాలని వెళుతుండగా ఆలయ సెక్యూరిటి సిబ్బంది అడ్డుకున్నారు. ఇక్కడి ఆలయంలో 'నగ్నం'గా వెళ్ళటానికి వీల్లేదని అడ్డుకున్నారు. దాంతో ఆమెను మళ్ళీ తన కారువద్దకు తీసుకు వచ్చారు. ఆమె వారితో వాగ్వివాదానికి దిగారు. తనను దేశంలోని ఏ ఆలయంలోనూ అడ్డుకోలేదన్నారు. మీరు ఎందుకు నన్ను అడ్డుకుంటున్నారని నిలదీశారు.అయితే ఆలయ రక్షణ సిబ్బంది అంగీకరించకపోవటంతో ఆమె తన దైవంను దర్శించుకొనుటకు అనుమతించలేదు కాబట్టి తమ కారులో ఉన్న పెట్రోల్ క్యాన్‌నును తీసి శరీరం నిండా స్నానమాచరించినట్లు పోసుకున్నారు. కారుపై వేసి తాము ఆత్మార్పణం చేసుకుంటామంటూ సిద్ధ పడ్డారు.

# సోషల్ మీడియా సైకో బాధితుల్లో నేనూ ఉన్నా: షర్మిల

విజయవాడ నవంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి: కొందరు సైకోలు పార్టీలతో కలిసి సోషల్ మీడియాను భ్రష్టు పట్టించారని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. మానవ సంబంధాలు రక్త సంబంధాలు మరిచి మృగాలుగా మారారని విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. తల్లి చెల్లి అనే ఇంగితజ్ఞానం కూడా లేకుండా పోస్టులు పెట్టారు. ప్రశ్నించే మహిళలపై అసభ్యకర పోస్టులతో రాక్షస ఆనందం పొందారు. సోషల్‌మీడియా సైకో బాధితుల్లో నేనూ ఉన్నా అసభ్యకర పోస్టులతో పరువు ప్రతిష్ఠ దెబ్బతీసే పోస్టులు పెట్టారు. పైశాచిక ఆనందం పొందే సైకోలపై కఠిన చర్యలు తీసుకోవాలని నాతో సహా నా తల్లి విజయమ్మ, సునీతలపై విచ్చలవిడిగా పోస్టులు పెట్టారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికే పుట్టలేదని నన్ను అవమానించారు. నా ఇంటి పేరు కూడా మార్చి రాక్షస ఆనందం పొందారు. నాపై అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రరెడ్డిపై కేసు పెట్టా. సైకోలా పోస్టులు పెట్టిన రవీంద్రరెడ్డి అరెస్టును స్వాగతిస్తున్నాం. దారుణమైన పోస్టులు పెట్టేవారు ఏ పార్టీలో ఉన్నా అంతు చూడాలి అని షర్మిల మండిపడ్డారు.

# కళ్లుండి చూడలేని కబోధిలా జగన్ రెడ్డి :మంత్రి అనగాని సత్యప్రసాద్

## - తల్లి, చెల్లెళ్ల వ్యక్తిత్వాన్ని కూడా హననం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి

అమరావతి: అబద్దాల బతుకులోంచి బయటపడలేకపోతున్న జగన్ రెడ్డి మరోసారి కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడానికి ప్రయత్నించారని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. అసభ్యకర పోస్టులు పెట్టే వారిని, సమాజాన్ని విధ్వంసం చేసే కుట్రతో సోషల్ మీడియాను వినియోగిస్తున్న వారిని చట్టబద్దంగా అరెస్ట్ చేస్తే జగన్ రెడ్డి వారంతా బుద్ధిమంతులు అన్నట్లుగా అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో పేటీఎం బ్యాచ్ ను ఊరిమీద పడ్డ పిచ్చి కుక్కల్లాగా ప్రతిపక్ష నాయకులపైకి ఊసి గొల్పారని, సోషల్ మీడియాను హద్దు మీరి దుర్వినియోగం చేసిన వీరిపై చట్ట పరంగా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. తన పేటీఎం బ్యాచ్ ద్వారా ప్రత్యర్థుల తోపాటు తన తల్లి, చెల్లెళ్ల వ్యక్తిత్వాన్ని కూడా హననం చేయించిన వ్యక్తి ప్రపంచంలో జగన్ రెడ్డి మాత్రమే నని అన్నారు. తన పాలనా కాలంలో ప్రతిపక్ష నేతలను అణిచివేడయమే లక్ష్యంగా వేల కొద్ది అక్రమ కేసులు పెట్టి, చివరకు నిప్పులాంటి మా పార్టీ అధినేత చంద్రబాబును కూడా అక్రమ కేసులో జైలుకు పంపిన జగన్ రెడ్డి శాంతిభద్రతల గురించి మాట్లాడటమంటే దెయ్యాలు వేదాలు వల్లించడమేనని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో మహిళలపై ప్రతి 8 గంటలకు ఒక అత్యాచారం, ప్రతి గంటలకు ఇద్దరు మహిళలపై లైంగిక దాడులు జరిగాయని చెప్పారు. అదే కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలపై నేరాలు 25 శాతం మేరకు తగ్గాయని, వీటిని కళ్లుండి చూడలేని కబోధిలా జగన్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని చురకలు అంటించారు.

ఇప్పటికీ మహిళలపై నేరాలు కొనసాగడానికి జగన్ రెడ్డి పాలనా కాలంలో పెంచిపోషించిన గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యమే కారణమని అన్నారు.

# ప్రభుత్వ విధానాలను సరళతరం చేసి రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూలంగా మార్చండి

## : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

సచివాలయం,నవంబర్ 7,ప్రభాతవార్త : రాష్ట్రంలో న ా త న ం ా ఎంఎస్ఎంఈ ల ఏర్పాటును పెంచే దిశగా సత్వర చర్యలు తీసుకోవాలని ఎంఎస్ ఎంఈల పై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మ ధ్య త ర హ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సచివాలయంలో ఎంఎస్ఎంఈ శాఖ పనితీరుపై మంత్రి శ్రీనివాస్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను సరళతరం చేసి మరిన్ని సంస్థలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవలాని సూచించారు. కేంద్రప్రభుత్వ ఆధ్వ ర్యంలో ఉన్న ఎంఎస్ఎంఈ పథకాలన్నింటిని వినియోగించుకునేందుకు తీసుకోవాలి ్సన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఔత్సా హి కులకు అను కూలమైన వాతావరణాన్ని తయారుచేసి, పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్ి్షంచడం ద్వారా నిరుద్యోగ సమస్యకు తగిన పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఒక ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త నినాదాన్ని క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సత్వర చర్యలు ఉండాలని మంత్రి శ్రీనివాస ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో పరిశ్రమల శాఖకార్య దర్శి యువరాజ్, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఎండి నందని సలారియా తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో కుర్చీ పోరు..

## మేయర్‌తో వాగ్వాదానికి దిగిన కడప ఎమ్మెల్యే..

## ఎమ్మెల్యే తీరుకు నిరసనగా పాలకవర్గం వాకౌట్..

కడప కార్పొరేషన్, నవంబర్ 7 ప్రభాతవార్త: ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో పాలకవర్గం, మేయర్, అధికార పార్టీ ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ప్రజా సమస్యలు అటకెక్కాయి. కార్పొరేషన్ లో అవినీతి చోటు చేసుకుందని, దీనిని ఎక్కడ లేవనెత్తుతామోనని భయపడి, మహిళా ఎమ్మెల్యేకి ఇవ్వాల్సిన మర్యాద ఇవ్వకుండా కుర్చీల ఆట ఆడారని ఎమ్మెల్యే మాధవి విమర్శించారు. మేయర్ పై ఎమ్మెల్యే అవినీతి ఆరోపణలు చేయడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. గురువారం కడప నగరపాలక సంస్థలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఎక్స్ అఫీషియల్ నెంబర్‌గా సభకు హాజరైన ఎమ్మెల్యే మాధవి రెడ్డి కి వేదిక పైన కుర్చీ లేదని నిలబడి తమ నిరసన తెలియజేశారు. మైక్ తీసుకుని సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాధవి మాట్లాడారు. అజెండాకు సంబంధించిన అంశాలు కాకుండా ఇతర అంశాలు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉండడంతో మేయర్, కార్పొరేటర్లు అభ్యంతరం తెలిపారు. లేచి నిలబడి నిరసన తెలిపారు. ఎక్స్ అఫీషియో మెంబర్ గా వచ్చాను, ప్రజా సమస్యలపై మాట్లాడుతూ ఉన్నాను, అడ్డు తగల వద్దని కోరారు. దీంతో అజెండా ప్రకారము వెళ్లాలని సభ్యులు కోరారు. గతంలో తనను గౌరవించిన కార్పొరేటర్లు ఇప్పుడు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా దాడికి ప్రయత్నిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతు తనకు ఉందని, మహిళా ఎమ్మెల్యేను అవమానిస్తే మహిళలదరినీ అవమానించినట్లేనని చెప్పారు. అవినీతి బయటపడుతుందనని అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. పదేళ్లుగా మేయర్ గా ఉన్న మహిళా సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, ఎమ్మెల్యేగా ఒక మహిళ మాట్లాడుతూ ఉంటే అడ్డు తగులుతున్నారని అన్నారు. వైసిపి కార్పొరేటర్లు గోల చేయడంతో సభ రసా బసగా మారింది. మేయర్, కార్పొరేటర్లు వాకౌట్ చేసి సభ నుంచి వెళ్లిపోయారు. కార్పొరేషన్ ఎదుట టిడిపి నాయకులు మేయర్ పై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమావేశం వాయిదా అనంతరం మేయర్ తన ఛాంబర్ లో పాత్రికేయులతో మాట్లాడారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి తీరు సభలో సరిగా లేదన్నారు. కథ సమావేశంలో ఆమెను గౌరవించామని గుర్తుచేశారు. వైసిపి కార్పొరేటర్ల పై వ్యక్తిగత విమర్శకు దిగారన్నారు.

# దేవాదాయశాఖలో 500 పోస్టులు భర్తీ

## దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయశాఖలో ఖాళీగా ఉన్న వివిధ క్యాడెర్లలోని అధికారులు,అర్చకుల పోస్టులను 500ల పోస్టులను త్వరలో భర్తీ చేస్తామనిఎండోమెంట్స్ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఏపీలో దేవాలయాలన్నీ పరిశుభ్రత, ఆధ్యాత్మికతలో కళకళలాడేట్లుగా అధికారులందరూ పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆలయానికి ఒక చరిత్ర ఉందని దానిని కాపాడే విషయంలో నిర్లిప్తత ఉండకూడదన్నారు. విజయవాడలోని దేవాదాయశాఖ కార్యాలయంలో ఆ శాఖ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్తీక మాసంలో నిర్దేశించిన ప్రాంతాల్లో చతుర్వేద సభలు నిర్వహించాలని, అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గడచిన నాలుగు నెలల కాలంలో దేవాదాయ శాఖలో అనేక మార్పులు తీసుకుని వచ్చామని, ఇంతవరకు దేవాదాయ శాఖ అంటే చాలా చిన్నదిగా భావించే అందరి భ్రమలను తొలగిస్తూ ఈ శాఖ ఎంతో గొప్పది అనే విధంగా పేరు సాధించామని, ఈ పేరు చిరకాలం నిలిచిపోయేలా అధికారులందరూ సమిష్టిగా పనిచేయాలన్నారు. 50 వేలకు పైబడిన ఆదాయం ఉన్న దేవాలయాల్లోని అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలు ఉండేలా నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తుకు తెస్తూ, దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో అదనంగా ఇద్దరి సభ్యులను నియమించాలన్న నిర్ణయానికి సంబంధించిన ఆర్డినెన్స్ త్వరలో జారీ అవుతుందన్నారు. నిర్దేశిత కాలపరిమితితో, స్పష్టమైన మార్గదర్శకాలతో సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ ను వెలువరిస్తామన్నారు. దసరా నవరాత్రుల సందర్భంగా కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన వేద సభలో వేదపారాయణం పండితులనే కాకుండా పామరులను కూడా ఉత్తేజితం చేసిందని, దానిని ఒక ప్రాంతానికే పరిమితం చేయకుండా, వేద పఠనం విశిష్టత, వేద స్ఫూర్తి నలుదిశలా కొనసాగుతూ, దాని అర్థాన్ని తెలుసుకోవాలనే ఉత్సుకత అందరిలో వచ్చేలా చూడాలన్న లక్ష్యంతో ఉమ్మడి జిల్లాలన్నిటా వేద సభలను నిర్వహించాలన్నారు. వేదాధ్యయనం చేసి, ఉపాధి కోసం ఎదురు చూస్తున్న వేద పండితులకు , యువగళం స్ఫూర్తితో సంభావన పేరుతో నెలకు 3 వేల ను అందించేందుకు ఉత్తర్వులు జారీ చేశామని, ఈ పథకం కింద గుర్తించిన సుమారు 600 మందికి త్వరలోనే ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఈ లబ్ధిని అందించనున్నామన్నారు.

# శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

## -వేదోక్తంగా కార్తీకమాస పూజలు



సహస్ర లింగార్చన నిర్వహిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 7, ప్రభాత'వార్త' :** పవిత్ర కార్తీకమాసం షష్టి సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీదేవసేనా సమేత స్వయంభూ శ్రీ సుబ్రహ్మణ్య స్వామివార్లకు కళ్యాణోత్సవాన్ని వైభవంగా గురువారం నిర్వహించారు. సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువు కుమార్తె శ్రీవల్లీ, త్రిలోకాధిపతి దేవసేనలను పెండ్లికుమార్తెలుగా, ఆదిదంపతుల గారాలపుత్రుడు శ్రీ సుబ్రహ్మణ్యుని పెండ్లికుమారునిగా చూడముచ్చటగా అలంకరించిన అర్చకస్వాములు వేదమంత్రాల నడుమ మంగళవాయిద్యాల ఘోషతో కళ్యాణక్రతువును నిర్వహించగా భక్తుల జయజయ ధ్వానాల నడుమ పూజాదికాలు నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు.

- వేదోక్తంగా శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:

దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు గురువారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఒ కెఎస్ రామారావు ప్రకటించారు.

- దుర్గమ్మ సన్నిధిలో నృత్యనీరాజనం:

దుర్గమ్మ ఆలయంలో గురువారం విజయవాడకు చెందిన శ్రీ నటరాజ నృత్యాలయం ఆచార్యులు కృష్ణవేణి, నళిని ల శిష్యబృందం మూషికవాహన, గరుడగమన, హిమగిరితనయే, నమశివాయ, పలుకే బంగారమాయెనా, నవదుర్గస్వరూపిణి, భో శంభో, రామాయణ శపథం, అఖిలాండేశ్వరి, వేగిరి నందిని లకు అనుగుణంగా నృత్యరీతులను ప్రదర్శించారు. ఇఒ కెఎస్ రామారావు వారికి బహుమతి ప్రధానం చేశారు. దుర్గమ్మవారి ప్రసాదాలను అందించారు. డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు చిన్నారులను, వారి గురువులను అభినందించారు.

# ఆర్‌బి కాంట్రాక్ట్ బిడ్‌లకు అర్హత కాల పరిమితి పదేళ్లకు పెంపు

## - మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి నిర్ణయం..



**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కాంట్రాక్టర్లు అందరికీ మేలు చేసే విధంగా 5 ఏళ్ల బ్లాక్ పీరియడ్ కాల పరిమితిని 10 ఏళ్లకు పెంచుతూ రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు ఈ విషయాన్ని ఆయన మీడియాకు వెల్లడించారు.. గత 5 ఏళ్ల కాలంలో రాష్ట్రంలో కాంట్రాక్టర్లు పెద్దగా అభివృద్ధి పనులు చేపట్టిన దాఖలా లేదు.. దీనికి ప్రధాన కారణం.. 3 ఏళ్ల పాటు కరోనా కారణంగా అభివృద్ధి పనులు జరగకపోవడం ఒకటైతే, మరోవైపు గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి ఊసే లేని పక్షంలో, ఆయా కాంట్రాక్టర్లకు పనులు చేసే అవకాశం రాలేదు.. ఒకవేళ అభివృద్ధి పనులు చేపట్టినా, బిల్లులు రాకపోవడం, లేదంటే అవి సకాలంలో పూర్తికాకపోవడం వంటి సమస్యలతో నేడు వారంతా ఆర్ బీ కాంట్రాక్టర్లుగా బిడ్ వేసేందుకు అర్హత కోల్పోయే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. దీంతో నేడు రాష్ట్రంలోని మెజార్టీ కాంట్రాక్టర్లు ఆయా కాంట్రాక్ట్ పనులు చేపట్టడానికి తగిన అర్హత లేకుండా పోయింది.. ముఖ్యంగా రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఆర్ బీ శాఖలో జరగబోయే రోడ్ల అభివృద్ధి మరమ్మతులు వంటి పనులు చేపట్టేందుకు, గతంలో 5 ఏళ్ల కాల పరిమితిలో ఆయా కాంట్రాక్టర్లు చేపట్టిన పనులు, టర్నోవర్ వంటివి ప్రాతిపదికగా తీసుకుంటే మెజార్టీ కాంట్రాక్టర్లు నేడు నష్టపోయే పరిస్థితి ఉంది.. ముఖ్యంగా 5 సంవత్సరాల కాల పరిమితిని అర్హత గా తీసుకోవడం వల్ల మెజార్టీ కాంట్రాక్టర్ లు, సామర్థం ఉన్నా, అర్హత లేక ఆయా కాంట్రాక్ట్ పనులు చేపట్టే అవకాశం కోల్పోతారు.. ఈ నేపథ్యంలో చిన్న, మధ్య తరగతి కాంట్రాక్టర్ల నుంచి వచ్చిన వినతుల మేరకు ఆర్ బీ శాఖ తరపున కాంట్రాక్టర్ల అందరి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బ్లాక్ పీరియడ్ ను 5 నుంచి 10 ఏళ్లకు పెంచాలనే సానుకూల నిర్ణయం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీసుకోవడం జరిగింది.. దీంతో రాష్ట్రంలోని మెజార్టీ కాంట్రాక్టర్లకు ఆర్ బీ పనుల టెండర్లలో పాల్గొనే అవకాశం కల్పించేందుకు వీలుపడుతోందని మంత్రి తెలిపారు.

# నాణ్యమైన మద్యం లక్ష్యంగా నూతన ప్రామాణికాల మేరకు పరీక్షలు: మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** నాణ్యమైన మద్యం లక్ష్యంగా నూతన ప్రామాణికాల మేరకు పరీక్షలు ప్రాంతీయ ప్రొబెషనరీ, ఎక్సైజ్ లేబొరేటరీలలో అత్యాధునిక గ్యాస్ క్రోమోటోగ్రఫీ బ్లైండ్ పరీక్షకు 9, ఎక్స్ ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ పరీక్షించడానికి 13 పారామితులు మద్యం వినియోగదారుల ఆరోగ్య సంరక్షణకు ఉపకరించేలా ప్రభుత్వ చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర అబ్కారీ, మద్య నిషేద శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు..నాణ్యమైన మద్యంను వినియోగదారులకు అందించాలన్న లక్ష్యం మేరకు ప్రభుత్వం నూతనంగా విభిన్న ప్రమాణికాలు మేరకు పరీక్షలు నిర్వహిస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఇప్పటి వరకు కేవలం ఎక్స్ ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (ఇఎన్ఎ) నమూనాలను పరీక్షించి అరు రకాల ప్రమాణికాలను మేరకు పరిశీలించేవారని ఇప్పుడు ఈ విధానాన్ని పూర్తిగా ఆధునీకరించామన్నారు. ప్రాంతీయ ఎక్సైజ్ లాబొరేటరీలలో ఆరు ప్రాథమిక ప్రమాణీకాలను మేరకు ఎక్స్ ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ నమూనాలను ఇథైల్ ఆల్కహాల్, అసిడిటీ, ఆల్డిహైడ్స్, మిథనాల్, నీటిలో కలయిక మాత్రమే నిర్వహించేవారన్నారు. మరో వైపు ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ రూపంలో ఉత్పత్తి అయ్యే విస్కీ, బ్రాందీ, వోడ్కా, జిన్, రమ్ లకు సంబంధించి బాటిలింగ్ చేయడానికి ముందు మిశ్రమ నమూనాలలో ఆల్కహాల్ శాతం (స్ట్రెంత్) మాత్రమే లెక్కిస్తున్నారు. ఇలా కేవలం ఒక పరామితి మాత్రమే ఇప్పటి వరకు పరీక్షించబడుతుండగా, ప్రభుత్వ అదేశాల మేరకు ఇప్పుడు ఈ విధానాలలో సమూల మార్పులు తీసుకువచ్చారు. ఆధునిక సాంకేతిక ఆలంబనగా ముందడుగు వేస్తున్నారు. ఎక్స్ ట్రా న్యూట్రల్ ఆల్కహాల్, బ్లైండ్ (బాటిలింగ్ కు ముందు సిద్ధం చేసిన నమూనా) లను పరీక్షించడానికి గ్యాస్ క్రోమోటోగ్రఫీని విదానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని కొల్లు రవీంద్ర వివరించారు. ఇది సాంకేతికంగా ఉన్నతమైన విధానంగా గుర్తింపు పొందింది. వైజాగ్, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, కాకినాడలలోని రీజనల్ ప్రొబెషనరీ, ఎక్సైజ్ లేబొరేటరీల ద్వారా బాటిలింగ్ కు ముందు అన్ని రకాల మద్యంను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్), ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఉండేలా వివిధ రకాల ఆల్కహాల్, మద్యం కోసం పరీక్షా పారామితులు విస్తరించామని తెలిపారు. ఆధునీకరించబడిన పరీక్షలను అనుసరించి ఎక్స్ ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (ఇఎన్ఎ) పరీక్షించడానికి పదమూడు 13 పారామితులు సిద్ధం చేసారు. బ్లైండ్ (విస్కీ, బ్రాందీ, వోడ్కా జిన్) పరీక్షించడానికి తొమ్మిది పారామితులు నిర్ణయించారు. నూతన ప్రామాణీకాల అమలు ఫలితంగా కెమికల్ రియాక్షన్ వంటి పరిస్దితులను అడ్డుకోగలుగుతామన్నారు.

# సాగునీటికి ప్రతిపాదనలే కాదు నిధులు కావాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్



**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** జిల్లాలోని సాగునీటి వనరుల అభివృద్ధి కోసం అధికారులు ప్రతిపాదనలకే పరిమితం కాకుండా నిధులు రాబట్టాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పిఏబిఆర్ రిజర్వాయర్‌ను 11, 10 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించాలని నిర్ణయించి మూడు దశాబ్దాలు పూర్తయినా ఇప్పటికీ అమలు కాలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం మరోసారి పిఎబిఆర్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. 1994లో ప్రారంభమైన ఈ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి తగ్గట్టుగా భూ సేకరణ ఇప్పటి వరకు జరగలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్పా లక్ష్యం నెరవేరలేదు. దీనివల్ల తుంగభద్ర డ్యామ్‌లో నీరు ఉన్నప్పటికీ రిజర్వాయర్‌లో నిలువ పెట్టుకునే అవకాశం లేకుండా పోయింది. ఈ నెలలో ప్రవేశ పెడుతున్న రాష్ట్ర బడ్జెట్‌లో ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాకు ఉన్న ఒకే ఒక నికర సాగునీటి వనరు తుంగభద్ర డ్యాం అక్కడి నుండే తెలిసి ద్వారా వస్తున్న నీటిలో కొంత భాగాన్ని పిఏబిఆర్‌లో నిలువ పెట్టి జిల్లాలోని శ్రీ సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాలకు ఉపయోగిస్తున్నారు. ఈ రిజర్వాయర్‌లో 11 టీఎంసీలు నిలువ పెట్టుకోగలిగితే లక్షన్నర ఎకరాలకు నీటి భద్రత కలిపించే అవకాశం ఉంది. కర్ణాటక సరిహద్దు నుంచి ఆంధ్రలోకి ప్రవేశించే తుంగభద్ర నీటిని కాపాడుకునేందుకు ఉంతకల్లు దగ్గర ఒక రిజర్వాయర్ నిర్మించాలని 15 సంవత్సరాల క్రితం చేసిన ప్రతిపాదనను కూడా ఈ బడ్జెట్‌లో పూర్తి చేయాలన్నారు. ఈ రెండు రిజర్వాయర్ల ద్వారా జిల్లాలో తాగు, సాగునీటి వనరులను అభివృద్ధి చేయాలి, గత నెల 15 నుంచి 21 వరకు సిపిఎం ఆధ్వర్యంలో సాగునీటి వనరుల కోసం బస్సు యాత్ర, కలెక్టర్ ఆఫీస్‌ముందు ధర్నా చేశాము. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులతో సమీక్షింస్తుండడం మంచి పరిణామం. వారి ప్రయత్నాలు ఆచరణలో నెరవేరేటట్లు బడ్జెట్ నిధులు కేటాయింపుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జిల్లాలోని ఎంఎల్ఏలకు సిపిఎం తరుపున విజ్ఞాపన పత్రాలు అందజేస్తామని గుర్తు చేశారు. సాగునీటి వనరులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి చేయడం ద్వారా ఈ ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని సిపిఎం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని కోరుతున్నదన్నారు.

# సాగునీటి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి : సిపిఎం డిమాండ్



**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా వెనుకబాటుకు కారణమైన సాగునీటి ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా సీపీఎం పార్టీ చేస్తున్న ఆందోళనలో భాగంగా బుధవారం అనంతపురం అర్బన్ స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌ని కార్యాలయంలో కలిసి అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి సాగునీటి ప్రాజెక్టుల కోసం రేపు పెట్టే బడ్జెట్‌లో నిధులను కేటాయించేలాగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలను కోరుతూ బుధవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. ఒకవైపు వర్షాలు అధికమై తుంగభద్ర డ్యాం ఇప్పటికే మూడు సార్లు పొంగి పొర్లుతున్న అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి చెరువుల్లో చుక్క నీరు లేకుండా పోయిందని తెలిపారు. వరదలు వచ్చినప్పుడు వృథాగా పోతున్ననీరును కాలువల ద్వారాచెరువులకు కుంటలకు మళ్లిస్తేరైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.హెచ్ఎల్‌సి పనులను ఆధునీకరించడం లేదని తెలిపారు. కావున మీరు రాబోయే బడ్జెట్‌లో సాగునీటి కోసం నిధులను కేటాయించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీరు తెలిపిన విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనంతపురం జిల్లాను సస్యశ్యామలం జిల్లాగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్ర, సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి, నగర నాయకులు వెంకటనారాయణ, ముర్తుజ, ఇర్ఫాన్, లక్ష్మీనారాయణ, వీరస్వామి, ఎర్రిస్వామి, ఏటిఎం నాగరాజు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్‌గా బాధ్యతలు స్వీకరించిన 'బైరా'

## ఎపిపిలు నిందితులకు శిక్షలు పడేలా ప్రాసిక్యూషన్‌ను నిర్వహించాలన్న 'బైరా', నూతన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్న వైనం, బైరాను అభినందించిన పలువురు ప్రముఖులు



**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్‌గా బైరా రామకోటేశ్వరరావు గురువారం పదవీ భాధ్యతలను స్వీకరించారు. బుధవారం ఉదయం లబ్బీపేట లోని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ వి.రాజేంద్రప్రసాద్, ఎం.విజయ,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లాం అజయ్ ప్రేమకుమార్‌ల సమక్షంలో కరతాళ ధ్వనుల మధ్య భాధ్యతలను ఆయన స్వీకరించారు. 1998లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకమైన ఈయన గుడివాడలో పనిచేసారు. అనంతరం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పదోన్నతి పొందారు. బెజవాడలో ప్రాసిక్యూషన్స్ డిప్యూటీ డైరెక్టర్‌గా,జాయింట్ డైరెక్టర్‌గా,అదపు డైరెక్టర్‌గా,డైరెక్టర్‌గా పదోన్నతులు పొంది,ప్రతి పదవికి వన్నె తెచ్చే విధంగా భాధ్యతాయుతంగా వ్యవహరించారు. అయితే 2020లో గత వైసిపి ప్రభుత్వం ఆయనను వేధింపులకు గురి చేసింది. దానిలో భాగంగా ఆయనను అనంతపురం పోలీసు ట్రైనింగ్ కళాశాలకు బదిలీ చేసింది. దాంతో దానిని తీవ్రంగా విభేధించిన ఆయన సదరు ఉత్తర్వులపై రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. వాదోపవాదాల అనంతరం బైరాను నగరంలోనే నియమించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తన తీర్పులో ఉటంకించినప్పటికి అప్పటి వైసిపి ప్రభుత్వం ఆ తీర్పును అమలు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తుండటంతో సదరు ఉత్తర్వుల అమలు కోసం ఆయన తిరిగి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కోర్టు ధిక్కరణ పిటీషన్‌ను దాఖలు చేశారు. దాంతో ఎట్టకేలకు వైసిపి ప్రభుత్వం బైరాను విజయవాడలో అదనపు డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 2023లో కడప జిల్లా గాలివీడు మండలాధ్యక్షుడు(వైసిపి),వైసిపి లీగల్‌సెల్ అధ్యక్షుడైన జల్లా సుదర్శనరెడ్డిని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్‌గా గత ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని విభేధించిన ఈయన సదరు ఉత్తర్వులను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. దీంతో సుదీర్ఘ వాదోపవాదాల అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో సుదర్శనరెడ్డి నియామకం చెల్లదని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు నివ్వడంతో,ప్రభుత్వం బైరా రామకోటేశ్వరరావును తాత్కాలికంగా డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్‌గా నియమించింది.బుధవారం ఆయనను డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్‌గా నియామకం చేస్తూ ఆదేశాలు జారీ చేయడంతో గురువారం ఆయన పదవీ భాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఈ పదవిలో నియమించిన సిఎం చంద్రబాబునాయుడు,హోం మంత్రి అనిత,ప్రిన్సిపల్ సెక్రటరీ విశ్వజిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.పాసిక్యూటర్లందరూ భాధితులకు న్యాయం జరిగే విధంగా తమ భాధ్యతలను నిర్వర్తించాలని, నిందితులకు కఠిన శిక్షలు పడేలా ప్రాసిక్యూషన్ వ్యవస్థను పటిష్టపర్చాలని,ప్రతి నెలా సమీక్షా సమావేశాలను నిర్వహించాలని, కొత్త చట్టాలపై అవగాహన పెంపొందించుకొని పోలీసులతో సమన్వయం చేసుకుంటూ భాధితునికి న్యాయం జరిగే విధంగా ప్రాసిక్యూటర్‌లు వ్యవహరించాలన్నారు.

పదవీ భాధ్యతలను స్వీకరించిన ఆయనను పలువురు న్యాయవాదులు,ప్రాసిక్యూషన్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించి,దుశ్శాలువతో సత్కరించారు.టిడిపి నాయకులు కళ్ళే నాగేశ్వరరావు,ముప్పూరి హరీష్,జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ వి.రాజేంద్రప్రసాద్, ఎం.విజయ తదితరులు ఆయనను అభినందించారు.

# భూటాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో మరో ముందడుగు

## భూటాన్ ప్రధాని, అసోం గవర్నర్‌తో కలిసి ఇమ్మిగ్రేషన్ చెక్‌పోస్ట్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** భారత్-భూటాన్ దేశాల మధ్య మధ్య నేడు చారిత్రక పరిణామం చోటు చేసుకుంది. అసోంలోని దరంగా వద్దనున్న భూటాన్ సరిహద్దుల్లో ఇమిగ్రేషన్ చెక్ పోస్ట్ ప్రారంభమైంది. భూటాన్ ప్రధానమంత్రి శెరింగె తోబ్గే, అసోం గవర్నర్ ఆచార్య లక్ష్మణ్ ప్రసాద్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా చేతుల మీదుగా ఇమిగ్రేషన్ చెక్‌పోస్ట్ ప్రారంబించారు. ఈ చెక్‌పోస్ట్ ఏర్పాటుతో ఇరు దేశాల ప్రజల మధ్య రవాణా సౌకర్యాలు మరింత సులభతరం కానున్నాయి. చెక్‌పోస్టు ఏర్పాటుతో భారత్‌కు రవాణా ఖర్చుల భారం చాలా మేరకు తగ్గనుంది. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు మరింతగా పెరగనున్నాయి. వ్యాపార, వాణిజ్య, సేవా కార్యకలాపాలను సులభతరం కానుంది. ఈ చారిత్రాక పరిణామం నేపథ్యంలో అసోంలోని దరంగా వద్ద ఏర్పాటు చేసిన ఇమిగ్రేషన్ చెక్ పోస్టు ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడారు. ఇమిగ్రేషన్ చెక్ పోస్ట్ ప్రారంభంతో భారత్, భూటాన్ దేశాల బహుళ సంబంధాన్ని మరింత సన్నిహితం చేయడంతోపాటు ద్వైపాక్షిక సంబంధాలలో ప్రామాణికత ఏర్పడిందన్నారు. భారత-భూటాన్ సంబంధాలు పరస్పర గౌరవం, సాంస్కృతిక సౌభ్రాతృత్వం, గొప్ప విశ్వాసంపై నిర్మించబడ్డాయన్నారు. ఇరుదేశాల మధ్య స్నేహం, సహకారం, సామాజికత భాగస్వామ్యానికి సాక్ష్యమన్నారు. ఇరు దేశాల భాగ స్వామ్యం సహకార భద్రతా పునాదులు. నీటి వనరులు, విద్యుత్ ఉత్పత్తి, సమాచార, ఆరోగ్యం, సాంస్కృతిక మార్పిడి, వ్యవసాయం, అంతరిక్ష పరిశోధన, విద్య వంటి కీలక రంగాలకు విస్తరించిందన్నారు. ఇమిగ్రేషన్ చెక్ పోస్టు ఏర్పాటు వల్ల రవాణా, వాణిజ్య తోడ్పాటు అందించడం మాత్రమే కాకుండా పొరుగున ఉన్న దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయాలన్న భారత్ దృష్టికోణానికి ప్రతీకగా నిలుస్తుం దన్నారు. హోంశాఖ పరిధిలోని ల్యాండ్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సరిహద్దుల వద్ద అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునిక మౌలిక వసతులు కూడా అందిస్తుందన్నారు. అదేవిధంగా ప్రయాణికులకు, వ్యాపారులకు సౌకర్యవంతమైన, భద్రత, సమర్ధ వంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తోందన్నారు. దరంగా ఇమిగ్రేషన్ చెక్ పోస్ట్ ద్వారా పొరుగు దేశాలతో ఆర్థిక సహకార, సామాజిక సంబంధాల్లో నూతన అవకాశాలను సృష్టించేందుకు అవసరమైన డిజిటల్ మార్గాలను అన్వేషిస్తోందన్నారు. సరిహద్దుల వ్యాపారంలో విప్లవాత్మక మార్పులకు, భద్రతను పెంచడానికి అత్యాధునిక వనరులను ల్యాండ్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సమకూర్చిందన్నారు. అదేవిధంగా ల్యాండ్ పోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్ పార్కింగ్ రిజర్వేషన్, ఆటోమేటెడ్ స్టోరేజ్, సులభతర నియంత్రణ అనుమతులు వంటి సౌకర్యాలతో ల్యాండ్ పోర్ట్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేస్తుంద న్నారు. ఇది కేవలం ఆపరేషనల్ సమర్థతను పెంచేదే కాకుండా, సరకు మరియు ప్రయాణికుల భద్రతను కూడా మెరుగుపరుస్తోందన్నారు. ల్యాండ్ పోర్ట్ విస్తరణ కేవలం రోడ్డు మార్గం వరకు పరిమితం కాదన్నారు. మల్టీ మోడల్ కనెక్టివిటీకి మార్గం సుగమమైందన్నారు. రైల్వే, అంతర్రాష్ట్ర జలమార్గాలను రోడ్డుకు కనెక్ట్ చేసి పొరుగుదేశాలతో మరింత వాణిజ్య సామర్థ్యాన్ని పెంపొందించడమే ల్యాండ్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా లక్ష్యమన్నారు.

# 'నాకొక పెళ్లాం కావాలి' హీరో స్టైల్ శ్రీను

ఓ మై లవ్, 18 టు 25 బళ్లారి, దర్బార్.. వంటి కన్నడ హిట్ సినిమాలకు దర్శకత్వం వహించి టాలెంటెడ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న స్టైల్ శ్రీను ఇప్పుడు తెలుగు కన్నడ భాషల్లో హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఫీల్ గుడ్ మూవీస్ చేసి కన్నడ ప్రేక్షకుల మనసులో మంచి పేరు తెచ్చుకున్న స్టైల్ శ్రీను దర్శకత్వంలో వచ్చిన కన్నడ చిత్రం ఓ మై లవ్ 50 రోజులు పూర్తి చేసుకొని ఘన విజయం సాధించింది. అదే జోష్‌తో ఉన్న స్టైల్ శ్రీను ఇప్పుడు నాకొక పెళ్ళాం కావాలి అనే చిత్రం ద్వారా హీరోగా రానున్నారు. ఈ చిత్రానికి హరి అల్లినేని దర్శకుడిగా పరిచయం కాను



న్నారు. ఇప్పుడు ఈ సినిమా కథకు సూటయ్యే హీరో స్టైల్ శ్రీనుకి పిల్లని ( హీరోయిన్) వేతికె పనిలో ఉన్నట్టు తెలుస్తుంది. అలానే కొంతమంది చిత్ర యూనిట్ టెక్నీషియన్లను ఎంపిక చేసే పనిలో ఉన్నారు. ఈ సందర్భంగా హీరో స్టైల్ శ్రీను మాట్లాడుతూ, తెలుగు, కన్నడ బాషల్లో హీరోగా నా తొలిసినిమా ఇది. తెలుగులో సినిమా చేయడం చాలా సంతోషంగా ఉంది. దర్శకుడు హరి అల్లినేని ఇప్పటికే స్క్రిప్ట్ పని పూర్తి చేశారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఈ సబ్జెక్టు ప్రతి ఒక్కరిని అలరిస్తుంది అని అన్నారు. డైరెక్టర్ హరి అల్లి నేని మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులకు నచ్చే విధంగా స్క్రిప్టు బాగా వచ్చింది. జనవరిలో సెట్ మీదకి తీసుకెళ్ల బోతు న్నాం. సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను, టెక్నికల్, కాస్ట్ అండ్ క్రూ త్వరలోనే ప్రకటించ బోతున్నాం అని అన్నారు.

# 'లక్కీ భాస్కర్' సక్సెస్ అవ్వడం అదృష్టం

మహానటి, సీతారామం వంటి విజయవంత మైన చిత్రాల తర్వాత మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ తెలుగులో నటించిన హ్యాట్రిక్ చిత్రం లక్కీ భాస్కర్. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య లక్కీ భాస్కర్ చిత్రాన్ని నిర్మించారు. ప్రతిభగల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం




వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడు. దీపావళి కానుకగా థియేటర్లలో అడుగుపెట్టిన ఖిలక్కీ భాస్కర్‌ఖి, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ సంచలన వసూళ్లతో దూసుకుపోతోంది. సార్ వంటి ఘన విజయం తర్వాత వెంకీ అట్లూరి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కాంబినేషన్ లో వరుసగా మరో బ్లాక్ బస్టర్ నమో దైంది. ఈ నేప థ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన దర్శకుడు వెంకీ అట్లూరి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. **లక్కీ భాస్కర్ విజయం ఎలాంటి సంతృప్తిని ఇచ్చింది?** చాలా చాలా సంతృప్తిని ఇచ్చింది. అందరూ కథ విని బాగుంది అన్నారు. కొందరు మాత్రం కథ బాగుంది కానీ, కమర్షియల్ గా వర్కౌట్ అవుతుందా అనే సందేహం వ్యక్తం చేశారు. అలాంటి సమయంలో సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ నాకు చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు చేరువ అవుతుందని భరోసా ఇచ్చారు. **సెట్‌లో దుల్కర్ ఎలా ఉండేవారు?** సినిమా సెట్‌లో హీరోనే మెయిన్ పిల్లర్. హీరో డల్‌గా ఉంటే సెట్ మొత్తం డల్‌గా ఉంటుంది. దుల్కర్ ఉదయం రావడమే ఫుల్ ఎనర్జీతో వచ్చేవారు. **నాగవంశీ గారు విడుదలకు ముందు ఇందులో తప్పు చూపిస్తే పార్టీ ఇస్తా అన్నారు కదా.. మొదటి నుంచి ఆయన అంతే నమ్మకంతో ఉన్నారా?** మొదట కథ రాసుకున్నప్పుడు ఇంత భారీ సినిమా అవుతుందని నేను అనుకోలేదు. నిజమైన లొకేషన్స్‌లో షూటింగ్ చేసి, తక్కువ బడ్జెట్‌లో పూర్తి చేయొచ్చనే ఆలోచనలో ఉన్నాను. **సీనియర్ నటులు రాంకీ గారు, బెనర్జీ గారిని తీసుకోవాలని ఎందుకు అనిపించింది?** ఒక ప్రముఖ నటుడు చాలా రోజుల తర్వాత సినిమాలో కనిపిస్తే మనకి తెలియని ఆనందం కలుగుతుంది. ఆ ఉద్దేశంతో రాంకీని, బెనర్జీని తీసుకోవడం జరిగింది. **బ్యాంకింగ్ నేపథ్యం కదా.. కథ రాసేటప్పుడు ఎలా జాగ్రత్తలు తీసుకున్నారు?** ఎంతో రీసెర్చ్ చేశాను. కొన్ని సిరీస్‌లు చూశాను. అయితే అవి టెక్నికల్‌గా సాధారణ ప్రేక్షకులు అర్థం చేసుకునేలా లేవు. **ఎడిటర్ నవీన్ నూలి గురించి?** సినిమాలు ఎడిట్ టేబుల్ మీద తయారవుతాయని భావిస్తాను. నవీన్‌తో తొలిప్రేమ సినిమా నుంచి ట్రావెల్ అవుతున్నాను. **లక్కీ భాస్కర్ విషయంలో వచ్చిన గొప్ప ప్రశంస ఏంటి?** ఒక్కటని కాదు, ఒక్కరని కాదు. అందరూ సినిమా బాగుందని ప్రశంసిస్తున్నారు. **ఈ సినిమాపై త్రివిక్రమ్ ప్రభావం ఏమైనా ఉందా?** ఈసినిమా విషయంలో ఒకనిర్మాతగా ఏం చేయాలోఅదేచేశారు.

# 'మెకానిక్ రాకీ' 'ఐ హేట్ యూ మై డాడీ' సాంగ్



మాస్ కాదాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ మెకానిక్ రాకీతో అలరించడానికి రెడీగా వున్నారు. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్ మెంట్స్ పై నిర్మిస్తున్నారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఇంట్రస్టింగ్ టీజర్, ట్రైలర్ చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. మెకానిక్ రాకీ రాకీ మొదటి రెండు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. మేకర్స్ ఐ హేట్ యూ మై డాడీ సాంగ్ రిలీజ్ చేశారు. జేక్స్ బిజోయ్ ఈ సాంగ్‌ని థంపింగ్ బీట్స్‌తో క్యాచి నెంబర్‌గా కంపోజర్ చేశారు. ఫాదర్ అండ్ సన్ బాండింగ్‌ని హ్యూమరస్ అండ్ ఎంటర్ టైనింగ్‌గా ప్రజెంట్ చేసిన ఈ సాంగ్‌ని స్టార్ సింగర్ రామ్ మిరియాల తన మెస్మరైజింగ్ వాయిస్‌తో ఎనర్జిటిక్‌గా పాడారు. సనారే రాసిన లిరిక్స్ ఆకట్టుకున్నాయి. ఈ సాంగ్ లో ఫాదర్ అండ్ సన్‌గా నరేష్, విశ్వక్ సేన్ బాండింగ్ అందరికీ కనెక్ట్ అయ్యేలావుంది. విశ్వక్‌డ్యాన్స్ మూమెంట్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచాయి. క్యాచిట్యూన్, లిరిక్స్, ఎనర్జిటిక్ వోకల్స్, సూపర్బ్ పెర్ఫార్మెన్స్‌లతో ఈ సాంగ్ ఇన్స్టంట్ చార్ట్ బస్టర్‌గానిలిచింది. ఈచిత్రంలో మీనాక్షిచౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.

# 'ధూం ధాం' ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

**చేతన్ కృష్ణ,** హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు హీరో చేతన్ కృష్ణ. నాకు యాక్టింగ్ అంటే ప్యాషన్. సినిమాల్లోకి రావాలని ఎప్పటినుంచో కోరిక. ఫస్ట్ ర్యాంక్ రాజు, బీచ్ రోడ్ చేతన్, రోజులు మారాయి, గల్ఫ్ అనే మూవీస్ చేశాను. ఆ సినిమాల్లో కొన్నింటికి మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. ప్రేక్షకుల నుంచి గుర్తింపు వచ్చింది. నాకు గోపీ మోహన్ స్క్రిప్ట్స్ ఇష్టం. సకుటుంబంగా ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసేలా ఆయన స్క్రిప్ట్స్ ఇస్తారు. అలాంటి మూవీ ఒకటి నేనూ చేయాలని అనుకున్నాను. ఇప్పటిదాకా విభిన్న తరహా చిత్రాల్లో నటించాను. ఒకసారి ఒక బిగ్ మూవీ చేద్దామని ధూం ధాం మొదలుపెట్టాం. తండ్రీ కోసం కొడుకు, కొడుకు కోసం తండ్రి ఎక్కడిదాకా అయినా వెళ్తారు అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించాం. దానికి అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించాం. మా మూవీలో ఫాదర్ తన కొడుకు అన్నింట్లో ది బెస్ట్‌గా ఉండాలనుకుంటాడు. ఆయన చేసిన గారాబంతో కొడుకు మరింత అల్లరిగా తయారవుతాడు. తన వల్ల ఒక అమ్మాయి జీవితంలో ఏర్పడిన సమస్యకు తనే పరిష్కారం చూపించాలని ప్రయత్నం చేస్తాడు. మా మూవీలో చాలా మంది పేరున్న ఆర్టిస్టులు ఉన్నారు. వారితో పాటు నటించడానికి బాగా ప్రిపేర్ అయ్యేవాడిని. వాళ్ల టైమింగ్‌తో మ్యాచ్ చేసేందుకు ప్రయత్నించా. వెన్నెల కిషోర్ టైమింగ్ పట్టుకోవడం కష్టమైంది. ఆయన సినిమా సెకండాఫ్‌లో వస్తారు. సినిమా మొత్తం ఉంటారు. ఈ సెకండాఫ్ మొత్తం పెళ్లి ఇంట సందడితో సాగుతుంది. ఇదే మా ధూం ధాం సినిమాకు ఆకర్షణగా నిలుస్తుంది. సెకండాఫ్‌లో థియేటర్ నిండా నవ్వులు నిండిపోతాయి. మొన్న వైజాగ్‌లో ప్రీమియర్ వేసినప్పుడు కూడా సెకండాఫ్ లో నవ్వులు తప్ప మరే సౌండ్ థియేటర్ లో వినిపించలేదు. అదుర్స్ లాంటి సినిమాల్లో హీరో ఒక ఫేమస్ కమెడియన్ పక్కనే ఉంటూ కథ సాగుతుంది. అలా ధూం ధాంలో కూడా నేను వెన్నెల కిషోర్ పక్కనే ఉంటాను. మూవీ షూటింగ్ టైమ్ లో కిషోర్ చాలా సపోర్ట్ చేశారు. సీన్స్ చేసే ముందు నాతో డిస్కస్ చేసేవారు. హెబ్బా పటేల్‌తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. తను షూటింగ్ స్టార్ట్ కాక ముందుచాలా ఎనర్జిటిక్‌గాయాక్టివ్‌గా ఉంటుంది. కెమెరా రోల్ కాగానే తన క్యారెక్టర్ లోకి మారిపోతుంది. నేను హీరోగా




మంచి పొజిషన్‌లో ఉండాలని నాన్న కోరుకుంటారు. ఈసినిమాను గ్రాండ్‌గా తెరకెక్కించారు. క్వాలిటీ పరంగా ప్రతి విషయంలో ధూంధాం సినిమా దిబెస్ట్‌గా ఉంటుంది. మైత్రీమూవీ మేకర్స్ వాళ్లు రిలీజ్ చేయడం మా సినిమాకు మరో అడ్వాంటేజ్.

# మోస్ట్ అవైటెడ్ మూవీ 'రివాల్వర్ రీటా'

నేషనల్ అవార్డ్ విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న మోస్ట్‌అవైటెడ్ ప్రాజెక్ట్ రివాల్వర్ రీటా. రాధిక శరత్‌కుమార్, రెడిన్ కింగ్స్లీ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి జే.కే చంద్రు దర్శకత్వం వహిస్తున్నారు. ప్యాషన్ స్టూడియోస్ ది రూట్ బ్యానర్స్‌పై సుధన్ సుందరం (మహారాజ్ నిర్మాత) జగదీష్ పళనిస్వామి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది. తాజాగా ఈ మూవీ ఏపీ, తెలంగాణ రైట్స్‌ని సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ హాస్య మూవీస్ రాజేష్ దండా ఫ్యాన్సీ రేటుకి దక్కించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదలచేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సీన్ రోల్డాన్ మ్యూజిక్అందిస్తున్నారు. ప్రవీణ్ కె ఎల్ ఎడిటర్, స్టంట్స్‌ని దిలీప్ సుబ్బరాయన్ సమకూరుస్తున్నారు. నటీనటులు: కీర్తి సురేష్, రాధిక శరత్ కుమార్, రెడిన్ కింగ్స్లీ.



# 'ఆదిపర్వం' ప్రీ రిలీజ్ ఈవెంట్

రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్‌టైన్ మెంట్స్ కలయికలో నిర్మించిన చిత్రం "ఆదిపర్వం". ఈ సినిమాలో మంచు లక్ష్మి, ఎస్తేర్, శివ కంఠమనేని ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మరో కీలక పాత్రను ఆదిత్య ఓం పోషిస్తున్నారు. ఎర్రగుడి నేపథ్యంలో అమ్మవారి చుట్టూ అల్లుకున్న పీరియాడిక్ ప్రేమకథతో గ్రాఫిక్స్ ప్రధానంగా "ఆదిపర్వం" చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మేగోటి. "ఆదిపర్వం" సినిమా ఈ నెల 8న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. 500కుపైగా థియేటర్స్‌లో ఆదిపర్వం సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సంజీవ్ మేగోటి మాట్లాడుతూ, మహాభారతంలో 18 పర్వాలు. మా సినిమా మొదలై 18 నెలలు అవుతోంది. ఈ నెల 8వ తేదీన ఆదిపర్వం తెలుగు, కన్నడలో రిలీజ్ చేస్తున్నాం. మరో వారం రోజుల తర్వాత తమిళం, మలయాళంలో విడుదల చేస్తాం. చిన్న చిత్రంగా మొదలై బిగ్ మూవీగా మారింది ఆదిపర్వం. ఈ చిత్రంలో గ్రాఫిక్స్, యాక్షన్ ఆకట్టుకుంటాయి. మంచు లక్ష్మికి పేరు తెచ్చే చిత్రమవుతుంది. అలాగే హనుమంతు క్యారెక్టర్‌లో ఆదిత్య ఓం నటన హైలైట్ గా నిలుస్తుంది. మా సినిమాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈనెల 8వ తేదీన రిలీజ్ అవుతున్న చిత్రాల్లో ఆదిపర్వం ది బెస్ట్ మూవీగా నిలుస్తుంది అన్నారు. నిర్మాత ప్రసన్నకుమార్ మాట్లాడుతూ టీజర్ చూసే ప్రేక్షకులు సినిమాకు వెళ్లాలా వద్దా అని డిసైడ్ అవుతున్నారు. ఆదిపర్వం కంటెంట్‌లో ప్రేక్షకుల్ని ఆకర్షించే అంశాలు ఉన్నాయి. ఆదిపర్వం పెద్ద విజయం సాధించాలని కోరుకుం టున్నా అన్నారు. సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ, సినిమాకున్న 24 క్రాఫ్టులు ఎవరి కాంట్రిబ్యూషన్‌వారు చేస్తే పర్ఫెక్ట్ మూవీ వస్తుందని చెప్పేందుకు ఆదిపర్వం నిదర్శనం. సంజీవ్‌చాలా మంచి డైరెక్టర్. ఈ సినిమాతో మరో గొప్ప ప్రయత్నం చేశారు. నిర్మాతకు డబ్బులు తీసుకొచ్చే సినిమా కావాలని కోరుకుంటున్నా అన్నారు. యాక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,



ఆదిపర్వం సినిమాలో చాలా పవర్ ఫుల్ డైలాగ్స్ ఉన్నాయి. అవి సినిమాకు ఆకర్షణగా నిలుస్తాయి. ఈ సినిమా తర్వాత సీక్వెల్ ప్లాన్ కూడా మా డైరెక్టర్ చేస్తున్నారు. ఆదిపర్వం సినిమాను ఈ నెల 8వ తేదీన తప్పకుండా థియేటర్స్‌లో చూస్తారని ఆశిస్తున్నా అన్నారు. యాక్టర్ శివ కంఠమనేని మాట్లాడుతూ ఆదిపర్వం సినిమాలో క్షేత్రపాలకుడి క్యారెక్టర్‌లో నటించాను. ఇలాంటి మంచి రోల్ ఇచ్చిన డైరెక్టర్ సంజీవ్‌కి థ్యాంక్స్ చెబుతున్నా. మంచులక్ష్మితో నాకు కాంబినేషన్‌సీన్స్ ఉంటాయి. సినిమా చాలాబాగా వచ్చింది. మీ సపోర్ట్ ఆదిపర్వంకు అందిస్తారని కోరుకుంటున్నా అన్నారు. బిగ్ బాస్ ఫేమ్ మధు (బేబక్క) మాట్లాడుతూ ఆదిపర్వం వంటి మంచి ప్రయత్నం చేసిన ఈ టీమ్ అందరికీ మీ సపోర్ట్ ఇవ్వాలి. మంచి సినిమాలను ఆదరించే మీడియా సపోర్ట్ కూడా ఉంటుందని ఆశిస్తున్నా. ఆది పర్వం టీమ్‌కు ఈ నెల 8వ తేదీన పెద్ద సక్సెస్ దక్కాలి అన్నారు. బిగ్ బాస్ ఫేమ్ సోనియా ఆకుల మాట్లాడుతూ ముందుగాఆదిపర్వం టీమ్‌కు ఆల్‌దిబెస్ట్ చెబుతున్నా. ఈ సినిమా ట్రైలర్, టీజర్ చాలా బాగున్నాయి.




# 'అమరన్' సక్సెస్ మీట్‌లో హీరో నితిన్

ప్రిన్స్ శివకార్తికేయన్, సాయి పల్లవి బ్రేవ్ హార్ట్ బ్లాక్ బస్టర్ అమరన్. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఉలగనాయగన్ కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు. నితిన్ ఫాదర్ సుధాకర్ రెడ్డి, సిస్టర్ నిఖిత రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేశారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా టీం అమరన్ బ్రేవ్ హార్ట్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్ నిర్వహించింది. హీరో నితిన్ చీఫ్ గెస్ట్‌గా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. అమరన్ బ్రేవ్ హార్ట్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్ హీరో నితిన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా ఆడియన్స్ అందరికీ థాంక్యూ. దీపావళికి మూడు సినిమాలు వచ్చాయి. ఈ మూడు సినిమాల్ని పెద్ద హిట్ చేశారు. థాంక్యూ ఆల్. అమరన్‌లో సాయి పల్లవి నేషనల్ అవార్డు విన్నింగ్ పర్ఫామెన్స్ ఇచ్చారు. అమరన్ టీమ్ అందరికీ థాంక్యు. ఈ అవకాశం ఇచ్చిన కమల్ హాసన్‌కి థాంక్యూ. జైహింద్ అన్నారు. హీరో శివ కార్తికేయన్ మాట్లాడుతూ, అమరన్ మూవీని థియేటర్స్‌లో చాలా గొప్పగా రిసీవ్ చేసుకుంటున్నారు. అందరికీ థాంక్యూ. ఆంధ్ర, తెలంగాణలో చాలామంది సినిమా చూసి ఎమోషనల్ ఏడుస్తున్న వీడియోస్ చూశాను. మీ అందరికీ మూవీ ఈ రేంజ్‌లో కనెక్ట్ అయినందుకు నేను చాలా హ్యాపీ. మేజర్ వరదరాజన్ క్యారెక్టర్ చేయడానికి ముఖ్యమైన కారణం మానాన్న. ఈ మూవీ మా నాన్నకి ఒక ట్రిబ్యూట్. ఈ సినిమాని ఇంత స్పెషల్‌గా మార్చిన ఆడియన్స్ అందరికీ థాంక్యూ. తెలుగులో చాలా మంచి కలెక్షన్స్ చేస్తుందని డైలీ కాల్స్ వస్తున్నా. ఇందు, ముకుంద క్యారెక్టర్స్‌కి ఆడియన్స్ చాలా గొప్పగా కనెక్ట్ అవుతున్నారు. తెలుగు ఆడియన్స్ అందరికీ థాంక్యూ సో మచ్. తెలుగు ఆడియన్స్ ఎప్పుడు మంచి కంటెంట్నే చూస్తారు. అది అమరన్‌తో మరోసారి ప్రూవ్ అయింది. సినిమాని ఇంత పెద్ద సక్సెస్ చేసిన అందరికీ థాంక్యూ. నితిన్ సినిమా ఇష్క్‌లో ఓ ప్రియా ప్రియ సాంగ్ నాకు చాలా ఇష్టం. చాలా చార్మింగే ఉంటారు. ఆయన డాక్టర్ సినిమా చూసి నాకు కాల్ చేశారు. మేము ఎప్పుడు ఫోన్‌లోనే మాట్లాడుకునేవాళ్ళం. ఇప్పుడు నేరుగా అమరన్ సక్సెస్ మీట్‌లో కలవడం చాలా ఆనందంగా ఉంది. రాబిన్ వుడ్‌కి బెస్ట్ విషెస్. రాబిన్ ఊడ్ బ్లాక్ బస్టర్ హిట్ కావాలని కోరుకుంటున్నాను. అమరన్‌ని ఇంత పెద్ద హిట్ చేసిన తెలుగు ఆడియన్స్ అందరికీ మరో సారి కృతజ్ఞతలు తెలిపారు. హీరోయిన్ సాయి పల్లవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. తెలుగు ఆడియన్స్‌కి బిగ్ థాంక్ యూ. ఈ సినిమాకి తమిళ్‌లో ఎంత అప్రిసియేషన్ వచ్చిందో తెలుగు నుంచి కూడా అంత గొప్పగా అప్రిసియేషన్ వచ్చింది. ప్రతి ఎమోషన్‌ని చాలా క్లారిటీగా చూపించారు. ఈ సినిమా విషయంలో డైరెక్టర్‌కి వస్తున్న అప్రిషియేషన్ చూసి నాకు చాలా సంతోషంగా ఉంది. తెలుగులో ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ మేము నటించిన అమరన్ సినిమాతో రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా తర్వాత వచ్చే సినిమాలన్నీ కూడా చాలా పెద్ద హిట్‌లు కావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాని తెలుగులో చాలా గ్రాండ్‌గా రిలీజ్ చేసిన సుధాకర్ రెడ్డికి థాంక్యూ.



# 'ట్రెండింగ్‌లవ్' ఫస్ట్ లుక్

వర్ధన్ గుర్రాల, హమరేశ్, శాంతి తివారి, నిత్యశ్రీలు ముఖ్య పాత్రల్లో నటించగా వెల్‌నోన్ షార్ట్‌ఫిలిమ్ మేకర్ హరీశ్ నాగరాజు దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న చిత్రం ట్రెండింగ్‌లవ్. దొరకునా ఇటువంటి ప్రేమ ట్యాగ్‌లైన్. తన్వీ ప్రొడక్షన్స్, ఆర్‌డిజి ప్రొడక్షన్స్ పతాకాలపై సంయుక్తంగా నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి సోనుగుప్తా, రూపేశ్ డి గోయల్ నిర్మాతలు. ట్రెండింగ్‌లవ్ చిత్రం ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ నటి, నిర్మాత కొణిదెల నిహారిక చేతుల మీదుగా విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ సందర్భంగా నిహారిక మాట్లాడుతూ ట్రెండింగ్‌లవ్ దర్శకుడు హరీశ్‌తో నేను గతంలో యూట్యూబ్ కోసం చేసిన షార్ట్‌ఫిలింలో పనిచేశాను. ఎంతో టాలెంట్ ఉన్న దర్శకుడు. ఈ సినిమా టైటిల్ సమాజంలో ఉన్న కరెంట్ సిట్యూవేషన్‌ను ఎలివేట్ చేసేలా ఉంది. సినిమాలోని కొన్ని కట్స్ చూశాను. చాలా బావున్నాయి. ఈ టీమ్ అందరికి చక్కని విజయం దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారామె. దర్శకుడు హరీశ్ నాగరాజు మాట్లాడుతూ నేను ఒక్క మెసేజ్ పెట్టి మా సినిమా ఫస్ట్‌లుక్‌ను మీ చేతుల మీదుగా ఓపెన్ చేయండి అని అడగ్గానే సరే అని మాటీమ్‌ని ఎంకరేజ్ చేయటానికి ముందుకొచ్చారు నిహారిక. టాలెంట్ ఉన్న ఎంతోమందికి కేరాఫ్ అడ్రస్‌గా పింక్ ఎలిఫెంట్ సంస్థ మారింది. అందుకే ఆమెను నేను టాలీవుడ్ బంగారం అంటుంటాను. మా సినిమాలో నటించిన నటులందరికి ఎంతో మంచి పేరు వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు సోనుగుప్తా, రూపేశ్ డి గోయల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు. మధుర ఆడియో ఈ చిత్ర ఆడియో హక్కులను సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి సంగీతం- సునీల్ కశ్యప్, కెమెరా- బ్రహ్మతేజ మరిపూడి, నిఖిల్ కాలేపు, ఎడిటింగ్- గ్యారి బి.హెచ్, లిరిక్స్- బాలాజి, విశ్వనాథ్ కరసాల, ఆర్ట్- షర్మిల ఎలిశెట్టి.



# ఆడపిల్లలకు అవగాహన కల్పిస్తూ..

**అభం శుభం తెలియని చిన్నారులపైనా లైంగిక దాడుల గురించి వింటున్నాం. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కలిగిస్తూ ఆ ప్రమాదం నుంచి పిల్లలను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు సైకాలజిస్ట్** ఏలూరి మమత.



15 ఏళ్లుగా ఆడపిల్లలకు అవగాహన కల్పిస్తున్నా. ఇప్పటివరకు 20వేలకు పైగా విద్యార్థులూ తల్లిదండ్రులూ, ఉపాధ్యాయులకు దీనిమీద అవగాహన కల్పించారు. ఆడపిల్లలు ఎవరి సమక్షంలోనైనా, సురక్షితంగా అనిపించకపోతే గట్టిగా అరవడం, కొరకడం, నెట్టేయడం... ఎలా చేయాలో వివరిస్తా. ఖమ్మంలో జాన్సన్ కిడ్స్ స్కూల్ నడుపుతున్నా. ఐసిటీటీ (యూకే) నుంచి చైల్డ్ సైకాలజీ కోర్సు, ఆపై సైకాలజీలో పీజీ చేశా. చైల్డ్ సైకాలజిస్ట్ చదువులో వెనకబడిన విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇస్తుంటా. చిన్న పిల్లలపైనా కార్యకలాపాల సంఘటనల్ని చూశాక దానిమీద దృష్టి పెట్టాలనిపించింది. దీనికోసం 'స్టార్ రూల్స్ ఫర్ ది సేఫ్టీ'ని డిజైన్ చేశాం. అప్రమత్తంగా ఉండండి, భద్రతకోసం పరికరాలు ఉంచుకోండి, అనంత శక్తి నీదే, నిర్భయంగా ఉండండి, ప్రతిఘటించండి, ఆపదలో హెల్ప్ నంబర్లు (1008/100)కు ఫోన్ చేయండి... ఇలా పది అంశాల్లో ఛార్ట్ రూపంలో వివరిస్తాం. కథలు, పాటలు, చిన్న నాటకాల రూపంలోనూ చెబుతాం. ఆడపిల్లలతో ఎలా సఖ్యంగా ఉండాలో అబ్బాయిలకు చెబుతాం. ఈ ప్రయత్నంలో అభయభవిత ఫౌండేషన్, ఆకెళ్ల ఫౌండేషన్, వివేకానంద ఇన్ డిగ్రీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్... కలిసి పనిచేసేందుకు ముందుకొచ్చాయి. మా కార్యక్రమాలను మెచ్చి తమిళనాడు, ఢిల్లీ నుంచి ఆహ్వానాలు వచ్చాయి. అక్కడ వర్క్‌షాపులు నిర్వహించాం. ఈ సేవలకు ప్రశంసలతోపాటు అవార్డులు అందుకున్నారు. ఆసక్తి ఉన్నవారిని శిక్షకులుగానూ తీర్చిదిద్దుతున్నా. అందరితో మొదలైన ఈ ప్రయత్నం ఉద్యమంలా మారి పిల్లలకు మేలు జరుగుతుంటే సంతృప్తిగా ఉంది. అది మరింత ఉత్సాహంగా పనిచేసే ప్రేరణనిస్తోంది.

# అమెరికా 'సెకండ్ లేడీ'గా తెలుగమ్మాయి..

**ప్రతి పురుషుడి విజయం వెనుక ఓ మహిళ ఉంటుందంటారు. అలా తన విజయా తన సతీమణి ఉష పాత్రమణుకు కాబోయే ఉపాధ్యక్షుడు జే కెరీర్‌లో అడుగడుగునా వెన్నుతట్టిన శక్తిమంతమైన మహిళగా ఆమె కొనియాడాడా తాజా ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన వాన్స్ ఉపాధ్యక్షుడిగా వ్యవహరించడంతో ఆయన భార్య ఉషా చిలుకూరి అమెరికా రెండో మహిళగా ఈ ఘనత సాధించిన తొలి సంతతి మహిళగా చరిత్ర లిఖించనున్నానా ఈ సందర్భంగా తెలుగమ్మాయి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..**




క్రమశిక్షణకు మారుపేరు! భారత సంతతికి చెందిన ఉష తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా వాస్తవ్యులు. ఉష పుట్ట వాళ్లు అమెరికా వెళ్లి స్థిరపడ్డారు. కాలిఫోర్నియాలోని శాండియాగోలో పుట్టిపెరిగిన ఉష.. యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి పూర్తి చేశారు. అలాగే యేల్ లా స్కూల్లో న్యాయ విద్య చదివారు. లా క్లార్క్ అసోసియేషన్ పలు ప్రముఖ సంస్థల్లో పనిచేశారు. అమెరికా కోర్టులోనూ సేవలందించారు. ఉష తల్లి మాలిక్యులర్ బయాలజీ, బయోకెమిస్ట్రీ రంగ నిపుణురాలు. ప్రస్తుత ప్రొఫెసర్ విధులు నిర్వర్తిస్తూనే, శాబ్దియాగో విశ్వవిద్యాలయంలో కీలకమైన అడ్మినిస్ట్రేటివ్ పదవిలో ఉన్నారు. రాదాకృష్ణ. క్రిష్ చిలుకూరిగా అందరికీ సుపరిచితులే! ఆయన ఏరోస్పేస్ ఇంజినీర్, యునైటెడ్ టెక్నాలజీ ఏరోస్పేస్ సిస్టమ్స్ ఏరోడైనమిక్స్ స్పెషలిస్ట్‌గా పనిచేశారు. ఆపై కాలిన్స్ ఏరోస్పేస్ అసోసియేట్ డైరెక్టర్‌గానూ వ్యవహరించారు. ఇలా ఉన్నత విద్యా నేపథ్యం ఉన్న కుటుంబం ఉష.

**కాలేజీ ప్రే!** కాలేజీలో చేరిన అమ్మాయి, అబ్బాయి ప్రేమించుకోవడం సహజంగానే చూస్తుంటాం. అలాగే తము కాలేజ్ లవ్ అంటున్నారు ఉష 2013లో యేల్ లా స్కూల్లో చదివే సమయంలోనే జేడీ వాను కలుసుకున్నారామె. తొలిచూపులోనే ప్రేమలో పడిన ఈ జంట.. ఏడాది తిరక్కముందే పెద్దల అంగీకారంతో పెళ్లి పీటలెక్కింది. 2014లో కెంటకీలో వీరి వివాహం హిందూ సంప్రదాయం ప్రకారం జరగడం విశేషం. జేడీ వాన్స ఉపాధ్యక్ష అభ్యర్థిగా ట్రంప్ ఎంపిక చేసుకున్నప్పటి నుంచే ఉష పేరు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగుతోంది. ఈ కోరికనే వాన్స్ ఉపల పెళ్లి ఫొటోను గతంలో ఓసారి ఎక్స్‌లో పంచుకున్న ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా మరో గ్రేట్ ఇండియన్ వెడ్డింగ్ అంటూ వీళ్ల పెళ్లిని అభివర్ణించారు. ఇక తాజా ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించడంతో ఆమె పేరు మరోసారి తెరమీదకొచ్చింది.

**వర్క్‌లైఫ్ బ్యాలన్స్!** తన భార్య ఉష అందమే కాదు.. ఆమె తెలివితేటలు, కష్టపడే తత్వం.. తనను కట్టిపడేశాయంటూ తాను 'హిల్‌బిల్లీ బేగ్' పుస్తకంలో పంచుకున్నారు వాన్స్ ఇది అత్యధిక కాపీలు రాసిన అమ్ముడుపోయిన పుస్తకం నిలవడమే కాదు.. సినిమాగానూ రూపొందించబడింది. ఉపవాన్స్ పదేళ్ల ప్రేమకు గుర్తుగా ఏవాన్, వివేక్ అనే ఇద్దరు కొడుకులు; మిరాబెల్ అనే కూతురు ఉన్నారు. ప్రస్తుతం ఇంటి బాధ్యతలు, పిల్లల బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. మరోవైపు ప్రముఖ న్యాయ సంస్థల్లో బోర్డు లిటిగేటర్ కెరీరూ కొనసాగుతోంది ఉష.

**రెండో మహిళగా!** ఇల్లు, ఉద్యోగ బాధ్యతలే కాదు.. భర్తను అడుగడుగునా ప్రోత్సహించడంలోనూ ముందుండే రాజకీయాలపై మక్కువ చూపే ఆమె.. 2006లో డెమోక్రటిక్ పార్టీ కార్యకర్తగా. నమోదు చేసుకున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ.. తన భర్తకు ప్రచారం కూడా చేశారామె. ఇప్పటికీ తన భర్త పాల్గొనే రాజకీయ కార్యక్రమాలకు తాను హాజరవుతుంటారు ఉష ఇలా తన కెరీర్‌లో అడుగడుగునా వెన్నుతట్టే తన అర్ధాంగి తన మనసును తనకంటే లోతుగా చదవగలదని ఓ పాడ్‌ఫాస్ట్ షోలో చెప్పుకొచ్చారు వారు వ్యక్తి జీవిత భాగస్వామిగా దొరకడం తన అదృష్టమంటూ తన భార్యను శక్తిమంతమైన మహిళ గానూ కొనియాడరాయన. ఇక తాజా ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించడంతో ఉపాధ్యక్షుడిగా వ్యవహరించనున్నారు. దీంతో ఆయన భార్య చిలుకూరి అమెరికా రెండో మహిళ కానన్నాడు. ఈ ఘనత సాధించిన తొలి భారత సంతతి మహిళగా చరిత్రకెక్కనున్నారామె.



**ఆ నమ్మకమే నడిపిస్తోంది!** రెండు కత్తులు ఒక ఒరలో ఇమడవు.. అదే విధంగా భిన్న మతాలకు చెందిన వారు పెళ్లితో ఒక్కటైనా ఏదో ఒక సందర్భంలో ఎక్కడో ఒక చోట మనస్పర్థలు రావడం సహజం. కానీ ఒకరి నమ్మకాల్ని మరొకరు గౌరవిస్తే.. దాంపత్య, బంధంలో ఇలాంటి పొరపచ్చాలకు తావుండదంటున్నా ఉష. నేను హిందూ కుటుంబం నుంచి వచ్చాను. పెద్దగా మా అమ్మానాన్నలు పాటించిన సంప్రదాయ మూలాలు, వాళ్ల అనుబంధాన్ని దగ్గర్నుంచి చూశాను. అవి నన్నెంతో ప్రభావితం చేశాయి. అలాగే నా భర్త వాన్స్ క్రిస్టియన్. ఆయన నమ్మకాలు ఆయనవి! దంపతులిద్దరూ ఒకరి నమ్మకాల్ని మరొకరు గౌరవిస్తే ఎలాంటి సమస్యలూ ఉండవు. మేమూ ఇదే సిద్ధాంతాన్ని కొనసాగిస్తున్నాం. మా దృఢమైన దాంపత్య బంధం రహస్యం కూడా ఇదే! ఇక భిన్న సంప్రదాయాలున్న కుటుంబంలో పిల్లల్ని ఎలా పెంచాలని చాలామంది అడుగుతుంటారు. దీనికి సంబంధించిన ప్రతి విషయంలోనూ మా ఇద్దరి మధ్య లోతుగా, క్షుణ్ణంగా చర్చలు జరుగుతాయి. అంటూ తమ రిలేషన్షిప్ సీక్రెట్ పంచుకుంటారు ఉష.

# ఎవరి అభిప్రాయం వారిది !

**ఈ సోలో డేటింగ్ ట్రెండ్‌లో భాగంగా..** ప్రేమను ఇచ్చేదీ మనమే.. పుచ్చుకునేదీ మనమే! ఆయనకు చేసిన పనులు చేస్తూ స్వీయ ప్రేమను పెంపొందించుకోవడమన్నమా! అవేంటంటే



సాధారణంగా డేటింగ్‌లో భాగంగా. కొంతమంది తమ భాగస్వామితో కలిసి ట్రెక్కింగ్, హైకిం వంటి వాటిని ఇష్టపడ తారు. మీకూ ఇలాంటి సాహసాలంటే ఇష్టమైతే.. ఒంటరి గానే చేసే యచ్చు. అయితే ఈ నిష్ణాతులైన నిపుణుల గైడెన్స్ తీసుకోవడం, పలూడా జాగ్రత్త లు పాటించడం వల్ల.. హ్యాపీ ట్రెక్కింగ్/హై.. తాత్కాలిక పూర్తి చేయండి. ఇలా మనసుకు నచ్చిన పని అనుకున్న వెంటనే పూర్తయితే ఆ ఫీలింగే వేరు.. కదండీ!

కొంతమంది సంగీతం, డ్యాన్స్, ఇష్టపడుతుంటారు. అలాగని ఎప్పుడూ ఫోన్‌లో పాటలు వినడం, డ్యాన్స్ ప్రోగ్రామ్స్ చూడడం కాకుండా.. మీకు వీలు చిక్కినప్పుడల్లా లైవ్ కన్సర్ట్స్ కి వెళ్లేలా ప్లాన్ చేసుకోండి. లేదంటే ఈ రోజుల్లో పర్చువల్గానూ కొన్ని ప్రదర్శనలు ప్రత్యక్ష ప్రసారం అవు తున్నాయి. వాటినీ ఫాలో అవ్వచ్చు. సినిమాలు ఇష్ట పడే వారు థియేటర్‌కి వెళ్లచ్చు.. వీలు కాకపోతే ఇంట్లో నే నచ్చిన సినిమా ఎంజాయ్ చేయచ్చు.. ఇలా ఒంట రిగా నచ్చిన ప్రోగ్రామ్‌ని ఆస్వాదిస్తే మనసు ఉత్సా హంతో నిండిపోతుందనడంలో సందేహమే లేదు.

షాపింగ్‌కి వెళ్లడమంటే అమ్మాయిలకు మహా ఇష్టం. అప్పుడప్పుడూ సరదా కోసమూ షాపింగ్ వెళ్లే వారుంటారు. అయితే భాగస్వామితోనో/ఫ్రెండ్స్‌నో వెళ్తే అది బాలేదంటారు, ఇది నచ్చలేదంటారు. ధరైందంటారు. ఇలా మనల్ని కన్ఫ్యూజ్ చేస్తారు. ఏది కొనాలో అర్థం కాదు. అందుకే షాపింగ్ ని ఇష్టపడే వారు సోలోగానే వెళ్లి చూడండి.. ఎవరి అభి ప్రాయాలతో పని లేకుండా నచ్చినవి కొనుక్కోండి. ఇలా ఉన్నట్లుగా రడీ అయినా స్వీయ ప్రేమను పెంచుకోవడమే అంటున్నారు నిపుణులు.

# విటమిన్ డి తగ్గితే..

**పిల్లలకి ఆటల్లో దెబ్బలు తగలడం సహజమే. అయితే, కొన్నిసార్లు ప్రమాదవశాత్తు చేయో, కాలో కూడా విరుగుతూ ఉంటాయి.** వీటిల్లో చాలావాటికి సర్జరీల అవసరమూ ఉండకపోవచ్చు. అయితే, ఆ చిన్నారికి డి విటమిన్ లోపం ఉంటే మాత్రం అది అతుక్కోవడానికి సమయం పట్టొచ్చుట. అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ నేషనల్ చేసిన ఓ స్టడీ దీన్ని వెల్లడిస్తోంది. ఇందులో భాగంగా 188 మంది గాయాలు పాలైన పిల్లల్ని పరీక్షించారట. ఆపై రేడియోగ్రాఫిక్ ఫలితాలతో పోల్చి చూడటం ద్వారా ఈ సూచన సూచించ బడింది. దీంతో మరోసారి పిల్లల ఎదుగుదలలో, ఎముకల దృఢంగా మారడంలో డి విటమిన్ కీలకపాత్ర అనే విషయం వెల్లడైంది.



అందుకే, డి. విటమిన్ ఎక్కువగా ఉండే పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, తృణధాన్యాలను వారికిచ్చే ఆహారంలో తప్పక చేర్చాలి. ఇక, రోజూ కాసేపైనా కచ్చితంగా చిన్నారులు ఆరుబయట ఆడుకునేలా చూడండి. ముఖ్యంగా ఎండలో చర్మం చురుక్కు మనేదాకా ఉండనివ్వాలి. అంటే దాదాపు ఇరవై నిమిషాల నుంచి గంట వరకూ సమయం పట్టొచ్చు. అప్పుడే విటమిన్ డి శరీరానికి తగినంతగా అందు తుంది. ఎముకలు పుంజుకునేలా చేస్తుంది.

# వార్డ్‌రోబ్ సర్దడంలో పొరపాట్లు ..

**ఉదయం లేవగానే ఇంట్లో పని, ఆపై ఆఫీసు హడావుడి మొదలవుతుంది. ఆ సమయంలో దుస్తుల ఎంపిక, ఆపై వాటిని మ్యాచింగ్ దుపట్టానో, లెగ్గింగో వెతకడం... పెద్ద ప్రహసనమే. ఇలాకాకూడదంటే, బీరువాలో దుస్తులన్నీ ఓ పద్ధతిలో అమర్చుకోవాలి. అప్పుడే కావాల్సినవి క్షణాల్లో తీసుకోవచ్చు. ఏం చేయాలంటే..**

**చోటు మిగల్చాలి...** క్రీములు, పౌడర్లు, ఫ్యాన్సీ ఆభరణాల బాక్సులు, హ్యాండ్ బ్యాగులు వంటివి వార్డ్‌రోబ్ లోపలి ప్లాట్‌ఫామ్‌పై ఉంచుతాం. అలాగే హెయిర్ డ్రయ్యర్‌వంటి వాటికీ చోటిస్తుంటాం. అలాకాకుండా బీరువాలో హ్యాంగర్స్ తగిలించే రాడ్‌కు హ్యాంగింగ్ హుక్స్‌ని అటాచ్ చేయాలి. వాటికి హ్యాండ్‌బ్యాగు, తాళాలు, స్కార్ఫ్, టైలు తగిలిస్తే చాలు. అలాగే మార్కెట్లో లభ్యమవుతున్న అడిసిన్ హుక్ బార్ కూడా ఈ సమస్యకు పరిష్కారాన్ని ఇస్తుంది. దీని వెనకున్న స్ట్రిప్ తొలగించి అలమర లోపల గోడకు అతికించాలి. బ్యాగు, గొడుగు, కెమెరా, తాళాలు... వంటివన్నీ దీనికి వేలాడదీయొచ్చు. చివరగా బ్యూటీ క్రీములు, జ్యూయెలరీ బాక్సులను బీరువాలో ఓ పక్కగా ట్రేలో పెడితే సరి. అన్నీ కలగలిసి పోకుండా ఉంటాయి.



జారకుండా... సాధారణ హ్యాంగర్‌కు దుస్తులు తగిలిస్తాంటాం. రెండుమూడు రోజులకు వాటి నుంచి దుస్తులు జారి వార్డ్‌రోబ్‌లో చిందరవందరగా కనిపిస్తాయి. ఇలా కాకుండా హ్యాంగర్స్‌కు చివర్లలో రెండువైపులా వెల్వెట్ క్లాత్ ముక్కలు అంటించి యాంటిస్కిడ్ హ్యాంగర్ మార్చాలి. అలాగే ఒకే హ్యాంగర్‌కు అయిదారు దుపట్టాలు తగిలించకుండా వీటికోసం ప్రత్యేకంగా వస్తున్న అర్గనైజర్స్ వాడండి.

**వృథాగా..** వార్డ్‌రోబ్ నిండా దుస్తులుంటాయి. కానీ ఎంపికకు సరైనవాటిని ఎంచుకోవడం కష్టమవుతుంది. దీనికి కారణం చినిగిందనో, కుట్టు ఊడిందనో, బటన్ లేదనో, వదులు లేదా బిగుతుగా ఉందనో వినియోగించని వాటిని కూడా మిగతా వాటితో కలిపి సర్దేస్తాం. ముందుగా రెండు అట్టపెట్టెలు తీసుకుని ఒకదానిపై ఆల్ట్రేషన్, మరొకదానిపై డొనేషన్ అని రాసిన స్లిప్ అంటించాలి. ఆ తర్వాత బీరువాలో వినియోగించన వాటిని విభజించి ఈ అట్టపెట్టెల్లో సర్దాలి సమయం ఉన్నప్పుడు వాటిని బాగుచేయడం, పేదలకివ్వడం చేయొచ్చు. ఇలా ఖాళీ అయిన వార్డ్‌రోబ్ ఉపయోగపడేవి మాత్రమే కనిపిస్తాయి. సమయం వృదా కాదు. అలాగే షెల్ఫ్ డివైడర్స్ ఏర్పాటుతో పిల్లల దుస్తులు, లోదుస్తులు వంటివాటిని సర్దితే అలమరలో అన్నీ ఒకచోటకు కలవకుండా ఉంటాయి.

# నవయవ్వనంతో మెరవాలంటే ..

కొంతమందికి చిన్నతనంలోనే ముఖంపై ముడతలు పడుతుంటాయి. ఈ వయసు తక్కువ అయినా ఎక్కువగా కనిపిస్తుంది. మరి ఈ సమస్యను తగ్గించుకోవడానికి రకరకాల చికిత్సలు చేయించుకోవడం, ఏవేవో క్రీములు రాసుకోవడం.. వైద్యం చేస్తున్నారు. ఫలితంగా కొందరికి సమస్య తగ్గకపోగా... కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. కాబట్టి ముందు నుంచే మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల వృద్ధాప్య ఛాయలు దరికి రాకుండా.. నవయవ్వనంతో మెరిసిపోవచ్చు.



**బ్లూ బెర్రీలు..** చర్మ సౌందర్యానికి ఉపయోగపడే పాలీఫినోల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, **విటమిన్లు..** మొదలైనవి బ్లూ బెర్రీ పండ్లలో అధికంగా లభిస్తాయి. ఇవి ఫ్రీరాడికల్స్ నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. అలాగే కొత్త చర్మకణాలను ఉత్పత్తి చేయడంలోనూ ఇవి సహాయపడతాయి. కాబట్టి వీటిని రోజూ తీసుకోవడం వల్ల నవయవ్వనంతో మెరిసిపోవచ్చు.



**టమాటాలు..** టమాటాల్లో ఉండే లైకోపీన్ సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తుంది. ప్రతిరోజూ టమాటాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రక్తనాళాల్లో రక్తప్రసరణ సజావుగా జరిగి చర్మానికి మెరుపు వస్తుంది.

**తేనె..** తేనెలో ఉండే యాంటీవైరల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని నవయవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. అందుకే తేనెను ఇంట్లో సహజసిద్ధంగా తయారు చేసుకునే ఫేస్ మాస్కులలో ఉపయోగిస్తారు.



**పెరుగు:** చర్మానికి ఉపయోగపడే బ్యాక్టీరియా పెరుగులో ఉంటుంది. దీనివల్ల చర్మం లోపల, బయటి నుంచి కూడా నవయవ్వనంగా తయారువుతుంది. అలాగే కొన్ని సందర్భాల్లో చర్మం ఎర్రగా మారడం.దద్దుర్లు రావడం జరుగుతుంది. ఇలాంటి సమస్యల్ని తగ్గించుకోవడానికి పెరుగులో ఉండే ప్రొ బయోటిక్స్ తోడ్పడతాయి.

**ఓట్స్..** మనకు సహజసిద్ధంగా మొక్కల నుంచి లభించేవి. కాబట్టి వీటిని తినడం వల్ల చర్మకణాలక ఎలాంటి నష్టం వాటిల్లకుండా కాపాడుకోవచ్చు. ఇవేకాకుండా సహజంగా మొక్కల నుంచి లభించేవి.



**గోధుమ, బార్లీ..** వంటి వాటిని కూడా మనం రోజూ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల చర్మంపై ముడతలు, వృద్ధాప్య ఛాయలు దరికి రాకుండా జాగ్రత్త పడచ్చు.

**గ్రీన్ టీ ...** మన శరీరంలో చర్మం కొత్త చర్మ కణాల ఉత్పత్తయితే తాజాగా, నవనవ్వనంగా కనిపిస్తుంది. కాబట్టి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభించే గ్రీన్ టీని ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. ఎందుకంటే ఇది కొత్త చర్మాన్ని ఉత్పత్తి చేయడంలో.. వాటి అభివృద్ధిలో తోడ్పడుతుంది.

**సరిపడినంత నీరు...** చర్మం నవయవ్వనంగా కనిపించాలంటే మన శరీరంలో తగినంత నీరు ఉండాలి. కాబట్టి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను తీసుకోవాలి. వీటితో పాటు యాంటిఅక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఇతర పండ్లు, కూరగాయలను ఎక్కువ మొత్తంలో తినడం అలవాటు చేసుకోవడం వల్ల వృద్ధాప్య ఛాయలు రాకుండా నివారించవచ్చు.

# దీపారాధన ఎందుకంటే ..



దేవుని ప్రతిమ ముందు దీపం వెలిగించడం మన సంప్రదాయం. ఉదయం, కొందరు సాయంత్రం, ఇంకొందరు ఉదయ సంధ్యల్లో వెలిగిస్తారు. శుభ కార్యాలను ప్రారంభించే ముందు దీపం వెలిగించే ఆచారమూ ఉంది. చీకటి అజ్ఞానానికి, కాంతి జ్ఞానానికి గుర్తు. భగవంతుడు జ్ఞాన స్వరూపుడు. జ్ఞానాన్ని ప్రసాదించే వాడు, పోషించే వాడు కాబట్టి జ్యోతి రూపంలో భగవంతుని ఆరాధిస్తాం. వెలుగు చీకటిని తరిమేసినట్లు జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది. జ్ఞానాన్ని తరగని, చౌర్యంకాని అపు రూప సంపదగా భావించి వెలిగించి నమస్కరిస్తాం జ్ఞాన స్వరూపమైన కాంతిని శుభ సూచనగా భావించి పెళ్లి, పేరంటం లాంటి సంద ర్భాల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తారు. దీపానికి వాడే తైలం, నెయ్యి మనలోని వాసనలు, స్వార్థపూరిత సంస్కారాలకు సంకేతం కాగా.. అందులోని వత్తి అహంకారానికి ప్రతీక. ఎప్పుడైతే ఆధ్యాత్మిక చింతనతో దీపం వెలిగిస్తారో అప్పుడు వారిలోని మాలిన్య వాసనలు కరిగి, అహంకారం తొలగి పోతుంది.



**దీపం జ్యోతి పరబ్రహ్మ దీపంస్సర్వం తమోపహః**
దీవేన సాధ్యతే సర్వం సంధ్యా దీపం నమోస్తుతే అని ప్రార్థిస్తూ దీపం వెలిగించాలి. అజ్ఞానాన్ని హరించి, జ్ఞానాన్ని ప్రసాదించి, అబద్ధం సిద్ధింపచేసుకునే శక్తినిచ్చే సంధ్యా దీపానికి నమస్కరించాలని భావం.

ఆధ్యాత్మికం

# చిటికెలో గోధుమ హల్వా

ఒక్కోసారి ఏమైనా తియ్యగా తినాలనిపిస్తుంది. సరిగ్గా అప్పుడే ఇంట్లో స్వీట్లు ఏమీ ఉండవు. అలాంటప్పుడు తక్కువ సమయంలో తయారయ్యే దీన్ని హాయిగా ఆరగించొచ్చు. పండగలూ, ఏమైనా వేడుకలప్పుడు చేసుకున్నా త్వరగానే అయిపోతుంది. ముందుగా కడాయిలో కప్పు గోధుమపిండిని తీసుకుని తక్కువ మంట మీద వేయించాలి. అది కమ్మటి వాసన వస్తున్నప్పుడు కప్పు నెయ్యి వేసుకోవాలి. ఒకేసారి కాకుండా కొంచెం కొంచెం కలపాలి. మరో గిన్నెలో రెండు కప్పుల నీళ్ల మరిగించాలి. వీటిని గోధుమపిండిలో కొద్దికొద్దిగా పోస్తూ బాగా కలపాలి. మొత్తం నీళ్ల పోసేసరికి పిండి మెత్తగా, గుల్లగా అవుతుంది. ఇప్పుడు కప్పు బెల్లం తురుము వేయాలి. ఇది పూర్తిగా కరిగేంతవరకూ కలుపుతూనే ఉండాలి. తర్వాత చిటికెడు యాలకుల పొడి జతచేయాలి. నచ్చితే చివర్లో జీడిపప్పు, కిస్మిస్లనూ వేసుకోవచ్చు. మీరూ ఇంట్లో ప్రయత్నించి చూస్తే.. తయారీ సులువూ, రుచి అద్భుతమని ఒప్పుకుంటారు కూడా.







# 161కే కుప్పకూలిన టీమిండియా

## ఆస్ట్రేలియాతో కొనసాగుతున్న భారత్ బ్యాటర్ల వైఫల్యం

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత్-ఎ జట్టు వైఫల్యం కొనసాగుతోంది. ఇప్పటికే తొలి టెస్టు ఓడిన రుతురాజ్ నేతృత్వంలోని టీమిండియా, రెండో మ్యాచ్‌లోనూ శుభారంభాన్ని అందుకోలేకపోయింది. ఆట మొదటి రోజే స్వల్ప స్కోరుకు ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి తాళలేక తొలి ఇన్నింగ్స్‌లో 161 పరుగులకే కుప్పకూలింది. కాగా ఆస్ట్రేలియా ఎ-భారత్ ఎ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్టు సిరీస్ జరుగుతోంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని మెకే వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఆసీస్ జట్టు 7 వికెట్లు తేడాతో గెలుపొందింది. భారత్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో సహా ప్రధాన ఆటగాళ్లంతా విఫలం కావడంతో ఈ మేర పరాభవం తప్పలేదు. ఇక ఈ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో సాయి సుదర్శన్ సెంచరీ చేయడం ఒక్కటే సానుకూలంశం. ఈ క్రమంలో ఓటమి భారంతో గురువార. మెల్‌బోర్న్ వేదికగా టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగి రెండో టెస్టు మొదలుపెట్టిన భారత్ జట్టు మరోసారి విఫలమైంది. అయితే ఆసీస్ పేసర్ల ధాటికి టాపార్డర్ కకలావికలమైంది. ఓపెనర్లలో అభిమన్యు ఈశ్వరన్ డకౌట్ కాగా, కేఎల్ రాహుల్ కేవలం 4 పరుగులకే వెనుదిరిగాడు. గత మ్యాచ్‌లో శతకం బాదిన వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ ఈ సారి సున్నాకే ఔట్ కాగా, కెప్టెన్ రుతురాజ్ 4 పరుగకే పరిమితమై తీవ్రం వైఫల్యం చెందాడు. ఈ నేపథ్యంలో మిడిలార్డర్‌లో దేవ్‌దత్ పడిక్కల్ 26 పరుగులతో కాసేపు పోరాడగా, వికెట్ కీపర్, బ్యాటర్ ధ్రువ్ జురెల్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో పట్టుదలగా నిలబడిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్ 186 బంతులు ఎదుర్కొన్ని 6 ఫోర్లు, 2 సిక్స్‌ల సాయంతో 80 పరుగులు సాధించాడు. మిగిలిన వాళ్లలో ఆల్ రౌండర్ నితీశ్‌రెడ్డి 16 పరుగులతో నిరాశపరచగా, టెయిలెండర్లు ఖలీల్ అహ్మద్ ఒక పరుగుతోను, మరో ఆల్ రౌండర్ తనుష్ కొటియాన్ అది కూడా చేయకుండా 0 స్కోరుతో వెనుదిరిగాడు. ప్రసిద్ధ్ కృష్ణ 14 పరుగులు చేయగా, ముఖేశ్ కుమార్ 5 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కాగా ఆస్ట్రేలియా బౌలర్లలో పేసర్ మైకేల్ నాసెర్ 4 వికెట్లతో చెలరేగగా, స్పిన్నర్ బ్యూ వెబ్‌స్టర్ 3 వికెట్లు పడగొట్టాడు. స్కాట్ బోలాండ్ కేఎల్ రాహుల్ రూపంలో కీలక వికెట్ దక్కించుకోగా, స్పిన్నర్ కోరే రోచిసియెలి, కెప్టెన్ నాథన్ మెక్స్వీనే తలా ఒక వికెట్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. ఇదిలా ఉండగా, ఆస్ట్రేలియాతో ప్రతిష్టాత్మక బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి ముందు కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్‌లను ముందుగానే భారత్ క్రికెట్ బోర్డు అక్కడికి పంపించింది. వీరిలో జురెల్ హిట్ కాగా, రాహుల్ మరోసారి విఫలమయ్యాడు. ఇక బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ఆడే టీమిండియాలో చోటు దక్కించుకున్న నితీశ్‌రెడ్డి, అభిమన్యు ఈశ్వరన్ ఈ ఆస్ట్రేలియా టూర్‌లో పేలవ ప్రదర్శనకే పరిమితమయ్యారు.

# చెస్ టోర్నీ: అర్జున్ ఖాతాలో తొలి డ్రా



**ఢిల్లీ:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ ఖాతాలో తొలి డ్రా చేరింది. అమెరికా గ్రాండ్ మాస్టర్ అరోనియన్‌తో చెన్నైలో జరిగిన రెండో రౌండ్ గేమ్‌ను అర్జున్ 36 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. ఇక ఇదే వేదికపై జరుగుతున్న చెన్నై ఛాలెంజర్స్ టోర్నమెంట్‌లో తెలంగాన గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక రెండో ఓటమిని చవి చూసింది. లియోన్ మెండోకాతో జరిగిన రెండో గేమ్‌లో హారిక 43 ఎత్తుల్లో ఓటమిపాలైంది.





# ఐపిఎల్ మెగా వేలంలో విదేశీ ఆటగాళ్ల జోష్

## రూ.2 కోట్ల బేస్ ప్రైస్‌లో 32 మంది

## మొత్తం 1,574 మంది రిజిస్ట్రేషన్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 సీజనుకు సంబంధించి ఈ నెల చివరి వారంలో మెగావేలం జరగనుంది. ఈ మెగా వేలానికి స్వదేశీ ప్లేయర్లతో పాటు, విదేశీ ఆటగాళ్లు క్యూ కడుతున్నారు. ఐపీఎల్ మెగా వేలం కోసం మొత్తం 1,574 మంది ప్లేయర్లు రిజిస్టర్ చేసుకున్నారు. వీరిలో 1,165 మంది భారత్ ఆటగాళ్లు ఉండగా, మరో 409 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. ఈ మెగా వేలానికి దక్షిణాఫ్రికా ప్లేయర్ల అత్యధికంగా 91 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇంకా ఆస్ట్రేలియా నుండి 76 మంది ప్లేయర్లు, ఇంగ్లండ్ నుండి 52 మంది, న్యూజిలాండ్ నుండి 39 మంది, వెస్టిండీస్ నుండి 33 మంది, ఆఫ్గనిస్తాన్ నుంచి 29 మంది, శ్రీలంక నుండి 29 మంది, బంగ్లాదేశ్ నుండి 13 మంది, నెదర్లాండ్స్ నుండి 12 మంది, అమెరికా నుండి 10 మంది, ఐర్లాండ్ నుండి 9 మంది, జిబాబ్వే నుండి 8 మంది, కెనడా నుండి 4 గురు, స్కాట్లాండ్ నుండి ఇరువురు, అరబిక్ ఎమిరేట్స్, ఇటలీ నుండి ఒక్కొక్కరు చొప్పున ఈ మెగా వేలంలో పాల్గొనేందుకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. కాగా ఈ మొత్తం 1,574 మంది ఆటగాళ్ల జాబితాలో జాతీయ జట్టుకు ఆడిన 320 మంది ప్లేయర్లు కూడా ఉన్నారు. ఇక ఐపిఎల్ మెగా వేలం కోసం రిజిస్టర్ చేసుకున్న వారిలో 23 మంది భారత్ ఆటగాళ్ల బేస్ ప్రైస్ ఒక్కొక్కరికి 2 కోట్ల రూపాయలుగా ఉంది. మరో 9 మంది విదేశీ ఆటగాళ్లు కూడా అత్యధిక బేస్ ప్రైస్‌తో బరిలోకి దిగారు.

ఈ లెక్కన ఐపిఎల్ మెగా వేలంలో 2 కోట్ల రూపాయల మేర గరిష్ట బేస్ ధరగా ఉంది. ఈ బేస్ ప్రైస్ పరిధిలో ఉన్న ఆటగాళ్ల వేలం 2 కోట్ల రూపాయల నుండి ప్రారంభం కానుంది. అందుకే ఈ జాబితాలోని ప్లేయర్లు తొలి బిడ్డింగ్‌లోనే 2 కోట్ల రూపాయలను దక్కించుకున్నారు. ఈ మెగా వేలంలో 2 కోట్ల రూపాయలతో ప్రారంభం కానున్న భారత్ ఆటగాళ్ల జాబితాలో ఖలీల్ అహ్మద్, రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్, దీపక్ చాహర్, వెంకటేశ్ అయ్యర్, శ్రేయస్ అయ్యర్, ఆవేశ్ ఖాన్, ఇషాన్ కిషన్, ముఖేష్ కుమార్, భువనేశ్వర్ కుమార్, ప్రసిద్ధ్ కృష్ణ, టి నటరాజన్, కృనాల్ పాండ్యా, హర్షల్ పటేల్, అర్షదీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, ఉమేశ్ యాదవ్, దేవదత్ పడిక్కల్, రిషబ్ పంత్ ఉన్నారు. అలాగే విదేశీ ప్లేయర్లలో ఇంగ్లండ్‌కు చెందిన జోస్ బట్లర్, జానీ బెయిర్స్టో, మార్క్ వుడ్, జోఫ్రా ఆర్చర్, గుస్ అట్కిన్సన్, ఆస్ట్రేలియాకు చెందిన మిచెల్ స్టార్క్, గ్లెన్ మాక్స్వెల్, స్టీవ్ స్మిత్, దక్షిణాఫ్రికాకు చెందిన కగిసో రబాడలు 2 కోట్ల రూపాయల నుండి వేలం ప్రారంభం అయ్యే జాబితాలో ఉన్నారు. కాగా ఈ నెల 24, 25 తేదీల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం జరగనుంది.

సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరిగే రోండు రోజుల వేలంలో మొత్తం 204 మంది ఆటగాళ్లను ఎంపిక చేయనున్నారు. ఇక రిటెన్షన్‌లో అత్యధిక ధరల పలికిన ప్లేయర్లలో 23 కోట్ల రూపాయలతో హెన్రీచ్ క్లాసెన్‌ను సన్‌రైజర్స్ అత్యధిక ధరకు కొనుగోలు చేయగా, 21 కోట్ల రూపాయలకు నికొలస్ పూరన్‌ను లక్నో సూపర్ జెయింట్స్, 21 కోట్ల రూపాయలకు విరాట్ కోహ్లీని రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కొనుగోలు చేసింది.

# తొలి వన్డేలో అఫ్ఘాన్ విజయం






**ఢిల్లీ:** ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో బంగ్లాదేశ్ జట్టు మరో ఘోర పరాభవాన్ని ఎదుర్కొంది. స్వల్ప లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ జట్టు 11 పరుగుల వ్యవధిలో చివరి 7 వికెట్లు కోల్పోయి ఓటమిని మూటగట్టుకుంది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగాఆఫ్ఘనిస్థాన్‌తో జరిగినతొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టు 92 పరుగుల తేడాతో చిత్తుగాఓడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ 49.4 ఓవర్లలో 235 పరుగులకు ఆలౌట్ అయింది. 71 పరుగులకే సగం వికెట్లుకోల్పోయి కష్టాల్లోపడిన ఆఫ్ఘనిస్థాన్‌ను మొహమ్మద్ నబీ, హష్మతుల్లా షాహిది ఆదుకున్నారు. మొహ్మద్ నబీ 79 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 84 పరుగులు, హష్మతుల్లా షాహజది 92 బంతుల్లో 2 ఫోర్ల సాయంతో 52 పరుగులు చేసి అర్ధ సెంచరీతో జట్టు స్కోరును పెంచారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. ఆఖర్లో టెయిలెండర్లు వేగంగా ఆడడంతో ఆఫ్ఘనిస్థాన్ జట్టు గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. అనంతరం 236 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్, ఓ దశలో 3 వికెట్లుకు 132 పరుగులు చేసి సునాయాసంగా విజయం సాధించేలా కనిపించింది. అయితే యువ స్పిన్నర్ అల్లా ఘజన్‌ఫర్ బంగ్లా చేతి నుండి మ్యాచ్‌ను లాగేసుకున్నాడు. మజన్‌ఫర్ ధాటికి బంగ్లాదేశ్ చివరి 7 వికెట్లను 11 పరుగుల వ్యవధజలో కోల్పయింది. ఘజన్‌ఫర్ దెబ్బకు బంగ్లాదేశ్ 143 పరుగులకు కుప్పకూలి, ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. కాగా గెలవాల్సి న మ్యాచ్‌లో అనూహ్య పరిస్థితుల్లో ఓటమిని ఎదుర్కోవడంతో బంగ్లాదేశ్ జట్టు నిరాశలో కరుకుపోయింది. ఆఫ్ఘన్ యువ స్పిన్నర్ అల్లా ఘజన్‌ఫర్ తన స్పిన్ మాయాజాలంతో 6/26తో బంగ్లాదేశ్ భరతం పట్టాడు. ఈ ఘోర పరాభవం నుండి కోలుకోక ముందే బంగ్లా జట్టకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ కమ్ వికెట్ కీపర్ ముష్ఫికర్ రహీం గాయం కారణ:గా సిరీస్ మొత్తానికి దూరమయ్యేలా కనిపస్తున్నాడు.

# వన్డే సిరీస్ వెస్టిండీస్ సొంతం

**ఢిల్లీ:** ఇంగ్లంతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను వెస్టిండీస్ కైవసం చేసుకుంది. బార్బొడస్ వేదికగా ఇంగ్లీష్ జట్టుతో జరిగిన మూడో వన్డేలో 8 వికెట్ల తేడాతో విండీస్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో వెస్టిండీస్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 263 పరుగులు చేసింది. ఇంగ్లీష్ జట్టు స్టార్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ 74 పరుగులు చేసి అర్థ సెంచరీతో టాప్ స్కోరర్‌గా నిలవగా, మోస్లీ 57 పరుగులతో అర్థ సెంచరీ కొట్టగా, సామ్ కుర్రాన్ 40 పరుగులు, అర్చర్ 38 పరుగులతో రాణించారు. కరేబియన్ బౌలర్లలో మాథ్యూ ఫోర్డె 3 వికెట్లు పడగొట్టగా, జోషఫ్ 2 వికెట్లు, షెఫార్డ్ 2 వికెట్లు దక్కించుకున్నారు. అనంతరం 264 పరుగుల లక్ష్యాన్ని వెస్టిండీస్ 43 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ ఆటగాళ్లు కార్టీ 114 బంతుల్లో 128 పరుగులు, 15 ఫోర్లు, 2 సిక్స్‌లతో నాటౌట్‌గా, బ్రాండెన్ కింగ్ 117 బంతుల్లో 102 పరులు, 13 ఫోర్లు, ఒక సిక్సర్‌తో విధ్వంసకర సెంచరీలతో చెలరేగారు. ఇంగ్లండ్ బౌలర్లలో టాప్లీ, ఓవర్టన్ తలా ఒక వికెట్ మాత్రే సాధించారు. ఇక ఈ ఇరు జట్ల మధ్య టీ20 సిరీస్ ఈ నెల 9 నుండి ప్రారంభం కానుంది.

## వాణిజ్యం

# దాతృత్వంలో శివ్ నాడర్ ముందంజ



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ప్రముఖ పారిశ్రామికవేత్త హెచ్‌సీఎల్ టెక్నాలజీ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ (శివ్ నాడార్) దాతృత్వంలో మరోసారి ముందు వరుసలో నిలిచారు. ఏడాది వ్యవధిలో ఆయన రూ.2153 కోట్లను దాతృత్వ కార్యక్రమాలకు వెచ్చించారు. ఈ మేరకు ఎడెల్గావ్ హురున్ ఇండియా దాతృత్వ జాబితాలో ఆయన మరోసారి తొలి వ్యక్తులను దక్కించుకున్నారు. ఇక ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్‌అంబానీ రెండో స్థానంలో నిలవగా, బజాజ్ కుటుంబం మూడో స్థానంలో ఉన్నారు. శివ్ నాడార్ కోట్లు రూ.2042 విరాళంగా ఇచ్చారు. ఈ సారి 5 శాతం. అధికంగా విరాళాలు ఇచ్చారు. రెండో స్థానంలో నిలిచిన రిలయన్స్ అధిపతి ముఖేష్ అంబానీ రూ.401 కోట్ల విరాళం ఇచ్చారు. కంటే 8 శాతం ఎక్కువ విరాశంఅందించి ఉదారత చాటుకున్నారు. ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్న బజాజ్ కుటుంబం రూ.352 కోట్లు దాతృత్వం కోసం కేటాయించారు. కంటే ఈ మొత్తం 33 శాతం ఎక్కువ. ఇక ఐదో స్థానంలో ఉన్న గౌతమ్ అదానీ రూ.330 కోట్లను సమాజసేవ కోసం వెచ్చించారు. కంటే 16శాతం ఎక్కువగా విరాళాలు అందించారు. లిక్విడేషనకు సుప్రీంకోర్టు ఆదేశం కృష్ణ చివుకుల (7వ స్థానం), సుస్మిత అండ్ సుబ్రోతో బాగ్చి (3వ స్థానం) తాజాగా టాప్ హురున్ ఇండియా దాతృత్వ జాబితాలో 10వ స్థానంలో నిలిచారు. హురున్ ఇండియా దాతృత్వ జాబితాలో టాప్ 10 మంది మొత్తం రూ.4,825 కోట్లు అందించినట్లు నివేదిక అందించింది. వితరణ శీలుల్లో ఆరుగురుప్రాథమికంగా విద్య కోసం పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టినట్లు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, నవంబరు 7:** అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలిచాడన్న ఉత్సాహంతో బుధ వారం దూసుకెళ్లిన దేశీయ మార్కెట్ సూచీలు, ఒక్క రోజు తిరగక ముందే నష్టాల్లోకి జారుకున్నాయి. ట్రంప్ అధ్యక్షుడైతే కలిగే లాభాలను ముందుగా అంచనా వేసిన ఇన్వెస్టర్లు నష్టాలను కాస్త ఆలస్యంగానూ గ్రహించారు. దీనికి తోడు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల ప్రకటన ఉండటంతో ఇన్వె స్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. విదేశీ మదుపర్ల అమ్మకాలు, రూపాయి విలువ క్షీణించడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఐసీఐసీఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ దాదాపు 800 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ మళ్లీ 24,200 పాయింట్ల దిగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 80,563.42 పాయింట్ల వద్ద లాభాల్లో (80,378.13) అంచనా. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగిన సూచి, ఇంట్రాడేలో 79,419.34 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 836.34 పాయింట్ల నష్టంతో 79,54179 వద్ద ముగిసింది. నిఫ్టీ 284 పాయింట్లు నష్టపోయి 24,199 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్టమైన 84.37 స్థాయికి చేరింది. సెన్సెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేరు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, జేఎస్ డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 74 డాలర్లు ట్రేడవగా, బంగారం ఔన్సు 2872 వద్ద కొనసాగింది.

# రిలయన్స్ పవర్‌పై మూడేళ్ల నిషేధం!



**ముంబై, నవంబరు 7:** అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ లిమిడెట్ (రిలయన్స్ పవర్)కు గట్టిషాక్ తగిలింది. రిలయన్స్ పవర్, దాని అనుబంధ సంస్థలపైనా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఇసిఐ) మూడేళ్ల పాటు నిషేధం విధించింది. నకిలీ బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించినట్లు తేలిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఈ కంపెనీ ఎస్ఐఐ నిర్వహించే బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు వీలుండదు. ఎస్ఈసీఐ జూన్‌లో 1 గిగావాట్ సోలార్ పవర్, 2 గిగావాట్ స్టాండలోన్ బ్యాటరీ ఎనర్జీ సోలార్ సిస్టమ్ కోసం బిడ్లను ఆహ్వానించింది. ఇందులో రిలయన్స్ (డ్రైవర్ అనుబంధ సంస్థ రిలయన్స్ ఎన్‌యుబిఇఎస్ఎస్) పాల్గొంది. అయితే చివరి రౌండ్ బిడ్డింగ్‌లో ఆ సంస్థ నకిలీ గ్యారెంటీలు అందించినట్లు తమ దర్యాప్తులో తేలిం దని ఎస్ఐఐ తాజాగా ప్రకటించింది. ఈ బిడ్డింగ్ ప్రక్రియను నిలిపి వేసి, వెంటనే సంస్థ పై చర్యలు తీసుకు న్నట్లు సమాచారం. ఈ నిషేధంతో అనిల్ అంబానీకి మరో పెద్ద చిక్కొచ్చిపడినట్లైంది. ఈ ఏడాది ఆగస్టు లోనే మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి.. సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. నిధుల మళ్లింపు నేపథ్యంలో రూ.25 కోట్ల జరిమానా విధించింది. అయితే అక్టోబర్‌లో సెక్యూరిటీ అప్పిలేట్ ట్రిబ్యునల్ సెబీని వసూలు చేయకుండా ఆపేసింది.. ఆయనపై నిషేధం కొనసాగుతోంది.

**ముంబై, నవంబరు 7:**
అక్రమాలను నిరోధించేందుకు ప్రభుత్వం పలు చట్టాలను రూపొందించనుంది. అయితే, మోసగాళ్లు రకరకాల మార్గాలలో మోసాలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ కింద నమోదైన కంపెనీల్లో చాలా నకిలీ భాగోతాలు వెలుగులోకి వస్తున్నాయి. జీఎస్టీ అధికారులు 18,000 నకిలీ కంపెనీలను (జిఎస్‌టి నకిలీ రిజిస్ట్రేషన్) గుర్తించారు. ఈ నకిలీ కంపెనీల ద్వారా రూ.25,000 కోట్ల పన్ను ఎగవేత కూడా వెలుగులోకి వచ్చింది.

# 18వేల నకిలీ కంపెనీలు..రూ.25వేల కోట్ల పన్ను ఎగవేత!

దేశవ్యాప్తంగా పలు కంపెనీలు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) సదుపాయాన్ని దుర్వినియోగం చేస్తున్నాయన్న అనుమానంతో జీఎస్టీ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి వస్తువులను విక్రయించన



ప్పటికీ 73,000 కంపెనీలు ఐటీసీని ఉపయోగిస్తున్నాయని జీఎస్టీ విభాగం అనుమానం వ్యక్తం చేసింది. వీటిని తనిఖీ చేయగా 18,000 కంపెనీలు నకిలీవని తేలింది. వాడుకలో లేని కంపెనీల పేర్లను ఉపయోగించి రూ.24,550 కోట్ల పన్ను ఎగవేతకు పాల్పడినట్లు జీఎస్టీ అధికారులు చెప్పినట్లు ఒక సంస్థ పేర్కొంది. నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేషన్ల వల్ల ప్రభుత్వానికి జీఎస్టీ ఆదాయం చాలా వరకు పోతుంది. దీనిని నివారించేందుకు ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. ఈ మొదటి ఆపరేషన్ మే 16 నుండి జూలై 15, 2023 వరకు జరిగింది. అప్పట్లో జీఎస్టీ కింద నమోదైన 21,791 నకిలీ కంపెనీలను గుర్తించారు. 24,010 కోట్ల పన్ను ఎగవేత వెలుగులోకి వచ్చింది. రెండవ జీఎస్టీ ఆపరేషన్ ఆగస్టు 16 నుండి అక్టోబర్ 31, 2024 వరకు నిర్వహిస్తోంది. ఈ రెండో స్పెషల్ డ్రైవ్‌లో ఇంకా ఎక్కువ పన్ను ఎగవేత జరిగినట్లు గుర్తించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.